ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్



# యుగశక్తి  గాయత్రి



ఓం వందే భగవతీం దేవీం శ్రీరామంచ జగద్గురుం
పాదపద్మే తయోః శ్రిత్వా ప్రణమామి ముహుర్ముహః

ప్రఖర ప్రజ్ఞ — సజల శ్రద్ధ

సంకల్పం
సంరక్షణ
**వేదమూర్తి, తపోనిష్ఠ, పండిత**
**శ్రీరామ శర్మ ఆచార్య**
**శక్తి స్వరూపిణి**
**మాతా భగవతీ దేవి శర్మ**

ప్రధాన సంపాదకులు
**డాక్టర్ ప్రణవ్ పండ్యా**
సంపాదకులు
**కందర్ప రామచంద్ర రావు**

సంపుటి 7 - సంచిక 5
**అక్టోబర్ 2006**
**వ్యయ భాద్రపదం - ఆశ్వయుజం**
విడిప్రతి రూ॥ 8.00
సం॥ చందా రూ॥ 85
3సం॥ చందా రూ॥ 250
10 సం॥ చందా రూ॥ 750

సలహాలు, సూచనలకు:
శ్రీ అశ్విని సుబ్బారావు -
09848043256

## ఆధ్యాత్మిక దృక్పథం

శరీరం వద్దనే ఆగిపోయేది ఆధ్యాత్మిక దృక్పథం కాజాలదు. దృక్పథంలో ఆధ్యాత్మికత ఉంటే – శరీరం ఎంత పారదర్శకమూ, ఎంత సన్నని పొరయో అర్థ మవుతుంది. శరీరం నిజంగా ఎంతో నికరమైనదిగా, ఎంతో చొరరానిదిగా కనబడవచ్చు. అయినా – శరీరం వెనుక ఏది ఉన్నదో ఆధ్యాత్మిక నేత్రాల నుండి ఎన్నడూ దాగదు. ప్రాణం, చేతన దాని వెనుక ఉన్నాయని ఆ కళ్లకు స్పష్టంగా కనబడుతుంది.

అసలు కళ్లే లేకపోతే, అది వేరే విషయం, కళ్లు లేకపోతే – వస్తువులు ఎలాగూ కనిపించవు; సూర్యుడు సైతం కనిపించడు, కీలకమంతా కళ్లలో ఉంది. ఆలోచనద్వారా, హేతువాదం ద్వారా ఎవరైనా వెలుగును తెలుసుకుంటారా? వెలుగును అనుభూతి పొందడానికి కళ్లు కావాలి, ఆత్మిక తత్వాన్ని అనుభూతి పొందడానికి కూడా కళ్లు కావాలి. కావలసింది ఒక అంతర్ దృష్టి, ఒక సూక్ష్మ దృష్టి, ఒక దూర దృష్టి, ఒక లోచూపు. ఆధ్యాత్మిక దృక్పథంలో ఇవన్నీ మిళితమై ఉన్నాయి. అది ఉంటే, అన్నీ ఉన్నాయి. అది లేకుంటే – వెలుగూ లేదు, పరమాత్మ లేదు.

మనం జడత్వంలో చైతన్యాన్ని ఆవిష్కరించాలి, కనుగొనాలి. ఆ మేరకు మన దృష్టిలో – జడ జగత్తు అంతా చైతన్యపు చేతనతో నిండిపోతుంది. అప్పుడు వస్తుంది అనుభూతి – ఈ జగత్తు నేనెవరినో దాని విస్తరణ అని. మనం మన చైతన్యాన్ని సమగ్రంగా, సంపూర్ణంగా తెలుసుకున్న రోజున ఈ జగత్తు బ్రహ్మమయం అయిపోతుంది.

ఈ క్షుద్రునిలో ఏ విరాట్ ఉన్నది, శరీరానికీ జీవితానికీ ఆధారంగా ఉన్న చైతన్యపు చేతన ఏమిటి – అనే ప్రశ్నలకు సమాధానం ఆధ్యాత్మిక దృక్పథం లేకుండా దొరకదు.

ఏ దృష్టి ఇతరాన్ని చూస్తున్నదో, ఆ దృష్టి తనను కూడ చూడగలదు. కావలసిందల్లా – దృష్టిలో ఆధ్యాత్మికతను నింపుకోవడం.

అలా జరిగిన మరుక్షణంలో వస్తుంది ఒక విప్లవం. అప్పుడు – ఆధ్యాత్మిక అమృతపు చైతన్య ప్రవాహపు ఒరవడిలో జీవితంలోని జడత్వపు చిమ్మచీకటి కొట్టుకుపోతుంది – కట్టలు త్రెంచుకున్న వరద నీటిలో సమస్తం కొట్టుకుపోయే విధంగా

H H H

**మన ఆత్మయే గొప్ప మార్గదర్శకుడు.**

# సద్గురు వచనామృతం



హృదయతలో ఉంది జీవన సార్థక్యం

తన ఆలోచనా విధానాన్నీ, భావనలనూ శుష్కంగా, నీరసంగా, కఠోరంగా తయారుచేసుకున్న వ్యక్తి మానవ జీవితంలోని నిజమైన రసాన్ని ఆస్వాదించడంలో చవిచూడడంలో విఫలుడు అవుతాడు. అతడి జీవితం వ్యర్థం అవుతుంది, నిరర్థకం అవుతుంది, మానవ శరీరానికి మాయని మచ్చ అవుతుంది.

ఆనందానికి పుట్టిళ్లు సరసత్వ అనుభూతులు. పరమాత్మ ఆనందమయుడు. ఎందువల్ల? అతడు సరసుడు కనుక, ప్రేమమయుడు కనుక, **"రసో వై సః"** - అని చెపుతోంది వేదం. అనగా - ఆ పరమాత్మ రసమయుడు. భక్తిద్వారా, ప్రేమద్వారా పరమాత్మను పొందగలుగుతాము. ఏ వస్తువు ఎలా ఉంటే, దానిని ఆ విధంగా పొందగలుగుతాము. అది నిస్సంశయం. పరమాత్మ దీనబంధువు, కరుణాసింధువు, రసికవిహారి, ప్రేమ అవతారం, దయా సముద్రుడు, భక్త వత్సలుడు, అతడిని పొందాలంటే - మనలోపల మెత్తనివీ, కోమలములూ, స్నిగ్ధములూ, సరసములూ అయిన అలాంటి భావనలను తయారు చేసుకోవలసి ఉంటుంది. భగవంతుడు భక్తులకు వశం అవుతాడు. ఎవరి హృదయం కోమలమో, భావుకమో అతడికి పరమాత్మ దూరంలో లేడు.

మీరు మీ హృదయాన్ని కోమలంగా, ద్రవించేదిగా, కరిగేదిగా, జాలికలదిగా దయాళువుగా, ప్రేమమయంగా, సరసంగా తయారు చేసుకోండి. ప్రపంచంలోని వస్తువులలోనే సరసత్వం, సౌందర్యం పుష్కలంగా ఉన్నాయి. వాటిని వెదకవలసి ఉంది, పొందవలసి ఉంది. మీ భావనలను కోమలంగా, మృదువుగా తయారుచేసుకుంటే - మీ నలువైపులా అమృతం ప్రవహిస్తూన్న అనుభూతిని మీరు పొందుతారు. కోమల ప్రవృత్తులలోని మధురరసాన్ని ఆస్వాదించడంలోనే, చవిచూడడంలోనే జీవన సార్థక్యం ఉంది.

*H H H*

# విషయ సూచిక

**ముఖచిత్రం : మహిషాసురమర్ధిని.**


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం : | 1 |
| 2. | సద్గురు వచనామృతం<br>విషయ సూచిక | 2 |
| 3. | వేద మంత్రం | 3 |
| 4. | నవరాత్రి - శక్తి ఉపాసనా పర్వము | 4 |
| 5. | సఫల జీవనానికి నాలుగు స్వర్ణ సోపానాలు | 6 |
| 6. | మనిషిలోని దైవత్వాన్ని మేలుకొలిపే సంస్కృతి | 9 |
| 7. | స్వాధ్యాయం : ఎందుకు ? ఎలా ? | 12 |
| 8. | అనుష్ఠాన వేదాంత ప్రబోధకుడు ఆయన | 15 |
| 9. | నిరాశావాది జీవితం నిష్ఫలం, నిరర్థకం | 23 |
| 10. | అన్ని దీపాలలో వెలిగే అఖండ జ్యోతి ఒక్కటే | 24 |
| 11. | దురదృష్టాన్ని తారుమారుచేసేది తపశ్చర్య | 26 |
| 13. | గాయత్రీ మంత్ర సిద్ధుడు<br>మహాత్మా దేవగిరిస్వామి | 28 |
| 15. | అంతా ఆ పైవాడి కృప | 30 |
| 16. | మహాప్రాణములు,<br>లఘుప్రాణముల పాత్రలు -2 | 32 |
| 17. | నిజమైన బ్రాహ్మణులపై గురుదేవులు | 34 |
| 18. | ఆత్మాన్వేషణలో ఇహమూ, పరమూ | 37 |
| 19. | వానప్రస్థులకు సమగ్ర శిక్షణ | 40 |
| 20. | స్వాతంత్ర్య యజ్ఞంలో ఆహుతి - 6 | 43 |
| 21. | మానవ జీవనం - ఈశ్వర విశ్వాసం | 45 |
| 22. | హైదరాబాదు సంజీవనీ విద్యా సాధనా శిబిరంలో<br>సాధకుల అనుభూతులు | 47 |
| 22. | సద్గురు లీలామృతం | 48 |


**సదాలోచనలూ, సత్ప్రవృత్తులూ నశించడంతో యుగం అంతరిస్తుంది.**

# వేద మంత్రం

## ఆత్మబలంద్వారా ఇంద్రియాలను జయించు

శుంభనీ ద్యావా పృథివీ అన్తిసుమ్నే మహివ్రతే ।
ఆపః సప్త సుస్రువుర్దేవీస్తా నో ముఞ్చన్త్వం హసః ॥ (అధర్వవేదం 7/112/1)

**భావార్థం** : ఏవిధంగా సూర్యుడు, పృథివి ఒక నియమ పద్ధతిలో వర్షము, ప్రకాశము, అన్నముల ద్వారా ప్రజాహితాన్ని చేస్తున్నాయో – అదే విధంగా మనుష్యులు కూడా తమ ఇంద్రియాలను నియంత్రించి, లోక మంగళ కార్యాలలో వినియోగించాలి; అపరాధాల నుండి తమను రక్షించుకునేందుకు ప్రయత్నించాలి.

**సందేశం** : సకల బ్రహ్మాండముల సంచాలనం చేసే పరమపిత పరమేశ్వరుడు అన్ని కార్యాలూ నిశ్చితగతిలో స్వయంగా నడిచేటట్లు ఒక వ్యవస్థ ఏర్పాటు చేశాడు. సూర్యుడు, పృథివి, చంద్రుడు, నక్షత్రాలు అన్నీ ఒక గతిలో తమ కక్ష్యలో లక్షల కోట్ల సంవత్సరాల నుండి నడుస్తూ ఉన్నాయి. ఏ రకమైన తేడా రాలేదు. ఋతుపరివర్తన, వ్యవసాయము, ఋతుపవనాలు తమ క్రమంలోనే సంపన్న మవుతున్నాయి.

గాయత్రి మంత్రజప సమయంలో మనం కూడా సవితా దేవతను ఆవాహన చేస్తూ ఉంటాము. కానీ దాని ఆదర్శాన్ని మన జీవితంలో స్వీకరించే పేరుతో సోమరితనం, నిర్లక్ష్యం మనలను చుట్టుముడతాయి. మన జీవితాన్ని మనం సమయబద్ధం చేసుకోలేక, ఇంద్రియాలకు దాసులమై దురాలోచనలలో, దుర్మార్గాలలో చిక్కుకుపోయి ఉంటాము.

సుఖ సంతోషాలతో కూడిన ఆధ్యాత్మిక జీవితాన్ని గడపడానికై ఆత్మ సంయమనము, పవిత్రతల ఆవశ్యకత ఎక్కువగా ఉన్నది. ఇంద్రియ సుఖ లాలసలను నెరవేర్చుకొనుటలో నిమగ్నమై ఉన్నా, మనకు తృప్తి లభించదు. ఆత్మ సంయమనాన్ని జీవితంలో అనుసరిస్తేనే వాస్తవిక ఆనందం లభించగలదనే సత్యాన్ని మనం మరచి పోతున్నాం. ఇంద్రియాలను అణగద్రొక్కటం, పీడించటంకాక వాటిని క్రమబద్ధం చేసి నియంత్రించుటయే పవిత్ర జీవితానికి తాత్పర్యం. శారీరక ప్రలోభాల ద్వారా మన మనస్సులో ఏ అపవిత్ర అవగుణాలు, ఆలోచనలు ఉత్పన్నమవుతాయో వాటిపైన సంయమంతో కూడిన సద్గుణాలతో విజయం సాధించాలి.

మనం మన అన్ని ఇంద్రియాల పట్ల విశేష ధ్యానంతో ఉంటూ అన్నిటినీ సముచితంగా నిర్దేశించాలి. ఏ ఇంద్రియములోనూ ఏ విధమైన అపవిత్ర ప్రవృత్తిని ప్రవేశించనివ్వకూడదు. మనలోపల మొదటి నుండీ అనేక అపవిత్ర ప్రవృత్తులు ఉండే వున్నాయి. మనం వాటిని నాశనం చేసి, వాటి స్థానంలో సత్ప్రవృత్తులను ప్రతిష్ఠించాలి. మనలో నెలకొన్న దేవత్వమును మళ్ళీ మళ్ళీ చింతన చేయాలి. మనస్సెంతో చంచలం. దాని పట్ల ఎల్లప్పుడూ జాగరూకత వహించాలి. మనస్సును ఒక్కక్షణం కూడా నమ్మవద్దు. ఎప్పుడో ఒకసారి చెడు సూక్ష్మ రూపంలో సత్‌గుణము, దయ, మైత్రి అనే రూపాలను ధరించి మనల్ని మోహితుల్ని చేయవచ్చు. మనము దాని పట్ల ఆసక్తిలో చిక్కుకొనవచ్చు. మనమెప్పుడూ జాగరూకతతో ఉండవలసిందే.

పృథివి మీద మనిషి జీవితం ప్రలోభాలతో నిండి ఉన్నది. రకరకాల లాలసలు, కామనలు, వాసనలు అతణ్ణి చుట్టుముట్టి ఉన్నవి. ప్రతి మనుష్యుడూ అవి మన మీద అధికారం ఏర్పాటు చేసుకోవటానికి ముందే జాగరూతతో నిరంతరం సంఘర్షణ చేస్తూ ఉండాలి. మనం మనకు ప్రశిక్షణ, క్రమశిక్షణల నైపుణ్యాన్ని వికసింపచేసుకుంటే, మనకు ఆయా పరిస్థితుల నుండి పైకి ఎదగాలనే కోరిక ఉంటే – ధైర్యము, వినమ్రతలను అభ్యసిస్తూ ఉంటే – ఈ విధమైన ప్రలోభాల నుండి విజయం ప్రాప్తించు కోవచ్చు.

ఆత్మబలం ద్వారానే ప్రలోభాలను జయించవచ్చు.

H H H

**పరమాత్మ సాక్షాత్కారానికి సోపానం స్వాధ్యాయంతో కూడిన సాధన.**

పర్వవిశేషం

# నవరాత్రి - శక్తి ఉపాసనా పర్వము

పరమసత్తాని మాతృరూపంలో ఆరాధించడం భారతీయ సంస్కృతి యొక్క ఒక మౌలిక విశేషం. ప్రపంచంలోని ఏ ఇతర మతం మరియు సాంప్రదాయాలలోనూ ఈ పోలిక ఉండదు. అక్కడ ఈశ్వరుని తండ్రి, జగత్తుకు స్వామి రూపంలో పూజిస్తారు. మాతృరూపంలో కాదు. శ్రీ అరవిందుల వారి దృష్టిలో ఇది భారత్ ప్రత్యేకత. నవరాత్రుల రూపంలో ఈ ఆరాధనను విశిష్ట పర్వంగా జరుపుకుంటాం. దీనిని శక్తి పర్వం అనికూడా అంటారు.

భారతీయ సంస్కృతి యొక్క ఆదిగ్రంథం ఋగ్వేదంలో దశమ మండలంలో ఒక సూక్తి మొత్తం శక్తి ఉపాసన మీద ఉంది. అందులో శక్తి వ్యాపకతను సుందరంగా వర్ణించబడింది. 'నేనే బ్రహ్మద్వేషులను అంతం చేయడానికి రుద్రుని ధనస్సును ఎక్కుపెడతాను. నేనే సైన్యాన్ని మైదానంలో నిలబెడతాను. నేనే ఆకాశం, భూమి అంతటా వ్యాపించి యున్నాను. నేనే జగత్తు మొత్తానికి అధీశ్వరిని. నేను పరబ్రహ్మను తమతో అభిన్నరూపంలో తెలుతున్న పూజనీయ దేవతలలో ప్రధానమైన దానిని. భూతాలన్నింటిలో నేనే ప్రవేశించియున్నాను." ఈ ప్రకారం ఋగ్వేద దేవీ సూక్తం, ఉషా సూక్తం మరియు సామవేద రాత్రి సూక్తంలో శక్తిసాధన గురించి చెప్పబడింది.

కురుక్షేత్రంలో మహాభారత యుద్ధానికి ముందు శ్రీకృష్ణుడు అర్జునుడు విజయం సాధించాలని దుర్గ ఉపాసన చేశాడు. రాముడు కూడ దుర్గ ఉపాసన చేసినట్లు అనేక దృష్టాంతాలున్నాయి. బౌద్ధ ధర్మంలో మాతృశక్తి పూజ వివిధరూపాలలో వాడుకలో ఉంది. బౌద్ధ తంత్రాలలో శక్తికి ప్రథమ స్థానం ఇచ్చారు. పురాణాలలో శక్తి ఉపాసన మహిమను విస్తారంగా వర్ణించారు.

దేవీ భాగవతంలో శక్తి పట్ల అనన్య భక్తి భావన ప్రదర్శించబడింది. మార్కండేయ పురాణంలో శక్తి వ్యాపకతను మూడురూపాలలో చెప్పారు – మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి. మహాదుర్గ రాక్షసశక్తుల సంహారకురాలు. మహా సరస్వతి వివేకానికి దేవి. విద్య, సాహిత్యం, సంగీతం, వివేకం, జ్ఞానాలకు అధిష్ఠాన దేవత. మహాలక్ష్మి ఐశ్వర్యానికి దేవి. మార్కండేయ పురాణంలో దేవీ మహాత్మ్య వివేచనకు 'దుర్గా సప్తశతి' అని పేరు పెట్టబడింది. స్కంద పురాణంలో దుర్గాదేవి ఆవిర్భావం గురించిన వర్ణన ఉన్నది. బ్రహ్మపురాణం – బ్రహ్మ వైవర్త పురాణంలో కూడా దుర్గ అవతరణ గురించి ఉల్లేఖించబడింది. మార్కండేయ పురాణం ప్రకారం బ్రహ్మ మార్కండేయ ఋషితో దేవి ప్రథమ రూపం శైలపుత్రి అని చెబుతాడు. ఈ క్రమంలో ఇతర రూపాలు బ్రహ్మచారిణి, చంద్రఘంటా, కుష్మాండ, స్కందమాత, కాత్యాయిని, కాళరాత్రి, మహాగౌరి మరియు సిద్ధిధాత్రి ఉన్నాయి. ఈ రూపాలను నవదుర్గలుగా పూజిస్తారు. దుర్గ ఉత్పత్తి విషయంలో శివపురాణం రుద్ర సంహిత పంచమ అధ్యాయంలో సుందరమైన వర్ణన లభిస్తుంది.

వాస్తవానికి శక్తి విస్తరణ, వైభం, లీలలు అనంతం. సమస్త సృష్టి వ్యాపకత్వ వెనుక ఒకే శక్తి పని చేస్తోంది. దీనినే బ్రహ్మయొక్క క్రియాశక్తి, ఆదిశక్తి రూపంగా తెలుసుకోవచ్చు. ఇదే వివిధ అవసరాలు, ప్రయోజనాలకోసం వేరు వేరు పేర్లు, రూపాలు, శక్తులు ధారణచేసి అవతరిస్తుంది. సృష్టిలో ఉన్న శక్తులన్నీ ఈశక్తినుండి ఆవిర్భవించినవే. ఇదే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు జనని. సృజనకారక శక్తి విహీనమైతే సృష్టికర్త ఉండదు. స్కందపురాణంలో శక్తి విహీనుడైన శివుడు శవంతో సమానమని చెప్పబడింది. శివుని శివత్వం మహాశక్తి సాన్నిధ్యంలోనే జాగృతమవుతుంది.

వాస్తవానికి వివిధ పేర్లు – రూపాలలో వివేచించబడిన దేవీ స్వరూప మూలం ఒక బ్రహ్మీశక్తిలో ఇమిడి పోతుంది. దీనినే వాడుకరూపంలో గాయత్రిగా చెప్పవచ్చు. నవరాత్రుల పావన పర్వదినాలలో ప్రాచీనకాలంలో గాయత్రీ ఉపాసనే

**భావసంవేదనల జాగరణ, కరుణతోనే సత్యయుగం వస్తుంది.**

ఏకమాత్ర సాధనగా ఉండేది. మధ్యకాల అంధయుగంలో తేడాలు ఉత్పన్నమయ్యాయి. ఇందులో దేవి శక్తుల పేరుమీద అనేక రూపాలు ముందుకు వచ్చాయి. అయినా, కూడా ప్రాధాన్యత గాయత్రికే ఉన్నది. సనాతన పరంపరలను పూర్తిగా అంతం చేయడం సాంప్రదాయిక అంధ విశ్వాసాల పెను తుఫానులో కూడా సాధ్యం కాలేదు.

జ్ఞాన విజ్ఞానాల ఆధారం వేదాలు. ఉపాసన యొక్క పూర్తి విధి విధానాల గాయత్రీ కేంద్రంగా ఆధారపడి ఉండేవి. ఆరోజులలో సాధారణ ప్రజలకుకూడా దైనిక సంధ్యావందనంలో గాయత్రి మంత్రము ఉపాసనకు వెన్నెముకగా ఉండేది. యోగులు – తపస్వులు దీని ఆధారంగానే తమ లక్ష్యాన్ని సాధించేవారు. దేవతలు, అవతారాలకు కూడా ప్రధాన శక్తి ధార ఇదే. నవరాత్రుల సందర్భంగా గాయత్రీ మంత్రాన్నీ కేంద్రంగా చేసుకొని విశిష్ట శక్తి సాధనా అనుష్ఠానం చేయడం జరుగుతుంది.

నవరాత్రుల ఋతుసంధి స్వయంగా ప్రత్యేకతలను సంతరించుకొని ఉంటుంది. ఈ రోజులలో శరీరం తనలో జమ అయివున్న విజాతీయ తత్వాలను బయటకు విసిరివేసే ప్రయత్నం జోరుగా చేస్తుంది. ఆధ్యాత్మిక సాధనలకు కూడా ఈ ఋతుసంధి నవరాత్రులకు మించిన పవిత్ర సమయం మరేదీ ఉండదు.

నవరాత్రుల సాధనలో 24000 జప లఘు అనుష్ఠానం చేయాలి. ప్రతిరోజూ 27 మాలల గాయత్రి మంత్రం జపం చేయాలి. దీనికి సాధారణంగా మూడుగంటల సమయం పడుతుంది. ఈ తొమ్మిదిరోజులలో ఉపవాస నియమాలను కఠినంగా పాటించడం మంచిది. లేదంటే అనివార్యమైన బ్రహ్మచర్య నియమానికి భంగం వాటిల్లుతుంది. శారీరిక, మానసిక స్థితికి అనుగుణంగా ఉపవాస క్రమాన్ని తయారు చేసుకోవాలి. ఇవికాక ఇంకా మూడు నియమాలు పాటించాలి.

1. మెత్తని పరుపులు వదిలిపెట్టి, నేలమీద పడుకోవాలి.
2. తమ శారీరక సేవలు తామే చేసుకోవాలి.
3. హింసతో కూడిన పదార్థాలను, చర్మంతో వస్తువులను వాడకూడదు.

విజయదశమి రోజున జపంలో నూరవవంతు ఆహుతులతో పూర్ణాహుతి హోమం చేయాలి. ప్రాసాదవితరణ, కన్యాభోజనం సామర్థ్యానుసారం చేయాలి.

H H H

## సాంఘిక దురాచారం

గురునానక్‌దేవ్‌కు ఒక సమాచారం అందింది. ప్రక్కనే ఉన్న గ్రామంలో వృద్ధుడైన ఒక ధనికుడు పదునాలుగేండ్ల ప్రాయం గల ఒక పేద ఇంటి పిల్లను వివాహమాడబోతున్నాడు. ఆ వృద్ధునికి అంతకుముందే చాలా మంది భార్యలున్నారు. కామినీ కాంచనముల పట్ల వ్యామోహం ఉన్నవారు ఇలాంటి దుష్కృత్యాలకు పాల్పడతారు. వారికి లజ్జ అనేది ఉండదు. ఈ సాంఘిక దురాచారాన్ని వ్యతిరేకించేందుకు గ్రామంలో ఒక్క వ్యక్తి కూడా ముందుకు రాలేదు.

నానక్‌దేవ్ ఆ గ్రామానికి వెళ్ళాడు. గ్రామంలోని జనులందరినీ ఒకచోట సమావేశపరిచాడు. ఆ వృద్ధ ధనికుణ్ణి కూడా పిలిపించారు. నానక్‌దేవ్ ఇలా అన్నాడు 'మీరంతా మరణించారా? మీ గ్రామంలో ఒక అత్యాచారం జరుగుతోంది. వయసురాని ఒక బాలికను డబ్బిచ్చి ఒక వ్యక్తి కొనుక్కుంటున్నాడు. మౌన ప్రేక్షకులుగా ఉంటారామీరు?' ఆ వృద్ధ సేఠ్‌వైపు చూచి అతనిని నిందిస్తూ నానక్ ఇలా అన్నాడు, 'నీకు సిగ్గు ఎలా లేకపోయింది? నీ కుమార్తెకు ఇంతకంటే ఎక్కువ వయస్సు ఉంటుందే! ఈ బీదబాలికే దొరికిందా నీకు?' అందరూ మౌనం వహించి నిలుచున్నారు. అప్పుడు ఒకరి తర్వాత ఒకరు వృద్ధునికి వ్యతిరేకంగా మాట్లాడారు. అందరూ కలిసి ఉచ్ఛస్వరంతో చెప్పారు. ఈ వివాహం జరిగేందుకు వీలులేదు' వృద్ధుడి దుష్టవాంఛ నెరవేరలేదు.

**శ్రమ, ఏకాగ్రతల ప్రత్యక్ష ఫలం ధనం.**

జీవన సాధన

# సఫల జీవనానికి నాలుగు స్వర్ణ సోపానాలు

ఎన్నోరకరకాలైన యాతనామయమైన జన్మలని దాటిన తరువాత జీవికి మానవజన్మ లభిస్తుందంటారు. మానవజన్మ అందుకే ఎంతో విలువైంది. అన్నింటిలోకి ఉత్కృష్టమైనది. ఈ అమూల్యమైన జీవితాన్ని ప్రభావపూరితంగా ఎలా వినియోగించుకోవాలో తెలియదు. మానసికంగా, శారీరికంగా, ఆత్మోన్నతికోసం ఎలా పాటు పడాలో తెలిస్తే జీవితం విజయవంతమవుతుంది. సర్వతోముఖంగా వికసించిన ఆ జీవితాన్ని సదుపయోగం చేసుకోవాలంటే ఏఏ మార్గాల నవలంబించాలో తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. తెలుసుకో గలిగితే లౌకిక సంపదలే కాదు, అలౌకిక సంపదలు కూడా వచ్చిపడతాయి.

ప్రయత్నం చేస్తే మనిషి మనిషిగా జీవించగలిగి మానవత్వపు గుణాలను రుచి చూపించగలడు – మనిషి దేవతలా జీవింపగలడు. అయినా ఉత్కృష్టమైన స్థితినందుకోవడానికి ప్రయత్నించకపోగా, మనిషి దీన – హీనస్థితిలో నడుస్తూ పశుత్వాన్ని అనుసరించడానికి వెనుదీయడం లేదు. పైపైకి వెళ్ళాలనే కోరిక, అభ్యాసము రెండూ లేకుండా జీవిస్తున్నాడు. జీవించడం అనేది ఒక కళ. జీవితం కళ అని తెలుసుకోగలగడం అదీ ఒక కళే! తెలుసుకొని కళాత్మకంగా జీవించగలగడం ఒక కళ. ఇలా మనిషి ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే – తనలో తనకి తెలియకుండా పడిఉన్న ఎన్నో సద్గుణాలను మేల్కొల్పి వికసింపజేయాలి. తప్పులను ఏరి, విశ్లేషణ చేసి, వాటినుంచి వేరు కావడం నేర్చుకోవాలి. సద్గుణాలను అలవరచుకోవడం "జీవన సాధన" అంటారు. "సాధనమున పనులు సమకూరు ధరలోన." ఈ సాధన నిర్దిష్టంగా, తీవ్రతరంగా ఉంటే – ఎందుకూ పనికిరాని వస్తువుని కూడా కళాకృతిగా రూపొందించవచ్చు.

శిల్పకారుడు ఏ మూలో పడి ఉన్న ఒక రాయిని తెస్తాడు. అది గొగ్గులు గొగ్గులుగా, గుంటలుగా ఉంటుంది. దానిని శిల్పంలా మలచాలని సంకల్పిస్తాడు. ఉలి, సుత్తి చేతిలోకి తీసుకొంటాడు. నిరంతరం పరిశ్రమ చేస్తాడు. తన ఊహాశక్తిని అందులో పొందుపరుస్తాడు. ఆ రాయి ఒక సుందరమూర్తిగా రూపుదిద్దుకొంటుంది. జీవితమూ అంతే – వట్టి కాగితం దాని మీద నీ మేధాశక్తితో రంగులుపూయి – కవిత్వం వ్రాయి. దాని విలువే మారిపోతుంది. దైవత్వాన్ని సంతరించుకొంటుంది. నలుగురికీ ఆకర్షణీయమై ఆచరణీయమౌతాయి అతని ఆలోచనలు.

శరవేగంతో కాలమాన పరిస్థితులు మారిపోతున్నాయి. శాశ్వతమైన సిద్ధాంతాలను ఈరాకెట్‌యుగంతో ఎలా మిళితం చేయాలి? సైన్సు, వ్యాపారం, విద్య అభివృద్ధి, ప్రచారం – ఇవన్నీ మానవాళిని హోరెత్తించేసి ఒక కొత్తయుగాన్ని ఆవిష్కరించాయి. అందరూ దీనికి ప్రభావితులు కావడమే కాక అలవాటు పడిపోయారుకూడా! అది ఎలాటిదైతేనేం! ఎదురుగా ఉంది అనుకరిద్దాం అంతే! విలాసం, అవిశ్వాసం, విశృంఖలత్వం, ధూర్తత మొదలైన చెడ్డగుణాలు కలిసిపోయాయి– వాటిని మింగలేము – కక్కలేము అది ముక్కలవదు – మనల్ని వదలదు. ఎవరిని చూసినా అశాంతి, అపనమ్మకం, సందులదారుల్లో నడక – ఇదంతా ఏమిటి?

దీనికంతటికీ ఒకటే కారణం – జీవించే కళ తెలియక పోవడం – జీవితాన్ని సుఖమయం, గౌరవాన్వితం చేసుకొనే సాధనాలు ఏమిటో తెలియకపోవడం. కళాత్మకంగా జీవించడానికి ఉపాయాలు తెలియకపోతే – లేచాం గనక నడవడం – నడుస్తున్నాం కనక ఏదో చేయడం – ఏదో చేస్తున్నాం కనక తినడం – తింటున్నాం కనక బతకడం – అద్దం మీద ఆవగింజలా రోజులు దొర్లిపోతాయి. మనిషికి

**వ్యక్తిత్వపు ఔన్నత్యం ఆత్మిక ఔన్నత్యానికి ప్రతిబింబం.**

మేధాశక్తి లోపం లేదు - సముద్ర గర్భంలోకి ఈదుతాడు అనంతాకాశంలోకి ఎగురుతాడు. మనిషి జీవించడానికి తగిన సదుపాయం - సాధన చేకూర్చుకోలేడా! సమస్యలు తీర్చుకొంటూ కష్టాల గట్టెక్కకలదుకదా!

జీవన సాధన అంటే మన వ్యక్తిత్వాన్ని మనం కోరుకొనే ఒక రకమైన మూసలో పోసుకోవడం అన్నమాట. అందరికంటే గొప్పగా ఉండాలని, గొప్పవాడనిపించుకోవాలని కాంక్ష బీజరూపంలో ప్రతి మనస్సు లోనూ ఉంటుంది. అభ్యాసం వల్ల క్రమశిక్షణవల్ల దానిని వికసింపచేయాలి. సాధకుడు ఈ విషయంలో నాలుగు రకాలమార్గాల ననుసరించాల్సి ఉంటుంది.

1. మన అభివృద్ధికి ఏవైతే అడ్డుగా ఉంటాయో ఆ పరిస్థితులని, అలవాట్లని, ఆలోచనలని పెరికి బయట పడవేయాలి.
2. అసూయ, ద్వేషం లాంటి కుసంస్కారాల్ని వీధిలోకి నెట్టివేయాలి.
3. మంచి విషయాలేవైతే ఉంటాయో అవి మనలో లేకపోతే ఇతరుల దగ్గర పరిశీలించి వాటిని తెచ్చుకొని ఆచరించాలి.
4. వితరణ బుద్ధి పెంచుకోవాలి. మనకున్న దాంట్లో నువ్వుగింజంతయినా ఇతరులకి పంచడం అభ్యాసం చేయాలి.

ఆత్మచింతన, ఆత్మ సంస్కరణ, ఆత్మ నిర్మాణం, ఆత్మ వికాసముల పట్ల శ్రద్ధ పెంచాలి. ఈ అన్నిటిని మన ప్రవర్తనలో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలి.

**1.P`ÇàzO`Ç#** : ఆత్మచింతన మన బుద్ధిని అంతర్ముఖం చేసుకొని మనమేమిటి? మనం ఏం ఆలోచిస్తున్నాం - అని సమీక్షించుకోవాలి. చెడ్డగుణాలుంటే తీసివేసి మంచి గుణాలుంటే వాటిని క్రమబద్ధం చేసుకోవాలి. మనిషికి జబ్బుచేస్తే వైద్యుడు వచ్చీరాగానే మందులు వ్రాసి ఇచ్చెయ్యడు. మల, మూత్రాదులు, జ్వరం, రక్తవేగం, గుండె స్పందన - అన్నీ చూశాక నిదానంగా వైద్యం చేస్తాడు. ఆత్మచింతన అంతే! సమీక్ష అంటే ఇది - మనల్ని మనం ప్రశ్న వేసుకొని సరైన సమాధానం రాబట్టుకోవాలి. ఎదుటి వాళ్లలో ఏవో చెడ్డగుణాలు చూచి మనం వాళ్ళని అసహ్యించుకొంటాం, అటువంటివి మనలోనూ ఉన్నాయేమో చూసుకోవాలి. ఎదుటివాళ్ళు మనల్ని వేళాకోళం చేస్తే సహించలేం - విమర్శిస్తే సహించలేం - నిర్లక్ష్యం చేస్తే సహించలేం - మనం వారిపట్ల ఎలా ప్రవర్తిస్తున్నామో! మన ప్రవర్తనలోని లోపం మనకు తెలియదు కదా! ఇతరులకి ఉపదేశాలిస్తాం - మనం వాటిని ఆచరిస్తున్నామా! మనల్ని సన్మానిస్తే బాగుండు ననుకొంటాం. సన్మానం పొందడానికి తగిన అర్హత, గౌరవం మనకున్నాయా! ఇలాంటి ప్రశ్నలు మనకి మనం వేసుకోవాలి.

ఎదుటివాళ్ళ అవగుణాలను క్షణంలో కనిపెట్టి బయటపెట్టి ప్రచారం చేయడం మనకి సరదా! అందులో ప్రావీణ్యం సంపాదిస్తాం. మన దోషాలను మనం తెలుసుకొంటున్నామా! తెలుసుకొంటే ఈ తప్పు నేను చేశాను - అని ధైర్యంగా ఒప్పుకోగలుగుతున్నామా! ఎవరేనా మన తప్పు ఎత్తి చూపితే - వాడు మనకి పరమశత్రువులా కనిపిస్తాడు. ఏ పనైనా ఒక్కసారిగా చేయలేము. ఇలాంటి దోష నిర్ణయాలు - సరిదిద్దుకోడాలు చేయాలంటే నిరంతర అభ్యాసం, నిర్మల హృదయం కావాలి. ఈ ప్రయత్నం జరుగుతూనే ఉండాలి.

**2.P`Çà<¬O<¬ø~¡}** : చెడ్డగుణాలను పోగొట్టుకోవడానికీ, చెడ్డ సంస్కారాలను వదిలించుకోవడానికీ, లోపాలనూ, తప్పులనూ సరిదిద్దుకోవడానికీ - ఆత్మసంస్కరణ చేసుకోవాలి. దీనికోసం అభ్యాసం కావాలి ఆలోచనలతో ఘర్షణ పడాలి. అలవాట్లు తొందరగా అవుతాయి. వాటిని మార్చాలంటే చాలా ప్రయత్నం అవసరమవుతుంది. మనం చేసేపనులపై మనమే ఆంక్షలు విధించుకోవాలి. పాత అలవాట్లు వదిలించుకొని, కొత్త అలవాట్లు అమలులోకి తేవాలి. కుసంస్కారాలు పాతుకుపోయి కదలవు.

**చిన్న చిన్న ప్రలోభనాల ఆకర్షణ శీలాన్ని భ్రష్టం చేస్తుంది.**

వాటితో సంఘర్షణ చేస్తే కాని కదలవు. స్థలసేనతో స్థలసేన, వాయుసేనతో వాయుసేన మాత్రమే పోరాడగలవు. అలాగే ఒక చెడ్డ ఆలోచనరాగానే దానిని కనిపెట్టి, అక్కడికక్కడే దానిని అణిచిపెట్టు, ఆ స్థలంలో ఒక మంచి ఆలోచనపైకి వచ్చేలా ఒకమంచి పనికి పునాది పడేలా చూడాలి. మనస్సు దుర్బలమైతే విజయం కష్టమౌతుంది. కాని సాహసాన్ని తోడు చేసుకొని ముందుకు సాగాలి. చిన్న చిన్న చెడు అలవాట్లను సంహరించడంతో పని ప్రారంభించాలి. పెద్దవాటిపై యుద్ధానికి సాహసం, మనోబలం తప్పక కలుగుతాయి.

3. P`Çàx~Œà}O: ఆత్మ నిర్మాణం మూడోమెట్టు. అంటే ఉత్కృష్టమైన వ్యక్తిత్వాన్ని - సుసంస్కృతమైన అలవాట్లను పొందగలగడం. దానికొక ప్రణాళిక వేసి ముందుకు సాగడం. ఒక వనం తయారు చేయాలంటే భూమిని శుభ్రం చేయాలి. రాళ్ళు ఏరివేయాలి. కొంత ఎండిపోయిన గడ్డిగాదర పీకి పారవేయాలి. మట్టిని జలజలా తయారు చేయాలి దానితో అయిపోతుందా! అవదు. అప్పుడు విత్తనాలు వేసి నీరుపెట్టి మొలకలు వచ్చాక వాటిని పోషించి పెంచాలి.

రోగం తగ్గి అనారోగ్యం పోయాక హమ్మయ్య అని చతికిలబడకూడదు. శరీరాన్ని దుర్బలం చేసి రోగం పారిపోతుంది. ఆ శరీరానికి తిరిగి పోషకపదార్థాలందించి బలిష్టంగా చేయాలి. అలాగే చెడ్డగుణాలను వదిలేశాం అని కూర్చోకూడదు - ఆ జాగాలో మంచి గుణాలను తెచ్చి ప్రతిష్ఠించుకోవాలి. మంచి ఆలోచనలు - మంచి పనులు అలవరుచుకొని సమగ్రమైన నడవడిక అలవాటు చేసుకొంటేనే వ్యక్తిత్వం వికసిస్తుంది.

అది నలుగురికి ఆదర్శపూర్వకంగా ఉండాలి అంటే, ఇంకా ఎక్కువ శ్రమపడి, అభ్యాసం చేసి మంచిపనులు చేయాలి. సంకల్ప నిష్ఠ, ధైర్యం, నిరంతర కృషి ఉంటేనే విజయం కలుగుతుంది.

4. P`ÇàqHê<¬O: జీవన సాధనలో ఇది చివరిమెట్టు. ఆత్మవికాసం అంటే మనలోని ఆత్మీయతను వికసింపచేయడం. మనిషి సాధారణంగా తన ఇల్లు, తనవాకిలి, తనవాళ్ళు ఈ పరిధిలోనే ఆలోచిస్తాడు. అతని జీవనం అంతా గానుగెద్దు జీవితంలా నడిచి పోతూ ఉంటుంది. మనిషి ఈశ్వరుని అద్భుతసృష్టి. ఈశ్వరుడు ఎంతో శ్రమకోర్చి, ఎంతో మన నుంచి ఆశించి మనిషిని సృష్టించాడు. తను చేసిన సృష్టికి ఇంకా అందాలు ఆనందాలు మనిషి కూరుస్తాడనే ఆశతో చేసాడు. విలువైన జీవితాన్ని మూర్ఖులలా నాశనం చేసుకోకూడదు. భగవంతుడు మెచ్చడు. మన శక్తి కుటుంబపోషణకే పరిమితం కాదు; ఇంకా వుంటుంది. దానిలో మానవకల్యాణ కార్యక్రమాలెన్నో చేయగలం. ఆత్మీయ భావం మనలో పెరిగితే - మన కుటుంబ సభ్యులేకాక సమాజంలోని వారందరూ మన కుటుంబమే అనిపిస్తుంది. వారి కష్టసుఖాలు మన కష్టసుఖాలుగా అనిపిస్తాయి. అప్పుడు మనం విశాలమైన మనస్సుతో మానవసేవ చేయగలుగుతాం. ఎదుటివారినుంచి మనం ఎటువంటి సహాయమూ, సానుభూతి కోరుతామో, వాటిని మనం ఎదుటివారికి అందిద్దామనే ఉత్సాహం పొంగుతుంది. లోకకల్యాణంకోసం మన శక్తి సామర్థ్యాలను ధారపోస్తాం.

మన పరిధి పెరుగుతుంది. మన కార్యశక్తి పెరుగుతుంది. కార్యదీక్ష పెరుగుతుంది. సత్ప్రవర్తన అనే భావపరంపర పెరుగుతుంది. వ్యష్టి ఆలోచనలు తగ్గుతాయి. సమిష్టి ఆలోచనలు పెరుగుతాయి. మన అవసరాలను మరచి, ఇతరుల అవసరాలను గమనిస్తాం. గొప్పగొప్పవారంతా ఈ ప్రణాళిక ద్వారా ముందుకుసాగి ఉన్నత శిఖరాలందుకొన్నవారే!

జీవనసాధనలో ఈ నాలుగు మార్గాలు మనిషి వ్యక్తిత్వాన్ని మెరుగుపెట్టి సర్వశ్రేష్ఠత నాపాదిస్తాయి. వివేకం, నిష్ఠతో వీటి నాచరించాలి. వ్యక్తిత్వభవనానికివి నాలుగు గోడలు. ఉచ్చ శిఖరారోహణకు ఈ నాలుగూ బంగారు సోపానాలు. జీవన సాధన కల్పవృక్షం లాటిది. దీని ఛాయలో మనిషి సర్వసంపదలూ పొందుతాడనేది నిస్సందేహం.

H H H

**నాస్తికత్వం దేవుణ్ణి కాదనడం కాదు - ఆదర్శాలను అవహేళన చేయడం.**

# దేవసంస్కృతి సౌరభం

# మనిషిలోని దైవత్వాన్ని మేలుకొలిపే సంస్కృతి

## దైవత్వాన్ని మేల్కొలిపే సంస్కృతి

భారతీయ సంస్కృతినే దేవసంస్కృతిగా పేర్కొంటారు. భారత ఋషులు, శాస్త్రజ్ఞులు ఆధ్యాత్మిక రంగంలో అనుసరించిన సాంప్రదాయాలు, విలువల ప్రాధాన్యత దానిలో ఇమిడి ఉంది. వాటిని దైనందిన జీవితంలో అనుసరించిన వ్యక్తి జీవితంలో దైవీ గుణాలు వాటంతటవే అవతరిస్తాయి. శక్తినీ, ధ్యానాన్నీ ఇచ్చే ఈ 'సాధనా' మార్గాలు వ్యక్తి అనుభవమనే గీటురాయిపై పరీక్షించబడి ఏర్పాటు చేయబడ్డాయి. సాధకునిలో అంతర్గతంగా ఉన్న దైవత్వాన్ని మేల్కొలిపి, అతని శరీరం, మనస్సు, ఆత్మలలో పరిపూర్ణమైన మార్పును తీసుకువస్తాయి. దేవసంస్కృతిని నెలకొల్పి దానికి ప్రాముఖ్యాన్ని కల్పించిన ఋషులు, మునులు మానవునిలోనే దేవత్వముందని విశ్వసించారు. మరుగునపడిన ఆత్మకాంతి పుంజాన్ని వ్యక్తి తన అనుభవం ద్వారా తిరిగి గుర్తిస్తాడని భావించారు.

ఈ సంస్కృతిలో దైవమంటే వ్యక్తిలో దైవత్వాన్ని మేల్కొలపడమే. అప్పుడు అతనెక్కడున్నా ఆశీర్వాదం పొందిన వరప్రసాది అవుతాడు. దైవత్వాన్ని పొందే అంతర్గతశక్తి మానవునిలో ఉంది. అతని అంతర్గత ప్రకృతి మేల్కొని ఆత్మశక్తిని గుర్తించగలిగినపుడు, అతను జ్ఞాని గాను, ప్రేమైకమూర్తి గాను మార్పు చెందుతాడు.

## జగద్గురువుగా భారతవర్షం

దేవసంస్కృతి భారతదేశంలో జన్మించి, వృద్ధిచెందింది. ఇది ప్రపంచానికి భారతదేశమిచ్చిన అమూల్యమైన కానుక. విలువైన భారతీయ వారసత్వ ధనాగారంలో అనేక మణులున్నాయి. వాటన్నిటిలో విశిష్టమైనది ఈ 'దేవసంస్కృతి'. ఇది భారతీయులకు తరతరాలుగా మార్గదర్శనం చేస్తూ ఉంది. అంతే కాదు. గతంలో భారతదేశం ప్రపంచంలోని దైవజ్ఞానతృష్ణను తీర్చింది. అందువల్ల భారతదేశాన్ని చక్రవర్తిగా భావించి, దానికి "జగద్గురు" గౌరవ నామధేయాన్నిచ్చారు. ఈ సంస్కృతితోపాటు, వస్తుసంపదలోను సమృద్ధిని సాధించి భాగ్యవంతమైన ఈ దేశాన్ని విదేశీయులు 'రత్నగర్భ' అని నామకరణం చేసారు. ప్రాచీన భారతదేశం దేవసంస్కృతిని అవలంబించినందువల్లనే ఈ అభివృద్ధిని సాధించిందనేది చారిత్రక సత్యం. తన సాంస్కృతిక వారసత్వ సంపదను మరచి నందువల్లనే నేడు దీన్నంతా మనదేశం పోగొట్టుకొంది. దేవసంస్కృతిని మరల అవలంబించి, పునరుజ్జీవంప జేస్తే, సర్వత్రా వ్యాపించిన నైతిక క్షీణత తొలగి, ప్రాచీన వైభవాన్ని మనం తిరిగి పొందడమేకాక, ఉజ్వల భవిష్యత్తు మనదేశాని కందుతుంది. జాగృతి పొందిన తన బిడ్డల ద్వారా భారతదేశం, దేవసంస్కృతి సూత్రాలను ప్రపంచానికందించగల్గుతుంది.

దేవసంస్కృతి ముఖ్య సూత్రం మానవజీవితాన్ని ఉన్నతమైన దైవిక జీవితంగా మార్చటమే. ఎందుకంటే – ప్రస్తుతం జీవితం బాధను, నొప్పిని, పోరాటాన్ని, తగవులను, మానసికంగా నిరాశానిస్పృహలను మాత్రమే ఇస్తోంది. నేటి ప్రపంచంలో నిజమైన ఆనందాన్ని ఒక క్షణమైనా మానవుడు అనుభవించలేకపోతున్నాడు. ఆనందాన్ని తాను మరునాడు పొందుతానని ఆశిస్తాడు. ఈ భ్రాంతిని వెన్నాడుతూ, నేటి ఆనందాన్ని కోల్పోతాడు. విషాదకర విషయమేమిటంటే – ఆ మరునాడు వచ్చినా, ముందురోజు బాధనే అతడు అనుభవిస్తాడు. ఆశను ఆ తర్వాత రోజుకు మరల్చుకుంటాడు. ఈ ప్రక్రియ నిర్విరామంగా కొనసాగుతుంది. జీవితమంతా ఎండమావుల వెంటపడుతూ, బదులుగా నొప్పిని, బాధను పొందుతాడు. ఈ ఆనందాన్ని వెతికే ప్రయత్నంలో కొన్నిసార్లు ఇతరుల జీవితాలను

**మానవ ఔన్నత్యంపై విశ్వాసమే ఆస్తికత్వం.**

నొప్పిస్తూ బాధామయం చేస్తాడు.

## నిరాశావాదం, పరివర్తనవాదం

ఈ పరిస్థితి రెండు నిర్ణయాలకు దారితీయవచ్చు. మొదటిది – ఆనందమనేదే లేదు, దాని వెంటపడడం నిరర్థకమని. రెండవదేమంటే – ప్రస్తుత జీవన మార్గం దానిని కలిగిలేదని. మొదటిది నిరాశావాద భావన; దానిఫలితం ఆత్మహత్యా సదృశం. అట్టి జీవిత దృక్పథం గలవారు భగవంతుని ఆశీర్వాదాన్ని పొందలేరు. రెండవ దృక్పథం కలవారు జీవితంలో మార్పు తెచ్చుకోగలిగితేనే శాశ్వతమైన, నిజమైన ఆనందాన్ని పొందవచ్చనే యథార్థాన్ని గుర్తించడంలో విజయం సాధించినవారు. జీవితంలో మార్పు తెచ్చుకోవటానికి రెండురకాల అవకాశాలున్నాయి. ఒకటి – జీవితానికి సంబంధించిన బాహ్యవిషయాలను మార్చుకోవడం. (ఉదాహరణకు : పరిస్థితులు, మనతో సంబంధాలున్న మనుష్యులు, సాధనసామగ్రి, సౌఖ్యాలు మొదలగునవి) ఇలా చేయడం వలన నొప్పి, బాధలనుండి తాత్కాలిక ఉపశమనం పొందవచ్చు.

రెండవదానిలో – బాహ్యవిషయాలను యథాతథంగా ఉండనిచ్చి, ప్రాథమికంగా మన ప్రకృతిని, జీవిత దృక్పథాన్ని మార్చుకొని, బాహ్యవిషయాల నుండి స్వతంత్రంగా ఉండటం. నిజమైన ఆనందానికి అంతర్గతమైన ఆధారాన్ని – మన ఆత్మస్థితిని – కనుగొనాలి. మానవుడు సాధ్యమైన అన్ని విషయాలపైనా ప్రయోగం చేసాడు. నిరాశావాదులు జీవితాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించనందున దాని అర్థాన్నీ, ప్రాముఖ్యాన్నీ కోల్పోయారు. బాహ్యవిషయాలను మార్చుకొనే వ్యక్తులు అధికారాలను, సౌకర్యాలను పొందడంలో విజయం సాధించినా, అంతశ్శోధన చేసుకోని కారణంగా, వారి విజయమే వారి వినాశనానికి దారితీసింది. శాశ్వతమైన ఆత్మతత్వం, శారీరికమైనది కాదని గుర్తించి మార్చుకొనే వ్యక్తులే నిజాన్ని ఎన్నుకొన్నవారు. జీవిత విధానాన్ని ఆత్మతత్వం వైపు మరల్చుకొని, ప్రకాశవంతమైన రీతిలో జీవితాన్ని మార్చుకొనడమే – దేవసంస్కృతి ముఖ్యోద్దేశం.

## సచ్చిదానంద తత్వం

ప్రాపంచిక సాధనాల అన్వేషణకంటే, తాత్వికసాధనకు ప్రాధాన్యానిచ్చినపుడే జీవితం ఆనందమయంగా ఉంటుందని ఋషులు, మునులు తమ ఆత్మల లోపలిపొరలను వెతికి, కనుగొని, ప్రకటించారు. మనోనిగ్రహం, క్రమశిక్షణ గల మనస్సు, ఆత్మను గుర్తించడంద్వారా జీవితవిలువలను పెంచడానికి చేసే తాత్వికాభ్యాసమే 'సాధన'. తన ప్రకృతిని, తీరును మార్చుకొంటేనే మానవ జీవితం ఆనందమయ మవుతుంది. ఈమార్పు ఆధారంగా, జీవితంపై సరైన దృక్పథం ఏర్పడి, దానిద్వారా బాహ్య పరిస్థితులను నమ్మకంతో, సమభావంతో ఎదుర్కొని, మలచుకొని, నడిపించుకొనవచ్చు.

దేవసంస్కృతి కనుగుణంగా జీవితాలను మలచుకొన్న వారి ఆత్మకథలు చరిత్రలో కోకొల్లలు. వారే మానవ రూపంలో ఉన్న దేవుళ్ళు అయినారు. విజయవంతమైన ఆత్మజ్ఞానంద్వారా, వారు తమ అంతఃశక్తులను అధికం చేసుకోగలిగారు. విషయ పరిజ్ఞాన శాస్త్రాలలోనూ, అద్భుతమైన సత్యాలను కనుగొన్నారు. తత్ఫలితంగా – అనేక తాత్విక, శాస్త్రీయజ్ఞాన విభాగాలు ఏర్పడ్డాయి. శాస్త్రపరిశోధనద్వారా దేవసంస్కృతిని రూప కల్పన చేసిన ఋషులు, మునుల ప్రకారం ఉనికి యొక్క ప్రాథమికాధారం సచ్చిదానందం – 'సత్' (స్థితి), 'చిత్' (మనస్సు), 'ఆనంద' (ఆనందం).

దేవసంస్కృతి సూత్రాలు, నిరాటంకంగా భారతదేశంలో ప్రవహిస్తున్నాయి. కాలంతోపాటు ఈ ప్రవాహవేగంలో మార్పు వచ్చింది. ఎందరో మహాపురుషులు, ఋషులు జన్మించి (ఉదా: మహాత్మాగాంధీ, స్వామివివేకానంద, గురుగోవింద సింగ్) తమ జీవితాలలో దేవసంస్కృతిలో ఉన్న సత్యాలను నిరూపించారు. కొద్దిమందిలో దైవత్వం నిరూపితమైతే,

**ప్రతిభామూర్తులు మారితే సమాజం మారుతుంది.**

తప్పకుండా అందరి జీవితాలలో అలా జరుగుతుందని వారు నమ్మకంగా ప్రకటించారు. దేవసంస్కృతి సూత్రాల ననుసరించి, మానవ ప్రకృతిలో ఉద్ధరణ, మార్పులద్వారా అది తప్పక జరుగుతుంది. ఈమార్గాన్నెప్పుడైతే, ఎవరైతే అనుసరించారో, వారు శాశ్వతానందాన్ని పొందారు.

## విశ్వమంతటా విస్తరించిన సంస్కృతి

యుగయుగాలలో అవతరించిన దైవాంశసంభూతులు దేవసంస్కృతిని విస్తరించారు. అట్టి సిద్ధపురుషుల దైవశక్తి, దైవజ్యోతి భారతదేశమంతటా నిండి ఉంది. వేదకాలం నుండి, ప్రతియుగంలోను దేవసంస్కృతిలోని యథార్థతను, కాలానుగుణంగా, సిద్ధపురుషుల బృందం తమతమ పద్ధతులలో నిరూపించారు. ఉదాహరణకు – విశ్వామిత్ర, వశిష్ఠ, వాల్మీకి, వ్యాసమహర్షులు అమరమైన జీవన జ్ఞానమునే దేవసంస్కృతిగా భావించి, దానిని 'జీవించే కళ' రూపంలో ప్రకటించారు. వారు తమశిష్యులకిలా మార్గదర్శనం చేసారు. 'మీ సత్ప్రవర్తన, సౌశీల్యాలద్వారా దేవసంస్కృతి సూత్రాలను ప్రపంచ ప్రజలందరకూ ఇప్పుడే వెళ్ళి అందించండి'. దేవసంస్కృతి ప్రపంచమంతటా వ్యాపించడంలోని రహస్యమిదే. దేవసంస్కృతి నందించిన గురువులు, ఆ సూత్రాలను, ఉపన్యాసాల ద్వారాకాక, తాము స్వయంగా పాటించి అందించారు. వారు తరచు ఇలా అనేవారు – "మానవ జీవితం విలువైన భగవత్ప్రసాదం, మనం యదార్థతను అర్థం చేసుకోనందున, జీవితాదర్శాన్ని పొరపాటుగా తీసుకున్నాము." ఒక వ్యక్తి ఈ ప్రపంచంలో, వెలుగులో నిలబడి ఉన్నాడంటే, వెలుగు ఉందనేది యథార్థం. అయినా మనం చీకటిగా ఉందని గొణిగితే, మనం వెలుగును అన్వేషించలేదని అర్థం. వెలుగు ప్రవేశించకుండా, మనం, మన మనస్సు, హృదయాలకవాటాలను మూసుకొని ఉన్నాయన్నది నిజం. ఒకవ్యక్తి ఆనందాన్ని పొందగలిగితే, తప్పకుండా ప్రతివ్యక్తి దానిని పొందగలడు. ఇది ప్రతియుగంలోనూ ప్రతివ్యక్తికీ సాధ్యమే.

## గురుదేవుల విశిష్టత

ఈ యుగంలో దేవసంస్కృతి సూత్రాలను పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యగారు ఆచరించి చూపారు. ఈ యుగంలో ఈ యధార్థతలో వారు జీవించినందునే 'యుగఋషి'గా వారు పిలువబడ్డారు. దేవసంస్కృతి సూత్రాలను తమపైననే ప్రయోగించుకొని, వారు తమ జీవితమంతా వాటి నాచరించి, బోధించారు. అందువల్లనే వారు 'ఆచార్య' బిరుదును పొందారు. వారు దేవసంస్కృతి జ్ఞాన భాండాగారం అయినందున 'వేదమూర్తి'గా భాసిల్లారు. తన నిరంతర 'తపస్సు'ద్వారా దేవసంస్కృతి యధార్థతను ఆచరించి చూపారు. అందువలననే వారిని 'తపోనిష్ఠులు'గా వ్యవహరిస్తాం. శ్రీరామచంద్ర ప్రభువువలె, వారు కూడ 'మర్యాదా పురుషోత్తములు'; తనకు ముందున్న సిద్ధపురుషుల జాబితాలో చివరన చేరినవారు. ప్రపంచ పురాణ గ్రంథాలు సూచించిన శాశ్వతదైవిక విషయాలకు వారు క్రొత్తరూపమిచ్చారు. ప్రపంచమంతటా వారు 'గురుదేవులు'గా గౌరవించబడుతున్నారు.

పూజ్య గురుదేవుల ఉద్దేశప్రకారం దేవసంస్కృతి అనేది – పదార్థం, చైతన్యం, శాస్త్రవిజ్ఞానం, తాత్వికతలతో మిళితమైన 'సాధనా' మార్గం మాత్రమే. ఉదాహరణకు మనమొక విత్తనం వేస్తే అది మొలకెత్తుతుంది. ఈ ప్రక్రియలో నీరు, సూర్యరశ్మి ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. విత్తనం బదులు, బాగా సారవంతమైన నేలలో ఒక రాయిని వేస్తే, మంచినీరు, పుష్కలమైన సూర్యరశ్మి ఉన్నా, దాని నుంచి మొక్క పెరగదు గదా. నిస్సారమైన నేలలో విత్తనం వేసినా, తగినంత నీరు, సూర్యరశ్మి ఉన్నా మొక్క పెరగదు. విత్తనం మొలకెత్తి, పెరగటానికి అనేక అంశాలు అవసరమైనట్లే, మానవ జీవితాన్ని, ఆనందమయమైన దైవిక జీవనంగా మార్చుకోవడానికి అనేక ఆధ్యాత్మిక, విజ్ఞానశాస్త్ర సూత్రాలు, అవసరం అవుతాయి. అట్టి సూత్రాల చక్కని సమన్వయమే దేవసంస్కృతి.

H H H

**నాయకత్వం అధికారాన్ని చెలాయించేదిగాకాక – ప్రజలకు దారి చూపేదిగా ఉండాలి.**

జీవించే కళ

# స్వాధ్యాయం : ఎందుకు ? ఎలా ?

## సదాలోచనలకు హెచ్చు సమయం

సదాలోచనల ప్రాముఖ్యాన్ని మనం గుర్తిస్తాము. అయినా, మనం సదాలోచనలకు కట్టుబడి ఉండలేక పోతాం. మంచి పుస్తకం చదివినప్పుడు, సత్సంగంలో పాల్గొన్నప్పుడు, ప్రవచనం విన్నప్పుడు – ఆ సన్మార్గంలో నడవాలని కోరుకుంటాము. ఆ సంఘటన పూర్తి కాగానే – గతంలో అలవాటయిన మరోరకం ఆలోచనలు మెదడును తిరిగి ఆక్రమిస్తాయి; పాత కార్యక్రమమే తిరిగి కొనసాగుతుంది. ఉత్కృష్టమైన జీవితాన్ని గడపాలనే ఆకాంక్ష ఊహగానే మిగిలిపోతుంది. ఆ ఊహ అమలు జరిగే అవకాశం రానేరాదు.

మన మనస్సులో ఉదాత్త ఆలోచనలకు కొద్దిసేపు మాత్రమే స్థానం లభిస్తుంది. సత్సంగం – స్వాధ్యాయం జరిగే కొద్దిసేపే సదాలోచనలు మెదడులో నిలుస్తాయి. ఆ తర్వాత పాత దురాలోచనలు పెను తుఫానులా వచ్చి సదాలోచనలను తరిమివేస్తాయి. నికృష్ట ఆలోచనలలో తాత్కాలికమైన లాభం, తాత్కాలిక ఆకర్షణ హెచ్చుగా ఉంటాయి. చాలా కాలంగా వస్తూ ఉండడంవల్ల వాటి వ్రేళ్లు లోతుకుపోయి ఉంటాయి. వాటిని పెకలించి, సదాలోచనలను నాటడం అతికష్టమైన పని.

అయిదు – పది నిమిషాలు చదవడం – వినడంవల్ల, ఆలోచించడం – కోరడంవల్ల మనస్సు సంస్కరించబడడం కష్టం. దానిద్వారా సత్కర్మలధార ప్రవహించడం కష్టం. ఆలోచనలకు ఎంత తీవ్రంగా, ఎంత నిష్ఠగా, ఎంత హెచ్చు సమయం మెదడులో ఉండే అవకాశం కలిగితే – వాటి ప్రభావం అంత తీవ్రంగా వాటి ప్రభావం మనస్సుపై ఉంటుంది. కనుక – ఆలోచనలు, ప్రౌఢమైన ఆలోచనలను, ప్రేరణ ఇచ్చే ఆలోచనలను ఉత్కృష్ట స్థాయి ఆలోచనలను ఎక్కువ సేపు మనస్సులో నిలిపి ఉంచడం అత్యవసరం.

అధిక సంఖ్యాకులకే విజయం లభిస్తుంది. ప్రవహిస్తున్న గంగానదిలో కొంచెం మురికి నీరు పడినప్పటికీ, దాని మురికి అంత చేటుచేయదు, మురుగు కాలువలో కొంచెం గంగాజలం వేసినప్పటికీ, ఆ కాలువ పవిత్రం కాదు. అలాగే – మనస్సులో చెడు ఆలోచనలు ఎక్కువసేపు నిలిచి ఉంటే – కొద్దిసేపు కొద్దిమంచి ఆలోచనలకు దానిలో స్థానం ఇవ్వడంవల్ల ఎంత ప్రయోజనం ఉంటుంది? కనుక – మన మనస్సులో ఎక్కువసేపు ఉన్నత భావనలు తిరుగాడే విధంగా మనం మన సమయాన్ని ఎక్కువసేపు గడపడం సముచితం.

## స్వాధ్యాయంద్వారా నరకాన్ని స్వర్గంగా మార్చుతా

ఒక మిత్రుడు సంత్ ఎమర్సన్‌ను ఇలా అడిగాడు – "స్వర్గానికి వెళ్లమని మిమ్మల్ని అడిగితే, మీరు అందుకు ఎలా తయారవుతారు?" ఎమర్సన్ ఇలా జవాబిచ్చారు – "స్వర్గంలో నా సమయం వృధాకాకుండా ఉండేందుకై నా గ్రంథాలన్నింటినీ మూటకడతాను."

ఒక మిత్రుడు లోకమాన్య తిలక్‌ను ఇలా అడిగాడు – "నరకానికి వెళ్లవలసివస్తే, మీరు ఏమి చేస్తారు?" తిలక్ ఇలా చెప్పారు – "స్వాధ్యాయం ద్వారా నరకాన్ని స్వర్గంగా మార్చే ఆలోచనలను ప్రోగుచేయడానికై నా పుస్తకాలన్నింటినీ వెంట తీసుకుని వెళతాను."

ఉత్కృష్టమైన ఆలోచనలను మన మెదడులో హెచ్చుసేపు నిలిపి ఉంచే ఏర్పాటు చేయగలిగితే – కొద్ది రోజులలోనే మన కోరికలూ, అభిలాషలూ, ప్రవృత్తులూ ఆ దిశలో మలచబడతాయి; బాహ్యజీవితంలో సాత్వికమైన మార్పు స్పష్టంగా కానవస్తుంది.

ఆలోచనల శక్తి అపారమైనది. వాటివల్ల మన జీవితం ఎలాగూ మారుతుంది; ప్రపంచచిత్రం కూడ మారవచ్చు.

## మహనీయుల స్థానంలో సద్గ్రంథాలు

ప్రాచీన కాలంలో ప్రతి జీవన రంగంపై ఉత్కృష్ట పరిష్కారాలను సాధు – బ్రాహ్మణ వర్గం ప్రసాదించేది. తమ

**చివరి ఓడరేవు ఏదో తెలియని నావికుని యాత్రకు వాలుగాలి రాదు.**

ఉజ్వల శీలంద్వారా, సంస్కరించబడిన మెదడుద్వారా, పరిపక్వమైన జ్ఞానంద్వారా వారు ప్రజలకు చక్కని మార్గదర్శనం చేసేవారు. తద్వారా చెడుదారిలో వెళ్లాలనే దుష్ట ప్రవృత్తులన్నీ అణిగిపోయేవి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, నేటి బుద్ధివాద యుగానికి, సంఘర్షణమయ యుగానికి అనుగుణములైన పరిష్కారాలను అందించి, జీవితాన్ని ఉన్నతంగా ఎదిగేటట్లు చేసే ఆచరణాత్మకమైన సలహాలను వారు ఇప్పుడే ఇవ్వగలిగేవారు. కానీ, అలాంటి మహనీయులు నేడు ఎక్కడ ఉన్నారు? ఈ ఋషుల భూమిలో ఋషితత్వం లోపించిపోయిందా అనిపిస్తోంది.

## సత్సాహిత్యం సంజీవని ఔషధం

మరో దురదృష్టం ఏమంటే - స్వాధ్యాయానికి పనికివచ్చే సాహిత్యం బహు అరుదుగా లభ్యమవుతోంది. వెలుగునూ, ప్రేరణనూ ఇవ్వగలిగే సాహిత్యాన్ని మనం ఏదో విధంగా వెదుక్కోవాలి. వాటిని చదవడానికై మనం రోజుకు కనీసం ఒక గంట సమయాన్ని ఖచ్చితంగా కేటాయించాలి. చదివిన తర్వాత, ఆ ఆలోచనలపై దీర్ఘంగా ఆలోచన చేయాలి. మననం చేయాలి. నేటి స్వాధ్యాయంలో చదివిన ఆదర్శాలను అందుకోవడానికి ప్రయత్నించాలని మెదడును ఖాళీగా ఉన్నప్పుడు ఆలోచన సాగించాలి. సాధ్యమైన సంస్కరణను ఏదో ఒక రూపంలో వెంటనే ప్రారంభించాలి. మహాపురుషుల జీవిత చరిత్రలను చదవడం, అలాంటి గౌరవాన్ని మనంకూడ పొందాలని ఆలోచిస్తూ ఉండడం - ఇదంతా మనన, చింతనల దృష్టిలో అత్యవసరం.

సత్సాహిత్యం మనకు సంజీవనీ ఔషధంగా పనిచేస్తుంది. నిజమైన మార్గదర్శకుల కొరతను సత్సాహిత్యం పూరిస్తుంది. అయితే - మతంపేరిట సోమరితనాన్నీ, అకర్మణ్యతనూ, నిరాశనూ, దీనత్వాన్నీ, కర్తవ్యంపట్ల ఉపేక్షనూ, స్వార్థపరత్వాన్నీ, సంకుచితత్వాన్నీ నూరిపోసే సత్సంగాలకు ఎంత దూరంగా ఉంటే అంతమంచిది.

స్వాధ్యాయ సత్సంగాల ద్వారా, చింతన మననములద్వారా మన మెదడు ఉన్నత భావాలలో మునిగి ఉండే ఏర్పాటు చేసుకోవాలి. ఈ విధంగా మంచి ఆలోచనలలో లగ్నంకావడంలో ఆనందం అనుభవించగలిగితే - లక్ష్య సాధనలో సగం దూరం వచ్చినట్లే.

## జ్ఞానం ఒక పరుసవేది

'#,²ì*ìy<Í#←¬^Î<sup></sup>ì•O„¬ãÇq°,¬ìqÎ¼Í-అని భగవద్గీత బోధిస్తోంది. అనగా - "ప్రపంచంలో జ్ఞానాన్ని మించినదేదీ లేదు". మామూలు స్థాయి యోగ్యత కలిగి, మామూలు పరిస్థితులలో ఉన్న వ్యక్తి సైతం జ్ఞానంద్వారా అత్యున్నత స్థానాన్ని అందుకోగలుగుతాడు. ఆ విధంగా - జ్ఞానం ఇనుమును బంగారంగా మార్చే పరుసవేది.

ఆ జ్ఞానం విద్యయే. పాఠశాల చదువును అందరూ చదువుతున్నారు. దానివల్ల కొంత బాహ్య అభివృద్ధి జరుగుతుంది; కానీ, ఆంతరికమైన గొప్పతనం పెరగదు. ఆత్మ నిర్మాణానికీ, శీల సంపాదనకూ, సత్ప్రవృత్తులకూ సంబంధించిన భావనలను మేలుకొలిపే సదాలోచనలే నిజమైన జ్ఞానం. జీవితాన్ని సఫలంచేసే సర్వశ్రేష్ఠమైన వస్తువు ఆ జ్ఞానమే.

## భూమండల దానంకన్న మిన్న స్వాధ్యాయం

కనుకనే - స్వాధ్యాయం అత్యావశ్యకమైన ఒక ధార్మిక కర్తవ్యం. "ª•Þ^•¥¼†Ç¶<£ =¶ ã„¬=°^Î–" - అని శాస్త్రం చెపుతోంది. అనగా - స్వాధ్యాయంలో పొరపాటు చేయవద్దు. శతపథబ్రాహ్మణం ఇలా చెపుతోంది - "†Ç¶=#ë– "ŒÊW=¶O „–$šq`Ië#„¬î-ŒÐ^Î^Î.ÕÆÞO [†Çuãrª•ë#ŒÐ [†Çu ƒ•'¶†Ç°O<–ŒKÞÆ†Ç°¼O †Ç°U–Oq^¥¼#,¬ì~¡,¬ì– ª•Þ^•¥¼†Ç°=°n•`Í." అనగా - ధనధాన్యాలతో నిండిన ఈ భూమండలాన్ని అంతనూ దానంచేస్తే వచ్చే పుణ్యానికి మూడురెట్లు పుణ్యం స్వాధ్యాయం చేసేవారికి వస్తుంది. భావనలకు ప్రేరణ ఇచ్చేది స్వాధ్యాయం. ఆ ప్రేరణవల్ల మనిషి ఆలోచనలు, పనులు సన్మార్గం దిశగా సాగుతాయి. ఈ వికాసక్రమం చివరికి అక్షయమైన పుణ్యాన్ని సంపాదించి పెడుతుంది.

**దూరదృష్టితో కూడిన వివేకం మనీషి లక్షణం.**

## స్వాధ్యాయంద్వారా భూసురత్వం

శరీరాన్ని, బట్టలనూ, ఇంటినీ ప్రతిరోజూ శుభ్రపరచవలసి ఉంటుంది. ఎందుకంటే - ప్రతిరోజూ వాటిమీద మురికి పేరుకుంటూ ఉంటుంది. అలాగే - మనస్సుమీద ప్రపంచంలోని దుష్టవాతావరణంలోని మురికి, చెడు ప్రభావం నిరంతరం పడుతూ ఉంటుంది. వాటిని శుభ్రపరచడానికై ప్రతిరోజూ స్వాధ్యాయం, సత్సంగం అనే చీపుళ్లను ఉపయోగించవలసి ఉంటుంది. కనుకనే శాస్త్రకారులు భోజనం, స్నానం, నిద్ర మున్నగు వాటివలెనే స్వాధ్యాయాన్ని నిత్యకర్మగా ప్రకటించారు.

నీరు పల్లమెరుగు - అన్నది ఒక సామెత. అలాగే - మనస్సు యొక్క స్వభావం నీచకర్మలవైపు ఆకర్షించబడడం. నిరోధించకపోతే అది పశు ప్రవృత్తులవైపు పరిగెడుతుంది. నీటిని పైకి తీసుకురావాలంటే త్రాడు, బకెట్టు, పంపువంటివి కావాలి. అలాగే - మనసు పైకి తీసుకువెళ్లే సాధనం.

మనిషిలోని మానసిక ప్రవృత్తులను పైకి తీసుకువెళ్ళేది స్వాధ్యాయం. అతనిని మహాపురుషుల, భూసురుల శ్రేణిలో చేర్చే పంపు స్వాధ్యాయం. స్వాధ్యాయంద్వారా అనేక దుర్గుణాలనూ, చెడు భావాలనూ, హానులను తెలుసుకోగలుగుతాము. ఆత్మపరీక్షద్వారా వాటిని వెదకి, ప్రయత్న పూర్వకంగా వాటిని వదులుకోగలుగుతాము. ఆత్మ పరిశోధనకూ, ఆత్మ నిర్మాణానికీ మహత్తర సాధనం స్వాధ్యాయం.

## స్వాధ్యాయంద్వారా పరమేశ్వర ప్రాప్తి

స్వాధ్యాయంవల్ల పరమాత్మను పొందగలుగుతాము. ‘ª•Ð̂•¥¼Ç̦ÐÐ†³¶Q®Ð←˥˥˩,,¬Œ¼,,¬¡=¶ŒaãˌłŒ×Ĩ- అని వేదవ్యాసమహర్షి బోధించారు. అనగా - స్వాధ్యాయంతో కూడిన సాధనవల్ల పరమాత్మ సాక్షాత్కారం జరుగుతుంది. మన వ్యక్తిగత జీవితంలో, సామాజిక జీవితంలో ప్రవేశించిన అనేక దుష్ప్రవృత్తులవల్ల కలిగే హానిని గుర్తించి, వాటిని వదులుకోవడానికి ప్రేరణ ఇచ్చేది స్వాధ్యాయం. సద్భావనల, సత్ప్రవృత్తుల వికాసానికి ఉత్సాహాన్ని జనింపజేసేది స్వాధ్యాయం.

## గాంధీజీని మార్చిన రామాయణం

మహాత్మా గాంధీని ఒక వ్యక్తి ఇలా అడిగాడు - "రామాయణం, కల్పితమా, నిజమా?" గాంధీజీ ఇలా జవాబిచ్చారు - "రామాయణ రచన జరిగిన సమయంలో నేను లేను. కనుక - రామాయణం కల్పితమో, నిజమో నేనెలా చెప్పగలను? అయితే ఒక్క విషయం మాత్రం చెప్పగలను - రామాయణాన్ని చదవడం వల్ల నేను మంచివాణ్ణి అయ్యాను. ఈ పద్ధతిని నీవుకూడా అనుసరించవచ్చు."

చదవడం స్వాధ్యాయం కాదు. మన జీవిత సమస్యలపై, ఆంతరిక సంక్షోభాలపై వెలుగును వెదజల్లే, మానవత్వాన్ని మహోజ్వలం చేసే సత్ప్రవృత్తులను అలవరచుకునేందుకు ప్రేరణ ఇచ్చేది స్వాధ్యాయం, స్వార్థరహితుడూ, ఆత్మీయుడూ అయిన నిజమైన స్నేహితుడు దొరకడం మంచిదే. కానీ, మనలో పలువురికి ఆ ప్రయత్నంలో నిరాశయే ఎదురయింది. అయితే - మంచి పుస్తకాలు సహజంగానే మనకు మంచి మిత్రములు అవుతాయి. మంచి పుస్తకాలు మనకు సరైన దారి చూపుతాయి; జీవన పథంలో ముందుకు వెళ్లడంలో మనకుతోడుగా ఉంటాయి.

మహాత్మాగాంధీ ఇలా అన్నారు - "మంచి పుస్తకాలు వెంట ఉండడంవల్ల మనల్ని మంచి మిత్రుల కొరత ఇబ్బందిపెట్టదు. ఎందుకంటే - నేను ఎన్ని పుస్తకాలు చదివితే అంతగా అవి సాయపడే మిత్రులని నాకు అర్థమయింది.'

గుర్తుంచుకోండి. పుస్తకాలు మేలుకున్న దేవతలు. అధ్యయనం, మననం, చింతనం చేయడంద్వారా వాటిని పూజిస్తే - వెనువెంటనే వరాలను పొందవచ్చు. మనం నియమబద్ధంగా సద్గ్రంథాలను అధ్యయనం చేయాలి. ఉత్తమ గ్రంథాల స్వాధ్యాయాన్ని జీవితంలో అవశ్యకర్తవ్యంగా అమలుజరపాలి.

H H H

**మనీషులు అకర్మణ్యతకు ఫలితం సమాజానికి గడ్డు కాలం.**

## స్వామి రామతీర్థ జయంతి వ్యాసం

# అనుష్ఠాన వేదాంత ప్రబోధకుడు ఆయన

తన ఎదుట కూర్చున్న శ్రోతలకు ఒక సన్యాసి ఒక కథ చెప్పడం మొదలుపెట్టాడు.

'ప్రాచీన కాలంలో గుర్రం పెంపుడు జంతువు కానప్పటి సంగతి. మనిషి స్వారీ చేయడానికి గుర్రాన్ని ఉపయోగించేవాడు కాదప్పుడు. అది స్వేచ్ఛగా, తన ఇష్టప్రకారం తిరుగుతుండేది. ఒకసారి గుర్రం, చిరుతపులి మధ్య యుద్ధం జరిగింది. చిరుతపులి బలమైంది కావడంతో, తన గోళ్ళతో గుర్రాన్ని బాగా గాయపరచింది. ఓడిపోయిన బాధతో గుర్రం మనిషి దగ్గరకు వెళ్ళి అతడితో 'చిరుతపులిని ఓడించడానికి నువ్వు నాకు సహాయం చేయాలి' అని కోరింది. గుర్రం కోరికను మనిషి ఒప్పుకున్నాడు. గుర్రంతో 'చిరుతపులి ఉన్న చోటుకు నన్ను తీసుకుపో' అన్నాడు. గుర్రం మనిషిని తన వీపుమీద ఎక్కించుకుంది. ఇద్దరూ అడవి వైపు సాగిపోయారు. అడవిలో చిరుతపులిని మనిషి ఓడించడమే గాక దాన్ని చాలాదూరం పరుగెత్తి పోయేటట్లు చేశాడు. గుర్రానికి చాలా ఆనందం కలిగింది. మనిషికి తన కృతజ్ఞతలు తెలియజేసింది. తర్వాత మనిషితో 'పని అయిపోయింది కాబట్టి ఇక నా వీపుమీదనుండి దిగు' అన్నది. అయితే మనిషి మాత్రం దాని మీదనుండి దిగలేదు. మనిషికి బానిస కావడం తప్ప గుర్రానికి మరో గత్యంతరం లేకుండా పోయింది. చూడండి గుర్రం తన శత్రువుపైన విజయమైతే సాధించింది కానీ తన స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకుంది.

కథ చెప్పిన ఆ సన్యాసి పేరు స్వామి రామతీర్థ. ఈ కష్టమైన విషయాన్ని కూడా, సులభ పద్ధతిలో అర్థమయ్యేటట్లు చెప్పడం ఆయన ప్రత్యేకత. ప్రారంభంలో చెప్పిన కథా సారాంశం ఏమిటంటే – చిరుతపులి, గుర్రం రెండూ అడవిలో నివసించే జంతువులే. అయితే ఆ రెండింటికి మధ్య జరిగిన యుద్ధం వలన, అవి రెండూ మనిషికి బానిసలయ్యాయి. ఇదే విధంగా ఏ దేశంలోని ప్రజలైనా వారిలో వారు కొట్లాడుకుంటూ ఉంటే, బయటి శత్రువు దేశంలోకి చొరబడి, ఈ దేశానికి యజమాని అవుతాడు.

### 'నేనే భారతాన్ని!'

తన దేశం అభివృద్ధి సాధించాలని స్వామి రామతీర్థ కోరుకునేవాడు. ఆయన అనేవారు 'భారతదేశమంటే ఏమిటి?' నేనే భారతాన్ని. నా శరీరం దాని భూమి. నారెండు కాళ్ళు, ఒకటి మలబారు అయితే మరొకటి చోళమండలం. నాపాదాలు కన్యాకుమారి. నా తల హిమాలయాలు. గంగ, బ్రహ్మపుత్ర వంటి నదులు నా వెంట్రుకలు. రాజస్థాన్, గుజరాత్‌లు నా హృదయం. తూర్పు, పశ్చిమ భూభాగాలు నాభుజాలు.' దేశంలోని ప్రతి వ్యక్తి దేశభక్తుడు కావాలని, అతడి జీవితం దేశం కోసం ఉపయోగపడాలని, అతడు తన దేశ గౌరవం పెంపొందించడానికి అవిశ్రాంతంగా పనిచేయాలని స్వామి రామతీర్థ కోరుకునేవాడు. స్వామీజీ ఈ పనికోసమే జీవించాడు.

### తీర్థ రాముడు

స్వామి రామతీర్థ పూర్తిపేరు గోస్వామి తీర్థరాముడు. ఆయన సంత్ తులసీదాస్ వంశానికి చెందినవాడు. స్వామి రామతీర్థ తండ్రి హీరానంద్ పంజాబు ప్రాంతంలోని మురలీవాలా గ్రామంలో నివసించేవాడు. 1873వ సంవత్సరం అక్టోబర్ 22న దీపావళి పండుగరోజు స్వామి రామతీర్థ జన్మించాడు.

### పదేళ్ళ వయస్సులో పెళ్ళి

తీర్థరాముడికి రెండేళ్ళ వయస్సు రాగానే, అతని తండ్రి ఉపనయనం చేయించాడు. పదేళ్ళ వయస్సు రాగానే అతనికి వివాహం అయింది.

### విద్యార్థిదశ

అయిదు సంవత్సరాల వయస్సురాగానే తీర్థరాముడు పాఠశాలకు పోవడం మొదలుపెట్టాడు. అయిదవ తరగతి చదువుతున్నప్పుడే, పార్శీ గ్రంథాలైన 'గులిస్థా', 'బోస్తా' అనేక ఉర్దూ కవితలను కంఠస్థం చేశాడు. ఖాళీ సమయంలో గుడికి వెళ్ళి మంత్రాలను మనస్సుపెట్టి వినేవాడు. తర్వాత ఆ మంత్రాలను

**సామర్థ్యంతో, కౌశల్యంతో విజయాన్ని సాధించేవాడు ప్రతిభావంతుడు.**

తన స్నేహితులకు వినిపించేవాడు. పది సంవత్సరాల వయస్సు వచ్చేనాటికి తన ప్రాథమిక విద్యను పూర్తిచేశాడు. తర్వాత పైచదువుకోసం అతడు గుజరన్ వాలాకు వెళ్ళాడు.

## కళాశాల విద్యార్థి

పధ్నాలుగేళ్ళ వయస్సు నాటికే పంజాబు విశ్వవిద్యాలయంలో జరిగిన మెట్రిక్ పరీక్షలో ప్రథమస్థానం పొందాడు. నగర పరిషత్తు అతనికి విద్యార్థి వేతనం అందించింది.

తండ్రి కోరికను కాదని కళాశాల చదువుకోసం అతడు లాహోర్ వెళ్ళాడు. జ్ఞానసముపార్జనలో మునిగిపోయాడు. తండ్రి అతడికెలాంటి ధన సహాయమూ చేయలేదు. తీర్థరాముడికి విద్యార్థి వేతనం ద్వారా లభించే డబ్బుతోనే గడపాల్సిన పరిస్థితి. మొదటి సంవత్సరం ఎలాగోలా గడిచింది. రెండవ సంవత్సరమే కొండ విరిగి మీద పడింది. రాత్రి అంతా చదువుతూనే ఉండేవాడు. అనేకసార్లు రోగాల పాలయ్యాడు. అలాంటి సమయంలో కూడా ఒంటరిగా తన సమయాన్నంతా చదువుకోవడంలోనే గడిపేవాడు. ఇంటర్ మీడియట్ పరీక్షలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణుడయ్యాడు. ఆ పరీక్షలో పార్శీకి బదులు సంస్కృతాన్ని తీసుకున్నాడు. అతడికి ప్రభుత్వ విద్యార్థి వేతనం లభించింది.

## కష్టాల పరంపర

అప్పుడు తీర్థరాముడికి ఆత్మవిశ్వాసం పెరిగింది. గురువు, దేవుడిపట్ల అతడికి శ్రద్ధ పెరిగింది. అతడి తండ్రి తన కోడలిని తీర్థరాముడి వద్దకు పంపించేశాడు. ఇల్లు - ఇల్లాలు, శుల్కం, పుస్తకాలు మొదలైన ఖర్చులన్నీ తనకు లభించే కొద్దిపాటి విద్యార్థి వేతనం నుండే భరించాలి. అయినా తీర్థరాముడు కుంగిపోలేదు. శాంతంతో, సంతృప్తితో ఉన్నాడు.

కేవలం జ్ఞానం పొందాలనే కోరికే తప్ప, ఇతర కోరికలపట్ల ఉదాసీనంగా ఉండేవాడు. అతడు నిరాడంబర జీవితం గడిపేవాడు. అతడు చేతితో నేసిన వస్త్రాన్ని ధరించేవాడు. తలపై పగడీ, కుర్తా, పైజామా ధరించేవాడు.

తీర్థరాముడు చూడటానికి చాలా అందంగా ఉండేవాడు. అతడి నల్లని కళ్ళలో కరుణ పొంగి పొరలేది. అద్దాల వెనుకనుండి కళ్ళు మెరిసేవి. అతడు నోరు తెరిస్తే చాలు అతడికున్న జ్ఞానం తెలిసిపోయేది. కొసదేరిన ముక్కు, బలమైన దవడలు అతని దృఢ సంకల్ప శక్తిని ప్రకటించేవి. చామనఛాయతో ఉండే శరీరమతనిది.

## దేవుడిపై భరోసా

తీర్థరాముడికి అనేక కష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. బి.ఎ.పరీక్షలో విశ్వవిద్యాలయంలో అందరికన్నా ఎక్కువ మార్కులు వచ్చాయి. అయితే ఆంగ్లభాషలో మూడు మార్కులు తక్కువ రావడంతో అనుత్తీర్ణుడుగా ప్రకటించబడ్డాడు. దానివల్ల అతనికివచ్చే విద్యార్థివేతనం ఆగిపోయింది. సంవత్సరమంతా ఎలాగడపాలనే సమస్య ఎదురైంది. ఆయన భగవంతుడిని "ఓ పరమేశ్వరా! నువ్వే నా తల్లి, తండ్రి, ఆత్మీయుడవు, స్నేహితుడవు, జ్ఞానానికి ఆకారానివి నువ్వే, నువ్వే అన్నీ' అని ప్రార్థిస్తూ నిద్రలోకి జారుకున్నాడు. మరుసటి రోజు కళాశాలకు వెళ్లినపుడు ఒక ఆశ్చర్యకరమైన సంఘటన జరిగింది. కళాశాల బయట ఝుండూమాల్ అనే వ్యక్తి మిఠాయి అమ్ముతుండేవాడు. ఆయన ప్రతిరోజూ భోజనానికి రమ్మని తీర్థరాముడిని పిలిచేవాడు. ఝుండూమల్ తీర్థరాముడికి అవసరమైన సహకారాన్నంతా అందించాడు. ఆయన ద్వారా తీర్థరాముడికి అన్నవస్త్రాలు, ఉండడానికి, చదువుకోవడానికి ఏర్పాట్లు జరిగాయి. ఒక అజ్ఞాత వ్యక్తి ప్రిన్సిపాల్ ద్వారా ధనాన్ని పంపడం కూడా మొదలుపెట్టాడు. ప్రిన్సిపాల్ స్వయంగా పరీక్షాశుల్కం కట్టడానికి ముప్పైరూపాయలు ఇచ్చాడు.

## చీకటి తొలగింది - వెలుతురు వచ్చింది

రెండవసారి బి.ఏ. పరీక్షలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. విశ్వవిద్యాలయానికంతటికీ ప్రథముడిగా వచ్చాడు. ఆయనకు రెండు విద్యార్థి వేతనాలు, స్వర్ణపతకం, శాలువా బహూకరించారు. అప్పటికి ఆయన వయస్సు పంతొమ్మిది సంవత్సరాలు. లాహోర్‌లోని ప్రభుత్వ కళాశాలలో చేరాడు. చదువుతోబాటు ఉపన్యాసకుడిగా కూడా వ్యవహరించేవాడు.

తన శరీరం బలహీనంగా ఉండటం అతడిని బాధపెట్టింది. అరుబయట తిరగడం, వ్యాయామం చేయడంలోగల ప్రయోజనాన్ని అతడు గుర్తించాడు. పోషకాహారం,

**వర్తమానాన్ని ఉపేక్షించే వ్యక్తి తన సర్వస్వాన్నీ కోల్పోతాడు.**

సరైనవ్యాయామం ద్వారా తన శరీరాన్ని బలంగా రూపొందించాలని భావించాడు. దానివలన శరీరం బలిష్టమైంది. ఒక్కొక్కరోజు అతడు ముప్పైమైళ్ళు నడిచేవాడు. అయినా అలసిపోయేవాడు కాదు.

తీర్థరాముడు యం.ఎ.పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. అప్పటికతని వయస్సు 21 సంవత్సరాలు.

## సేవకోసమే జీవితం

బి.ఎ., యఫ్.ఎ. విద్యార్థులకు చదువు చెప్పడం ప్రారంభించాడు. లాహోర్‌లోని సనాతన ధర్మ శిక్షా సమితికి కార్యదర్శిగా కొన్నాళ్ళు పనిచేశాడు.

ఆ తర్వాత సియోల్‌కోట్‌లోని అమెరికన్ మిషన్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. అక్కడ అతనికి ఎనభై రూపాయల జీతం లభించేది. పేద విద్యార్థులపట్ల అతనికి అమిత సానుభూతి ఉండేది. వారివద్ద డబ్బు తీసుకోకపోవడమే గాక, వారి చదువుకోసం తన డబ్బుకూడా ఖర్చుపెట్టేవాడు.

అతడు మరో కళాశాలలో పనిచేస్తూ అక్కడ లభించే ధనాన్ని కూడా ఇతరుల కోసం ఖర్చుచేసేవాడు. సనాతన ధర్మ సభలో ఉపన్యాసాలిచ్చేవాడు.

తీర్థరాముడికి భగవద్గీత అంటే చాలా ఇష్టం. భగవద్గీత చదువుతున్నప్పుడు శ్రీకృష్ణభగవానుడు ఎదుట నిలబడి ఉన్నట్లుగా అనుభూతి పొందేవాడు. రావీ నది తీరంలో ఉదయాన్నే నడిచేవాడు. అక్కడే ప్రార్థన జేస్తూ ప్రపంచాన్ని మరిచిపోయేవాడు. అతడు భక్తి గురించి, కృష్ణుడి గురించి చెప్పేటపుడు కళ్ళలో నీళ్ళు నిండేవి.

## ప్రపంచంతో సంబంధంలేదు

ఒకసారి ద్వారకా పీఠాధిపతి అయిన శంకరాచార్య శ్రీ రాజరాజేశ్వర తీర్థ లాహోర్‌కు వచ్చారు. ఆయన వేదాల్లో, ఉపనిషత్తుల్లో మంచి పాండిత్యం గలవాడు. ఆయన ఉపన్యాసాలు విని తీర్థరాముడు చాలా ప్రభావితుడైనాడు. స్వామివివేకానంద ఉపన్యాసాల ప్రభావం కూడా ఆయనపై ఎక్కువగా ఉంది. ఆయన ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలను లోతుగా అధ్యయనం చేశాడు. ఏకాంతంగా తన సమయాన్నంతా గడపాలనే తీవ్రమైన కోరిక కలగడంతో, వేసవి కాలమంతా హరిద్వార్, హృషీకేశ్‌లలో గడిపాడు. అక్కడ గంగ ఒడ్డున ఒక చిన్న కుటీరంలో ఉంటూ తన మొత్తం సమయాన్ని, ధ్యానం, అధ్యయనంలో గడిపాడు. అతని మనస్సులో 'నేనెవరిని', నేను మూడున్నర చేతుల శరీరాన్నా? ప్రపంచం అంటే ఏమిటి? ఆత్మ ఎలాంటి వస్తువు? దాని శక్తి ఎంతటిది? లాంటి విషయాలను ఎంతగా ఆలోచించాడో, అంతగా ఆనందాన్ని అనుభూతిని పొందాడు. ఆయనకొక అద్భుతానందం అనుభవంలోకి వచ్చింది. 1897 అక్టోబర్ 25న దీపావళి రోజున తన తండ్రికి లేఖ వ్రాస్తూ, ప్రపంచంలోని బంధాలన్నింటినీ తెంచుకుంటున్నాని తెలిపాడు. అప్పటికి తీర్థరాముడి వయస్సు కేవలం ఇరవైనాలుగు సంవత్సరాలు మాత్రమే.

తీర్థరాముడు జైమిని, కపిలుడు, కణాదుడు, గౌతముడు, వ్యాసుడు, శంకరాచార్య, పతంజలి మొదలైన అనేకమంది ఋషుల గ్రంథాలను లోతుగా అధ్యయనం చేశాడు. స్వయంగా కవి కూడా కావడంతో సాహిత్యంపట్ల అభిరుచి ఉండేది. వైజ్ఞానిక దృష్టి కోణంతో గ్రంథాలను పరిశీలించేవాడు. ఆ విషయంలో ఆయన దృష్టికోణం –

'శ్రేష్ఠ పురుషులు వ్రాసినదంతా నిజమే అని అనుకోవాల్సిన అవసరం లేదు. అదేవిధంగా ఏ గ్రంథంలోనైనా సత్యంగురించి వ్రాయబడినంత మాత్రాన, దాన్ని వ్రాసిన వ్యక్తి సత్యవంతుడు అనుకోవడానికి వీల్లేదు. ఎక్కడ మంచి కన్పించినా దాన్ని స్వీకరించాలి.

## సాక్షాత్కారం

ఎప్పుడు అవకాశం దొరికితే అప్పుడు తీర్థరాముడు హిమాలయాలకు వెళ్ళేవాడు. అక్కడ ఉపనిషత్తులను చదవటం, నేర్చుకోవటంలో సమయాన్ని గడిపేవాడు. రాత్రిపగలు, వర్షం అనే తేడా లేకుండా గంగానది ఒడ్డున తపస్సు చేస్తూండేవాడు. మంచుతో కప్పబడిన హిమాలయ గుహలలో ఉంటుండేవాడు. గంగోత్రి, యమునోత్రి వద్దగల లోయలను, పర్వతాలను ఎక్కిదిగాడు. చివరికి 1898లో ఒక శుభసందర్భంలో హృషీకేష్‌కు

**నిలువ ఉన్న నీరు, కడుపులో నిలచిపోయిన అన్నం, వినియోగపడని ప్రతిభ ముగిగిపోతాయి.**

దగ్గరలోని బ్రహ్మపురిలో ఆత్మ సాక్షాత్కారం అయింది. తన ప్రశ్నలన్నింటికి జవాబు దొరికింది. అతడు 'సర్వజ్ఞుడు' అయ్యాడు. అతడి చుట్టూ ఒక వెలుగు ఏర్పడింది. అతని శరీరం నుండి ఉజ్వలమైన వెలుతురు కిరణాలు వెలువడుతున్నాయి.

అప్పటి నుండి ఆయన ఉపన్యాసాల్లో కొత్త స్ఫూర్తి ఉండేది. అందులో ఒక విశేష ముండేది. గంటలతరబడి మౌనంగా ఉండి, అకస్మాత్తుగా అగ్నిశిఖలలాగా ఆయన కంఠం నాలుకలు సాచేది. ఏదో అజ్ఞాత శక్తి ఆయన కంఠంలో నవచైతన్యాన్ని, సరికొత్త వెలుగును నింపింది. అన్ని ధర్మాలకు చెందిన ప్రజలు ఆయన ఉపన్యాసాలను ఉత్సాహంతో వినేవారు.

సక్కర్, కరాచీ, కాశ్మీర్, అమర్‌నాథ్ మొదలైన స్థలాలన్నీ తిరిగాడాయన. అతడు ఎక్కడికి వెళ్ళినా, స్వాగతం లభించేది. కొంతకాలానికి వ్యాధిగ్రస్తుడైనాడు. శరీరం బలహీనమైంది. శక్తివంతమైన ఆత్మను భరించడం బలహీనమైన శరీరానికి సాధ్యం కాలేదు.

తాను భావసమాధిలో ఉన్నప్పుడు తన జ్ఞాపకానికి వచ్చిన ఆలోచనలను అక్షరరూపంలో పెట్టాలనే కోరిక కలిగింది. 'అలిఫ్' అనే పేరుతో ఒక ఉర్దూ పత్రికను ప్రారంభించాడు. దానికోసం కళాశాలలో ఉద్యోగాన్ని వదిలివేశాడు. కొత్త పత్రిక కోసం కొత్తకొత్త విషయాలు వ్రాయడంలో సంతోషాన్ని పొందేవాడు.

## నిష్కాముడివి కావాలి

'మనము వాసనలను (కోరికలను) అదుపులో ఉంచుకుంటే, వాటి నుండి విముక్తి పొందుతాము. దానివల్ల మనం కోరుకున్న దాన్ని పొందగలం. మనం వాటివెంట పరుగులు తీయనవసరం లేదు' – అని తీర్థరాముడు ఎప్పుడూ అంటుండేవాడు. స్వయంగా ఆయన జీవితంలోని అనేక సంఘటనలు దీన్ని నిజమని నిరూపించాయికూడా.

ఒక రోజు రాత్రి అకస్మాత్తుగా ఉత్తరకాశీవైపు బయల్దేరాడు. చిమ్మచీకటిగా ఉండడమే కాక వర్షం కూడా పడుతోంది. బురుద, హోరుగాలి, అడవి, నీటిప్రవాహాలు, కొండలు మొదలైన వాటిని ఏ మాత్రం లక్ష్యపెట్టకుండా, బిగ్గరగా 'ఓం' అని ఉచ్చరిస్తూ ముందుకు వెళ్తున్నాడు. కొంత సమయం తర్వాత తీర్థరాముడు తిరిగి వెనక్కు వచ్చాడు. ఈ సంఘటనతో ఆయన భార్య కంగారుపడింది. ఇంటికి తిరిగి పోవాలనే తన కోరికను బయటపెట్టింది. తన చిన్న కొడుకు బ్రహ్మానంద్‌ను తోడిచ్చి ఆమెను ఇంటికి తిప్పి పంపాడు.

## దేవతాత్మ హిమాలయాల నీడన

ఆరుమాసాలపాటు హిమాలయాలలో తపస్సు చేస్తూ గడిపాడు. 1901లో సన్యాసిగా మారాలని సంకల్పించాడు. ఒకరోజున తాను ధరించిన జంధ్యాన్ని తీసి గంగానదిలో వదిలివేశాడు. తీర్థరాముడు ఇప్పుడు స్వామి రామతీర్థ అయ్యాడు.

తన అనుచరుడైన స్వామి నారాయణ్ తోడురాగా హిమాలయాలకేసి బయల్దేరాడు. వశిష్ట గుహ, వ్యాసాశ్రమం, త్రిగుణి నారాయణ్, బద్రీనాథ్, కేదారనాథ్‌లలో తపస్సు చేశాడు. సుమేరు పర్వతాన్ని ఎక్కడానికి ముందు మథురను చేరాడు. స్వామి రామతీర్థ తేజస్సును చూసిన టెహ్రీరాజు ఎంతో ప్రభావితుడై, జపాన్‌లో జరుగబోవు విశ్వధర్మ పరిషత్‌లో పాల్గొనవలసిందిగా ప్రార్థించాడు. ఆ పర్యటనకయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని చెప్పాడు.

## జపాన్ అమెరికాలలో

స్వామి నారాయణ్‌తోపాటు స్వామి రామతీర్థ జపాన్‌లోని యకోహామా నగరానికి వెళ్ళాడు. అక్కడికి వెళ్ళిన తర్వాతగాని, అక్కడ ఎలాంటి ధర్మపరిషత్ జరగడంలేదని తెలియలేదు. దాంతో వాళ్ళిద్దరూ టోకియో మొదలైన స్థలాలకు వెళ్ళారు. ఆయా స్థలాలన్నింటా ఆయన ఉపన్యసించారు. జపాన్ విద్యార్థులు, పండితుల ఎదుట కూడా ఉపన్యసించారు. అక్కడి ప్రజలంతా ఆయన ఉపన్యాసాలవల్ల ఎంతో ప్రభావితమయ్యారు. పూరణ్ సింహుడనే ఒక వ్యక్తి సన్యాస దీక్ష తీసుకొని, ఆయన శిష్యుడవడమేగాక, తన గురువు ఉపదేశాలను జపాన్‌లో ప్రచారం చేయడంకోసం పత్రికను కూడా ప్రారంభించాడు.

జపాన్‌నుండి ఆయన అమెరికా వెళ్ళారు. స్వామి నారాయణ్‌ను బ్రహ్మదేశం, శ్రీలంక, ఆఫ్రికా, యూరప్ తదితర

**సంపద ఒక వ్యక్తిది కాదు – సమాజానిది. దానిని కలసిపంచుకుని వినియోగించాలి.**

దేశాల్లో భారతీయ ధర్మాన్ని ప్రచారం చేయడం కోసం పంపాడు.

స్వామి రామతీర్థ రెండు సంవత్సరాలపాటు అమెరికాలో పర్యటించారు. అమెరికాలోని అనేక నగరాలు ఆయన ప్రేరణదాయక ఉపదేశాలతో ఉర్రూతలూగాయి. అంతకు ముందు అమెరికా ప్రజలు స్వామి వివేకానంద వాణిని ప్రత్యక్షంగా విని ఉన్నారు. స్వామిరామతీర్థ వ్యక్తిత్వం కూడా వారిని అంతగా ప్రభావితం చేసింది. ఏసుక్రీస్తే ఆయన రూపంలో అవతరించాడని అమెరికాలోని సమాచార పత్రికలు వ్రాశాయి. కొందరైతే ఒక సన్యాసాశ్రమాన్ని స్థాపించి స్వామి రామతీర్థ ఉపన్యాసాల పుస్తకాలను ప్రచురించారు. కొన్ని రోజుల తర్వాత ఆపుస్తకాలే 'ఇన్ ఊడ్స్ ఆఫ్ గాడ్ రియలైజేషన్' అనే శీర్షికతో ప్రచురించబడ్డాయి.

మొదట నాస్తికులుగా ఉన్నవాళ్ళు కూడా స్వామీజీని చూసిన తర్వాత ఆస్తికులుగా మారారు. కొందరైతే సన్యాసదీక్ష స్వీకరించారు. స్వామిరామతీర్థ చైతన్యమూర్తి. ఆయనతో సహవాసం చేసినవారంతా దివ్యానుభూతి పొందేవారు. అమెరికా ప్రజలకు భారతీయ ధర్మాన్ని తెలియజెప్పి, భారతీయ విద్యార్థులపట్ల ఆత్మీయత పెంపొందింపజేసే లక్ష్యాన్ని స్వీకరించారాయన. కులమత, సంప్రదాయ బేధాలన్నీ మరచిపోయి భారతీయులు అమెరికా ప్రజలలాగా సాహసవంతులుగా, స్వాతంత్ర్య ప్రేమికులుగా తయారుకావాలని ఆయన కోరిక. ఈ విషయాలన్నిటితోబాటు మరొక విషయానికి ఆయన అధిక ప్రాధాన్యతనిచ్చేవారు. ఆ విషయం - ప్రపంచంలోని వేర్వేరు దేశాల్లో నివసించే మానవజాతి అంతా ఒక్కటే. వారి ఆత్మ ఒక్కటే. మొత్తం ప్రపంచమంతా ఒకటే. ఆలోచనలో ఆయన ప్రపంచమంతా పర్యటించారు.

అమెరికా నుండి స్వదేశానికి తిరిగివచ్చేటపుడు ఆయన ఇరాన్‌లో ఆగారు. అక్కడి మసీదులో పారశీభాషలో ఉపన్యాసమిచ్చాడు. ఆ ఉపన్యాసంతో ఇరాన్ దేశీయుల హృదయాలను దోచుకున్నాడు. రెండున్నర సంవత్సరాలపాటు విదేశాలలో పర్యటించిన తర్వాత ఆయన భారతదేశానికి తిరిగి వచ్చాడు. క్రైస్తవులు, సిక్కులు, ముస్లింలు, ఆర్యసమాజీయులు, బ్రహ్మసమాజీయులు స్వామీజీకి సన్మానం చేశారు.

## ఉత్తిష్ఠత, జాగ్రత

'భారతదేశాన్ని స్వతంత్రం చేయాలి. కేవలం ఆత్మ బలిదానం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం లభిస్తుంది. రాబోయే పది సంవత్సరాల్లో అసంఖ్యాకంగా రాముళ్ళు పుడుతారు. బలహీనత, అజ్ఞానాలను పారద్రోలుతారు. అప్పటి నుండి ఈ భూమి మీద నవచైతన్యం నిండుతుంది.'

'వ్యక్తి ధర్మంకన్నా మాతృభూమి సేవాధర్మం శ్రేష్ఠమైంది. దేశం ముందర కులం, పంథా మొదలైన విషయాలకు తక్కువ స్థానముంటుంది. ఒక జపాన్ యువకుడు తల్లికి సేవచేయాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో ఎంతో శ్రేష్ఠమని భావించే సేనలో చేరాల్సి ఉన్నా, దాన్ని వదిలేశాడు. ఇది తెలిసిన అతని తల్లి ఆత్మహత్య చేసుకుంది. తన ఆత్మహత్య ద్వారా 'మాతృభక్తి, వ్యక్తి నిష్ఠ కన్నా దేశభక్తి సర్వశ్రేష్ఠమైందనే' పాఠాన్ని అతడికి నేర్పిందా తల్లి.'

## తూర్పుదిక్కున సూర్యోదయం

'మనదేశ చరిత్రలోని క్లిష్టమైన కాలఖండంలో ఉన్నపుడు మనకు జన్మనిచ్చి దేశానికి సేవచేసే బంగారు అవకాశాన్ని కలుగజేసినందుకు మనం భగవంతుడికి కృతజ్ఞులమై ఉండాలి. ఎన్నో శతాబ్దాలుగా భారతదేశం నిద్రలో ఉంది. ఇప్పటికి కూడా ఆ నిద్ర పూర్తికాలేదు. అయితే ఎవరైతే నిద్రపోతారో వారు అలసట తీరి తాజాతనంతో లేస్తారు కూడా. భారతదేశంలో వెలుగు ఉన్నప్పుడు అమెరికా అంధకారంలో మునిగిఉంది. అమెరికా అనే దేశం ప్రపంచంలో ఒకటి ఉందనే విషయం కూడా అప్పటికి ఎవరికీ తెలియదు. ఇప్పుడు అక్కడ వెలుగులు ఉన్నాయి. అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి మనం ఆశ్చర్యపోతున్నాము. అయితే ఇప్పుడు సూర్యుడు తూర్పు దిశవైపు కదులుతున్నాడు. జపాన్ తన నిద్ర నుండి మేల్కొన్నది. త్వరలోనే భారతదేశంలో కూడా వెలుతురు వ్యాపిస్తుంది. భారతదేశం తప్పకుండా జాగృతమవుతుంది. ఇది ఒక నైసర్గిక నియమం. 20వ శతాబ్దపు మధ్యకాలానికి భారతదేశం తన అలసత్వాన్ని వదలిపెట్టి, తన పూర్తి శక్తితో లేచి నిలబడి, సంపదతో, గౌరవంతో కొనసాగుతుంది.

ఆ విధంగా భారతదేశ ఉజ్వల భవిష్యత్తును 58

**ఉదాత్త లక్ష్యంకోసం చేసే పనియే పరమార్థం.**

సంవత్సరాలకు పూర్వమే తన దివ్యచక్షువులతో స్వామి రామతీర్థ చూశాడు.

## ప్రపంచమే నా ఇల్లు

'రాజులారా, రాజపుత్రులారా, పురోహితులారా! సమీప భవిష్యత్తులో ఎలాంటి మార్పు రాబోతోందో ఊహించగలరా? నేను చెప్పేది వింటే మీకు ఆశ్చర్యం కల్గుతుంది. అయితే నేను దాన్ని స్పష్టంగా చూస్తున్నాను. భారతదేశం, చైనా, ఇంగ్లాండు, అమెరికాల మధ్య మానవ నిర్మితమైన అడ్డుగోడలు కూలిపోయి, నవ సమాజం ఏర్పడుతుంది. అందులో సాధువులు, చక్రవర్తులు, పదదళితులు ముక్తి కోసమే ప్రయత్నాలు చేస్తారు. సన్యాసులు బద్ధకంతో జీవితం గడపకుండా, కఠిన పరిశ్రమ చేస్తారు. మానవ నిర్మితమైన భేదభావాలన్నీ తొలగిపోతాయి. ప్రపంచమే నా ఇల్లు, అందులో నివసించే స్త్రీ పురుషులంతా నా అక్కా తమ్ముళ్ళు. వాళ్ళందరిపై ప్రేమకల్గి ఉండటం నాకర్తవ్యం.'

ఈవిధంగా ప్రపంచ బంధుత్వంతో ప్రపంచానికి కొత్త రూపాన్ని ఇచ్చే ప్రయత్నం చేశాడు.

## కథల రూపంలో సందేశం

రామతీర్థకు సంస్కారంగల వ్యక్తుల అవసరముంది. అయితే వాళ్ళు తమను తాము సంస్కరించుకోవాల్సి ఉందని ఆయన భావన. ఒకసారి ఆయన ఎలాంటి సందేశమిస్తారని కొందరు అడగ్గా, వాళ్ళకు ఒక కథ చెప్పసాగాడు.

'ఒకసారి ఒకరాజు రాజభవనంలోని గదిలో గోడలపై సుందరమైన చిత్రాలు గీయడానికిగాను ఇద్దరు చిత్రకారులను పిలిపించాడు. అందులో ఒక చిత్రకారుడు తన చిత్రాన్ని, మరోచిత్రకారుడు చూడరాదని కోరాడు. దాంతో ఆ గది మధ్యలో ఒకే పరదా వేలాడగట్టారు. ఆ చిత్రకారులు చిత్రించిన చిత్రాలు చాలా అందంగా ఉన్నాయి. ఒక చిత్రాన్ని చూసి రాజు చాలా ఆనందపడ్డాడు. అయితే రాజుతోబాటు ఆస్థాన సభ్యులు మరో చిత్రకారుడు గీసిన చిత్రాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఆ చిత్రకారుడు గోడను గీసిగీసి మెరిసేట్లు చేశాడు. దాంతో ఆ గోడలపై ఎదురుగా ఉన్న గోడలపై గల చిత్ర ప్రతిబింబం కన్పడుతోంది.'

ఈకథ చెప్పి ఆయనన్నాడు – 'మహాపురుషులు తమ జీవితం సత్ప్రవృత్తిగల ప్రజల జీవితాల్లో ప్రతిబింబించేట్లుగా జీవించాలి.' అందుకోసమే నేను పనిచేస్తున్నాను.

## రాజు రత్నహారం

అనేక మంచి మంచి కథల ద్వారా సిద్ధాంతాన్ని తెలియ జెప్పేవాడు. వేదాంతంలో పేర్కొన్న 'సాక్షాత్కారం' అంటే ఏమిటో స్పష్టంగా చెప్పడానికి క్రింద పేర్కొన్న కథను చెప్పాడు.

'ఒకరాజు మంచి రత్నాల హారాన్ని మెడలో ధరించేవాడు. అదంటే ఆయనకెంతో ఇష్టం. తన ఛాతీపై వేలాడే ఆ హారాన్ని చూసుకుని ఎంతో ఆనందపడేవాడు. ఒకరోజు అది ఆయన వెనుకకు జారింది. అది ఛాతిపై కనపడకపోవడంతో అది ఎవరో ఎత్తుకుపోయారనుకుని, దాన్ని వెదకమని ఆదేశించాడు. ఎంత వెదికినా దానిజాడ తెలియకపోవడంతో రాజు దుఃఖపడసాగాడు. అప్పుడొక వ్యక్తి ముందుకు వచ్చి రాజు భుజాలపై చేతులుంచి, హారాన్ని ముందుకు లాగాడు. రాజు అది కన్పడడంతో సంతోషపడ్డాడు. అదేవిధంగా ఆత్మ మనలోనే ఉంటుంది. బయట ఉండదు. మనం సాధారణ జీవులం కాదు. ఆత్మశక్తిని గుర్తించాలి. వేదాంతాన్ని అర్థం చేసుకోవడమంటే ఇదే.'

## పిల్లవాడు – ప్రతిబింబం

సుఖదుఃఖాలు, కట్టడి, విముక్తి, స్వర్గనరకాలు మనకు బాహ్యంగా ఉన్న విషయాలు కావు. అవి మనలో ఉండేవే. అవన్నీ మన కర్మ ఫలితాలు. దీన్ని స్పష్టంగా తెలియజెప్పడానికి క్రింది కథను వివరించేవారు.

'ఆడుకునే సమయంలో ఒక బాలుడు తన నీడను చూశాడు. ఆశ్చర్యపోయి ఆ నీడకున్న తలను పట్టుకునే ప్రయత్నం చేశాడు. దాన్ని పట్టుకోవడానికి ముందుకు పరిగెత్తితే అది మరింత ముందుకు పోయేది. చివరికి అతడి తల్లి చూసి 'అరే! నీ తలను నువ్వు పట్టుకోలేకపోతున్నావేమిటి?' అన్నది. తల్లి చెప్పినది విన్న ఆ బాలుడు తన చేత్తో తల పట్టుకోగానే, నీడలోకూడా చేయి తలను పట్టుకుంది. ఆ విధంగానే కోట్లాది దేవతలు, స్వర్గ నరకాలు

**తృష్ణతో నిండిన మనస్సుకు ఈ జగత్తు ఒక దావానలం.**

అన్నీ మనలోనే ఉన్నాయి. మీరు సత్యాన్ని కన్గొనాలంటే, నీడల గురించి మరచిపోవాలి. ఆత్మతో తాదాత్మ్యం చెందాలి. మన గురించి మనం ఆలోచిస్తే తప్పకుండా సత్యసాక్షాత్కారం కలుగుతుంది.'

## స్త్రీ - సూది

రామతీర్థ ఉపదేశాల్లోని మూలతత్వాన్ని అర్థం చేసుకోవడానికి క్రింద కథ ఎంతో ఉపయోగపడుతుంది.

ఒక ముసలి స్త్రీ ఒకసారి ఇంట్లో తన సూదిని పోగొట్టుకుంది. ఇంట్లో దీపం లేని కారణంగా చీకటిగా ఉంది. వీధిలో దీపం వెలుగుతున్నది. ఆ ముసలిది వీధి దీపపు వెలుగులోకి వెళ్ళి తన సూది కోసం వెతకడం మొదలుపెట్టింది. సూదిని ఇంట్లో పోగొట్టుకుని ఎక్కడో వెలుతురు ఉన్న చోటికి వెళ్ళి వెదికితే ఏమిలాభం? ప్రజలు కూడా ఇదే విధంగా వ్యవహరిస్తుంటారు. నిజమైన సుఖం మనలోనే ఉంది. అయితే దానికోసం మనం బయట వెతుక్కుంటాం.

## రాజు అడిగిన ప్రశ్న

పై విషయాన్నే మరింత స్పష్టంగా తెలియజెప్పడానికి మరో కథ చెప్పాడు.

ఒకసారి ఒకరాజు తన మంత్రిని 'భగవంతుడు ఎక్కడ ఉంటాడు? ఆయన ఏమి చేస్తాడు? ఆయన ముఖం ఏ దిశవైపుకు ఉంటుంది?' అని అడిగాడు. మంత్రి రాజుతో ఒక వారం సమయమడిగి ఇంటికి వెళ్ళాడు. తనవద్ద ఉన్న ధర్మ గ్రంథాలన్నీ ముందర వేసుకొని చూశాడు. అయితే ఆ ప్రశ్నలకు సమాధానం దొరకలేదు. ఉద్యోగం పోతుందేమోననే భయంతో బాధపడసాగాడు. మంత్రి వద్ద ఒక సేవకుడు ఉండేవాడు. అతడు చతురుడు. రాజడిగిన ప్రశ్నలకు సమాధానాలు తనకు తెలుసునని తన యజమానితో చెప్పాడు. మంత్రి సేవకుడిని వెంట పెట్టుకుని రాజ సభకు వెళ్ళాడు. 'నా సేవకుడు మీ ప్రశ్నలకు జవాబు చెబుతాడ'ని మంత్రి రాజుతో చెప్పాడు. ఆ సేవకుని రాజు ప్రశ్నలు అడగబోతుండగా, సేవకుడు రాజును ఆపి 'నాదొక షరతు' అన్నాడు. 'ప్రశ్న అడిగేవాడు శిష్యుడు. జవాబు చెప్పేవాడు గురువు అవుతాడు. గురువు ఉన్నతాసనంపైన, శిష్యుడు అతడి వద్ద నేలపైన కూర్చోవాలి. ఈ షరతును మీరు ఒప్పుకుంటారా?' అన్నాడు సేవకుడు.

షరతును ఒప్పుకున్నాడు రాజు.

'భగవంతుడు ఎక్కడ ఉంటాడు?' మొదటి ప్రశ్న అడిగాడు రాజు.

సేవకుడు ఒక ఆవును తెప్పించమని రాజుతో చెప్పాడు. 'ఆవు పాలనిస్తుందా?' అనడిగాడు.

రాజు 'అవునన్నాడు.'

సేవకుడు 'పాలు ఎక్కడ ఉంటాయని' అడిగాడు.

'ఆవు పొదుగులో' అన్నాడు రాజు.

'ఇది అసత్యం. మొత్తం ఆవు శరీరమంతా పాలు ఉంటాయి' అన్నాడు సేవకుడు. సేవకుడు ఆవు పొదుగును పిండి పాలను తీశాడు. మళ్ళీ అడిగాడు 'పాలలో వెన్న ఉందా?'

రాజు ఆవుననగానే సేవకుడు 'అయితే నాకు చూపించమని' రాజుతో అన్నాడు. రాజు చూపించలేకపోయాడు.

అపుడు సేవకుడు రాజుతో 'ఓ రాజా! వెన్న ఎక్కడుంటుందో కూడా నీకు తెలీదు. అయితే పాలల్లో ఉంటుందని మాత్రం ఒప్పుకుంటున్నారు. ఆ విధంగానే భగవంతుడు సృష్టి అంతటా ఉన్నాడు. ఆవులో పాలు, పాలలో వెన్నలాగే ఆయన కూడా ఉన్నాడు. పాలు కావాలంటే ఆవును పితకాలి. వెన్న కావాలంటే పాలను కాచాలి. అలాగే భగవంతుడు కావాలంటే మన మనస్సును శోధించాలి అన్నాడు.

రాజు సంతృప్తి పడ్డాడు. తర్వాత రెండవ ప్రశ్న అడిగాడు. 'భగవంతుడి ముఖం ఏ దిశవైపు తిరిగి ఉంది?' సేవకుడు ఒక అగరుబత్తీ తెప్పించి దాన్ని వెలిగించాక ధూపం అన్ని దిశలకూ ఎలా విస్తరించిందో, అలాగే భగవంతుడు అన్ని దిశలలో చూస్తున్నాడు.

'భగవంతుడు ఏం చేస్తుంటాడు?' రాజు అడిగిన మూడవ ప్రశ్నకు సేవకుడు మంత్రిని పిలిపించమన్నాడు. తన

**కార్యశూరత, సాహసం, ధైర్యం, బుద్ధి, శక్తి, పరాక్రమం కలిగినవారికి దైవ సహాయం అందుతుంది.**

సేవకుడు రాజసింహాసనం మీద, రాజు నేలమీద కూర్చొని ఉండడం చూసి మంత్రి భయపడిపోయాడు. అతణ్ణి కూడా నేలపై కుర్చోమన్నాడు. సేవకుడు సింహాసనంపై నుండి చెప్పడం ప్రారంభించాడు. 'ఈ విధంగా భగవంతుడు తన పని చేస్తుంటాడు. అతడి శక్తి సేవకుడిని రాజుగా, రాజును, మంత్రిని సేవకులుగా చేస్తుంది. ఒకరికి రాజ్యం వస్తుంది. మరొకరి పాలన క్షీణించిపోతుంది. ఒక్కొక్కసారి మనుష్యులు మట్టిని ముట్టుకుంటే, అది బంగారమవుతుంది. కాలాన్నిబట్టి వాళ్ళ అదృష్టం తిరగబడుతుంది. మరొక అదృష్టవంతుడు అతడి స్థానాన్ని పొందుతాడు. ఈ విధంగా భగవంతుడు చేతుల్లో మనుషుల ఉత్థాన పతనాలున్నాయి.

## వ్యవహారిక వేదాంతం

మానవుల దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక దృష్టి ఉండాలనేదే స్వామి రామతీర్థ చెప్పే కథలన్నింటిలో గల సారాంశం. కాబట్టే తన ఉపదేశాలకు 'వ్యావహారిక వేదాంతం' అని పేరు పెట్టాడు. సన్యాసి పలాయనవాది అని, సాధరణ ప్రజల సాంసారిక జీవితం గురించి ఎలాంటి సంబంధంలేదని, ఆధ్యాత్మిక జ్ఞానానికి వ్యవహారిక జీవితంతో ఎలాంటి సంబంధం లేదని మనకు తెలిసిందే. అయితే ఆచరణ సాధ్యంకాని జీవనాదర్శాలపట్ల విశ్వాసం కలిగి ఉండనవసరం లేదని రామతీర్థ చెప్పేవాడు. ఆయన ఆలోచనల్లో ఓజస్సు, శక్తి కలగవలసి ఉండేవి. ఎందుకంటే ఆయన వేదాంతాన్ని ఔపోసన పట్టారు.

## పాము, పులితో సహవాసం

అతి ఎక్కువ కాలం తిరగడం వలన స్వామి రామతీర్థ అనారోగ్యానికి గురయ్యాడు. ఆరోగ్యం బాగైన తర్వాత తిరిగి హిమాలయాలకు వెళ్లాడు. పదమూడువేల అడుగుల ఎత్తులోగల ఒక గుహలో ఉండసాగాడు. పాలు తాగి జీవించసాగాడు. ఆ గుహకు ఎదురుగా ఉండే గుహలో ఒక భయంకరమైన పాము, దాని పక్కనున్న మరో గుహలో ఒక పులి ఉండేది. స్వామి రామతీర్థ సమాధి స్థితిలోకి వెళ్ళగానే, తన గుహ నుండి పులి బయటికి వచ్చి, రామతీర్థను దర్శించు కోవడానికి అతడి దగ్గరకువచ్చేది. కాసేపటి తర్వాత తన గుహలోకి వెళ్ళిపోయేది. వర్షాకాలంలో ఆయన టేహ్రికి దగ్గరలో గల అడవిలో ఉండసాగాడు. మూడువైపులా గంగానది జాలువారే ఈ స్థలంలో స్వామీజీకోసం టేహ్రీ రాజు ఒక చిన్న కుటీరాన్ని నిర్మించాడు. అక్కడికి కొద్ది దూరంలో స్వామీజి సహచరుడైన స్వామి నారాయణ్ కూడా ఉండేవాడు. వారానికొకసారి రామతీర్థను దర్శించుకోవడానికి వస్తుండేవాడాయన.

## భవిష్యత్తు తెలిపిన స్వామీజీ

ఒకసారి స్వామి రామతీర్థ, స్వామి నారాయణ్‌తో త్వరలోనే రాముడి కలం వ్రాయడం ఆగిపోతుంది. అతడి వాక్కు ఆగిపోతుంది. కాబట్టి వేదాంత సిద్ధాంతాలను ప్రచారంచేసే భారాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండు' అని చెప్పాడు.

స్వామి రామతీర్థ కొత్తగా నిర్మించిన కుటీరంలో కేవలం అయిదు రోజులే ఉన్నాడు. అయిదవ రోజున గంగానదిలో స్నానానికి వెళ్ళి సుడిగుండంలో చిక్కుకున్నాడు. ఎంత ప్రయత్నించినా దాని నుండి బయటకు రాలేకపోయాడు. ఓంకారాన్ని పలుకుతూ నీటిలో మునిగిపోయాడు.

## అజ్ఞాతస్థలం వైపుగా

స్వామి రామతీర్థ 33సంవత్సరాలు జీవించాడు. తన జీవితంలోని చివరిరోజున క్రింది వాక్యాలు వ్రాసుకున్నాడు –

'ఓ మృత్యువా! నాశరీరాన్ని అందుకో. దాని అవసరం నాకు లేదు. శరీరానికి కూడా నాతో ఎప్పుడూ పనిబడలేదు. నేను అనేక శరీరాలను ధరించగలను. నేను దివ్యశక్తిని ధరించగలను. నేను చంద్రుడు, సూర్యుడు, విద్యుత్తులలో విలీనం కాగలను. నేను వాయువును. నేను పర్వతాల కటువైపు నుండి వచ్చాను. నేను జడపదార్థాలైన, నిద్రాణమై ఉన్న ప్రజలను మేల్కొల్పాను. నేనొక అందమైన రూపాన్ని వెలుగులోకి తెచ్చాను. కొంతమంది మనుష్యులు ముఖాల్లోని కళ్ళనీళ్ళను తుడిచేశాను. ఇక నేను సెలవు తీసుకుంటాను. ఏ అజ్ఞాత స్థలం నుండి వచ్చానో అక్కడికే వెళ్ళిపోతాను.'

– జయతీర్థ రాజపురోహిత్

H H H

**సంసారసాగరాన్ని జ్ఞాన నౌకతో దాటు.**

ఆచరణలో అధ్యాత్మ

# నిరాశావాది జీవితం నిష్ఫలం, నిరర్థకం

నిరాశకు మారుపేర్లు-భయం, అలజడి, అశాంతి. భవిష్యత్తులో చిమ్మచీకటిని చూడడం, నేటి ఆపద రేపు మరింత పెరుగుతుందని భావించడం మనం స్వయంగా సృష్టించుకునే గడ్డు సమస్యలు. ఇలాంటి ఆలోచన ఉన్నంతవరకు మనిషి అసలు బాగుపడదు. తన గ్లాసు సగం ఖాళీగా ఉన్నదనీ, కనుక తనకు ఏదో కొరత వచ్చిపడిందనీ భావించడం ఒకరకమైన ఆలోచనా ధోరణి. మరో ఆలోచనా ధోరణి కూడా ఉంది-తన గ్లాసు సగం నిండిందనీ, వేలకొలది గ్లాసులు ఒక బొట్టు నీరయినా లేకుండా ఖాళీగా పడి ఉన్నాయనీ భావించడం. కొరతలను గురించీ, కష్ట నష్టాలను గురించీ అదే పనిగా ఆలోచిస్తూ, మథనపడుతూ ఉండడం ఒక విధమైన మానసిక దారిద్ర్యం.

## నిరాశావాదం బుద్ధిపరమైన నాస్తికత్వం

అర్ధరాత్రి ఉన్న చిమ్మచీకటి శాశ్వతమని నిర్ణయించే వ్యక్తి, కొద్దిసేపటి తరువాత అరుణోదయం జరుగుతుందనే నమ్మకం లేని వ్యక్తి బుద్ధిపరంగా నాస్తికుడే అవుతాడు. సృష్టిలోని అవ్యవస్థలను వెదికి పట్టుకుని ఈ ప్రపంచం ఎలాంటి పథకం లేకుండా, ఎలాంటి వ్యవస్థా లేకుండా, ఎలాంటి శక్తీ లేకుండా నిర్మాణమయిందని భావించే వ్యక్తి తత్వపరంగా నాస్తికుడు. సూర్య చంద్రుల ఉదయ అస్తమయాలూ, విత్తుకూ చెట్టుకూ ఉన్న ఎడతెగని సంబంధం వంటి అడుగడుగునా కట్టెదుట కానవచ్చే వ్యవస్థ అతడి దృష్టికి రాదు. అలాగే-జీవితాన్ని ఆవరించిన ఆపదల, వైఫల్యాల కారుమబ్బులనే చూచే వ్యక్తి బుద్ధిపరంగా నాస్తికుడు. ఉజ్వల భవిష్యత్తు అనే అరుణోదయంపై అతనికి అసలు నమ్మకమే ఉండదు.

**జీవితం అనే మొక్క ఆశ అనే జలంతో తడిపినపుడే పెరుగుతుంది, ఫలించి పుష్పిస్తుంది. నిరాశ అనే పొగమంచు దాని మనుగడకే ముప్పు తెస్తుంది.**

ఉజ్వల భవిష్యత్తు గురించి కలలు కంటూ ఉండే ఆశావాదియే అందుకోసం పడుగూ పేకా అల్లుతాడు, శ్రమిస్తాడు; సాధనాలను సమీకరిస్తాడు; చివరికి సాఫల్యాన్ని సాధిస్తాడు.

## ఉజ్వల స్వప్నాల ఆనందం

ఆశావాది కనే కలలు తరచు కల్లలు అవుతాయనే మాట నిజమే. అయినా-బంగారు కలలు కనడంలోని ఆనందం ఎన్నడూ అబద్ధం కాదు. ఆ వెలుగు మనసు లోపలి పొరలలో నిలిచే ఉంటుంది. ఆ కోరిక తీరకపోయినా, తీరిన ఉల్లాసాన్ని కలిగించే తపనను నిలిపి ఉంచుతుంది. ఉజ్వల స్వప్నాల ఆనందం అభ్యాసం అయినపుడు - అది మధురాతి మధురంగా ఉంటుంది. దాన్ని నిలిపి ఉంచడానికై కఠినాతి కఠినమైన పనులు చేసి చూపే సాహసం ఉదయిస్తుంది.

## సాహసాన్ని పరీక్షించడానికే కష్టాలు

వ్యక్తిలో ఉన్న సాహసాన్ని పరీక్షించడానికే వస్తాయి కష్టాలూ, కడగండ్లూ. ప్రతి కష్టాన్నీ ఒక సవాలుగా తీసుకునే వ్యక్తికి ఈ ప్రపంచంలో ఎలాంటి ఆటంకమూ ఉండదు.

విద్యార్థులు ప్రతి రోజూ ఉపాధ్యాయుడు అడిగే ప్రశ్నలకు జవాబులు చెప్పవలసి ఉంటుంది. అప్పుడే వారు ఉత్తీర్ణులు అవుతారు. ప్రతిష్ఠ పొందుతారు. ఆటంకం ఒక విధమైన అధ్యాపకుడు. ఈ అధ్యాపకుడు ప్రతిభను వికసింపజేయడానికై ఉత్తేజాన్ని ఇస్తాడు. ఎల్లకాలం గుర్తుంచుకునే సాఫల్యాన్ని సాధించే సామర్థ్యాన్ని ఇస్తాడు. గడ్డు కాలంలో ఆశావాదిగా నిలిచి ఉండగలిగిన వ్యక్తి పురుషార్థాలను మహోజ్వలంగా సాధించిన మహామానవుల పంక్తిలో నిలుస్తాడు; అందరి మన్ననలను అందుకుంటాడు.

## ఆశావాదమే విజయ రహస్యం

గుండెధైర్యంతో, నిబ్బరంతో హెచ్చు సమయం కఠోర పరిశ్రమ జరిపే సామర్థ్యం కలిగిన వ్యక్తినే విజయలక్ష్మి వరిస్తుంది. ఆశావాదాన్ని తన స్వభావంతో అంతర్భాగంగా మార్చుకున్న వ్యక్తికి మాత్రమే అలాంటి మనస్థితి ఏర్పడుతుంది. ఏ చిన్న ఇబ్బంది వచ్చినా అదిరిపోయి చెదిరిపోయే వ్యక్తికి, ఆటంకాలను దూదిపింజెలుగా కాక మహా పర్వతాలుగా పరిగణించే వ్యక్తికి-తన మనస్సును సమతూకంలో ఉంచుకోవడం ఒక పెద్ద సమస్య అయి కూర్చుంటుంది. తనను తాను సంబాళించుకోవడం చేతకాని వ్యక్తి సాఫల్యం కోసం అవసరమయ్యే శక్తిని సమకూర్చుకోవడం ఏ విధంగానూ సాధ్యమయ్యే పని కాదు. అతడు ప్రతి పనిలో ప్రతిసారీ వైఫల్యాన్నే పొందుతూ ఉంటాడు. H

**సమయాన్ని వృథాచేయడం జీవితాన్ని వృథా చేయడమే.**

# అన్ని దీపాలలో వెలిగే అఖండ జ్యోతి ఒక్కటే

**సనా జ్యోతిః సనా స్వర్విశ్వా చ సోమ సౌభగా ।**

**అథా నో వస్యస స్కృధి ॥** – (ఋగ్వేదం 9–4–2)

అనగా –

పవిత్రమూ, మధురమూ, ప్రియమూ అయిన సోముని రూపంలో ఉన్న పరమాత్మా! మాకు సర్వదా వెలుగునూ, జ్యోతిని దానం చెయ్యి. సర్వదా సుఖాన్ని ఇవ్వు. సర్వదా పూర్తి సౌభాగ్యాన్ని ఇవ్వు. చివరికి మాకు శ్రేయస్సునూ, నిఃశ్రేయస్సునూ ప్రదానం చెయ్యి.

జీవితం జ్యోతిర్మయం కావాలి. సుఖ సౌభాగ్యాలతో తులతూగాలి. ఇదే దీపావళి. దీపోత్సవం, ఇచ్చే మౌలిక సందేశం.

దీపం అంటే అర్థం – వెలుగునూ, తళతళనూ ఇచ్చేది. శరీరంలో, మనస్సులో, భావనలో కాంతిని నింపేది దీపం. కనుకనే, దీపావళి రాత్రి చీకటిలో జరుపుకుంటాం – దివ్యమైన వెలుగును అంతటా నింపుకోవడానికి.

మార్కండేయ పురాణంలోని దుర్గాసప్తశతిలో మూడు రాత్రుల ప్రస్తావన ఉంది – కాళ రాత్రి, మహా రాత్రి, మోహ రాత్రి. కాళ రాత్రి హోలీ (హుతాశని), మహా రాత్రి శివరాత్రి, మోహ రాత్రి దీపావళి. ఈ రాత్రులలో జాగరణ చేయడం సాధనకు అనుకూలం.

## లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజు

స్కంద పురాణంలో, పద్మ పురాణంలో, భవిష్య పురాణంలో దీపావళికి సంబంధించిన గాధలు ఉన్నాయి. పృథుమహారాజు పృథివిని పిండి దేశాన్ని ధన ధాన్యాలతో సమృద్ధం చేసిన సందర్భంగా ప్రజలు దీపావళి జరుపుకున్నారు. సముద్ర మథనంలో దీపావళినాడు లక్ష్మీదేవి ఆవిర్భవించిన సమయంలో దీపావళి పండుగ జరిగింది. కృష్ణ పరమాత్మ కార్తీక కృష్ణ చతుర్దశి రోజున నరకాసురుణ్ణి సంహరించి, అతడి చెరసాలనుండి 16వేలమంది రాజకుమార్తెలను విడిపించాడు. మరునాడు, అమావాస్య రోజున ఆయనను అభినందిస్తూ ప్రజలు దీపావళి జరుపుకున్నారు. పాండవులు వనవాసం నుండి క్షేమంగా తిరిగిరావడంతో – ప్రజలు వారిని అభినందిస్తూ దీపావళి జరిపారు. శ్రీరామచంద్ర ప్రభువు రావణ సంహారం తర్వాత అయోధ్యకు తిరిగివచ్చినప్పుడు ప్రజలు దీపాలతో ఆయనకు స్వాగతం చెప్పిన రోజు దీపావళి అయింది. వామనుడు కార్తీక కృష్ణ త్రయోదశినుండి అమావాస్య వరకు మూడు రోజులలో బలి చక్రవర్తి నుండి మూడు లోకాలను గ్రహించి, అతడిని పాతళలోకానికి పంపాడు. వరం కోరుకోమన్నాడు. బలి ఇలా కోరాడు –

"ప్రభో! యమునికి దీపదానం చేసినవారికి నరక యాతన ఉండకుండా ఉండేటట్లు, వారి గృహాలు ఎన్నడూ లక్ష్మీ విహీనం కాకుండా ఉండేటట్లు వరం ఇవ్వు." వామనుడు ఆ వరం ఇచ్చాడు. నాటినుండి దీపోత్సవం జరపడం, యమునికి దీపదానం చేయడం అనే సంప్రదాయం ఏర్పడింది.

సమ్రాట్ విక్రమాదిత్యుని విజయాన్ని పురస్కరించుకుని దీప మాలికలు వెలిగించి ఆయనను అభినందించిన కథకూడ మన గ్రంథాలలో వర్ణించబడింది.

శాస్త్రాల ప్రకారం – దీపావళి అయిదు రోజుల పండుగ. కార్తీక కృష్ణ త్రయోదశి ధన్వంతరి జయంతి. ఆరోజున ఆయనను పూజించి ఆరోగ్యాన్ని ఇవ్వవలసిందని ప్రార్థిస్తారు. ప్రజలు యముణ్ణి దీపాలతో పూజించే రోజుకూడ అదే.

రెండవరోజు నరక చతుర్దశి. నరకం రాకూడదనీ, పాపాలు తొలగాలనీ, కోరుతూ నాలుగు వత్తుల దీపాన్ని వెలిగిస్తారు. ఈ మంత్రంతో దీపదానం చేయాలి –

**కష్టాలు మనకు వచ్చే పరీక్షలు.**

**దత్తో దీపః చతుర్దశ్యాం నరకప్రీతయే మయా ।**
**చతుర్ వర్తి సమాయుక్తః సర్వపాప అపనుత్తయే ॥**

ఈ రోజునే కృష్ణ పరమాత్మ నరకాసురుణ్ణి సంహరించి, ప్రపంచాన్ని భయంనుండి విముక్తి చేశాడు.

మూడవరోజు దీపావళి.

నాల్గవరోజు గోవర్ధన పర్వం. ఆరోజు ఉదయం గోవర్ధన పర్వతాన్ని, దాన్ని ఎత్తిన శ్రీకృష్ణుణ్ణి పూజించాలి. గోవులను, ఎద్దులను ఆరోజున అలంకరిస్తారు. గోవర్ధన మంత్రం –

**గోవర్ధన ధరాధార గోకుల త్రాణ కారక ।**
**విష్ణు బాహు కృత ఉచ్ఛ్రాయ గవాం కోటిప్రదో భవ ॥**

అనగా –

పృథివిని ధరించే గోవర్ధన పర్వతమా! నీవు గోకులానికి రక్షకుడివి. కృష్ణ పరమాత్మ నిన్ను తన బుజాలమీద ఎక్కించుకున్నాడు. నీవు మాకు కోట్లాదిగా గోవులను – అంటే సంపదను – ప్రదానం చెయ్యి.

అయిదవ రోజు భయ్యా దూజ్, ఈ రోజున యముడు తన సోదరి అయిన యమునను కలుసుకోవడానికి వెళతాడని పురాణాలు చెపుతున్నాయి. ఇది సోదరీ సోదరుల ప్రేమానురాగాలను ప్రోత్సహించే పండుగ.

దీపం జ్వలించే మన చేతనకు చిహ్నం.

జీవుని దేహం ప్రమిద. అతడిలోని వాసన నెయ్యి, నూనె. అతడి ప్రవృత్తి వత్తి. చేతనాజ్యోతి అన్నింటిలో ఒక్కటిగా మిలమిలా వెలుగుతోంది. ప్రాణుల శరీరాలు, జాతులు, సంప్రదాయాలు వేర్వేరు అయినా – వారిలోని పరమాత్మ జ్యోతి ఒక్కటే. దీపావళిలోని ఎన్నెన్నో దీపాలలో ఒకే అఖండజ్యోతి వెలుగుతోంది. అది విభజించదు. అఖండంగా ప్రకాశిస్తూ ఉంటుంది. మనం కూడ ఆ పనే చేయాలి.

మనం మన ఆలోచనలనూ, భావనలనూ, కర్మలనూ తీక్షణంగా, పవిత్రంగా, నిష్ఠాయుతంగా మలచుకోవాలి. దీపావళి పర్వం ఇచ్చే పవిత్ర ప్రేరణ ఇదే.

H H H

## యుధిష్ఠరుని శీలం

మహాభారత యుద్ధ సమయం. పాండవుల సేనకు, కౌరవుల సేనకు మధ్య అర్జునుడి రథాన్ని నిలిపాడు శ్రీకృష్ణుడు. అప్పుడే అర్జునిడికి శ్రీకృష్ణుడు గీతోపదేశం చేశాడు. 'తస్మాత్ ఉత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః' అని ఉద్బోధించాడు. యుద్ధం ఆరంభమయినట్టు ప్రకటించబడింది.

అప్పుడు యుధిష్ఠరుడు రథం దిగి ఎకాఎకి కాలినడకన కౌరవసేన వైపు వెళ్ళాడు. అందరూ విస్మయంతో, భయాందోళనలతో ఆ దృశ్యాన్ని చూడసాగారు. యుద్ధం జరుగుతుందా అనే సంశయం కలుగసాగింది. యుధిష్ఠిరుడు ఓటమిని అంగీకరించి సంధి రాయబారానికై వెడుతున్నాడా? లేదు, ఇదేదో ఇంకొక తీరుగా ఉంది.

యుధిష్ఠిరుడు భీష్మపితామహుని రథం ఎదుటికి వెళ్ళి నిల్చున్నాడు. పితామహుని పాదాలకు ప్రణమిల్లాడు. యుద్ధం ఆరంభించడానికి ఆయన అంగీకారాన్ని కోరాడు. ఆయన ఆశీస్సులు కూడా అర్థించాడు. భీష్మపితామహుడు పులకించిపోయాడు. ఆయన యుధిష్ఠిరుణ్ణి 'విజయోస్తు' అని ఆశీర్వదించాడు. ఇదే రీతిగా యుధిష్ఠిరుడు వరుసగా గురుదేవుడు ద్రోణాచార్యుని వద్దకు, కుల గురువు కృపాచార్యుని వద్దకు వెళ్ళాడు. పాదాభివందనం చేశాడు. ఆశీస్సులు కోరాడు. వారందరూ యుధిష్ఠిరునికి శుభాశీస్సులు అందజేశారు.

భయంకరమయిన యుద్ధ వాతావరణంలో అత్యంత క్లిష్టమయిన సందర్భంలో మనస్సంతులనంతో వ్యవహరించి యుధిష్ఠిరుడు శిష్టాచారాన్ని పాటించాడు, సచ్ఛీలాన్ని ప్రదర్శించాడు.

మన సాంస్కృతిక వారసత్వంలో అది ఒక సువర్ణ ఘట్టం.

**సుఖ దుఃఖాలు కర్మ చింతనలపై ఆధారపడి ఉంటాయి.**

తత్వచింతన

# దురదృష్టాన్ని తారుమారుచేసేది తపశ్చర్య

అదృష్టమనేది ఎంత వాస్తవమో మానవుడు పురుషార్థంతో నూతన అదృష్టాన్ని నిర్మించుకోవచ్చునేది అంతే వాస్తవం. అదృష్టమనే మాటకు అర్థం - క్రిందటి జన్మలో మనం చేసిన కర్మల పరిణామం. వీటిని అనుభవించడం తప్పనిసరి. పురుషార్థానికి తాత్పర్యం మనం మన ప్రయత్నం ద్వారా కోరుకున్న అదృష్టాన్ని పొందడం; ఇది వరకటి కర్మరేఖలను తుడిచివేయడం.

## పురుషార్థానికి శిఖరాగ్రం తపశ్చర్య

పురుషార్థానికి చరమదశ తపశ్చర్య. ఇది లేకపోతే వ్యక్తి తన కర్మఫలాలలోనే సతమతమవుతూ, సుఖ దుఃఖాల్ని అనుభవిస్తూ, నవ్వుతూ, ఏడుస్తూ జీవిస్తాడు. అతని జీవితం ప్రవాహంలో కొట్టుకుపోయే ఎండుకర్రలా ఉంటుంది. క్రిందటి జన్మలో చేసిన కర్మలను అనుభవించక తప్పదు. కానీ, వాటిని తగ్గించడానికి పురుషార్థం చేయడం తప్పనిసరి.

అదృష్టవాది జడత్వానికి ప్రతీక. అతడు ఏ పనీ చేయడు. కానీ, ఐశ్వర్యం మాత్రం తనమీద వర్షించాలి. క్రిందటి జన్మలో చేసిన తప్పులకు శిక్ష అనుభవించకూడదు. తాను కాలిమీద కాలువేసుకుని కూర్చోవాలి. ఎవరో తనకోసం సౌఖ్యమనే పరుపు వేసి ఉంచాలి. ధనమూ, పేరు ప్రతిష్టలనే అంబారీ వేసి ఉంచాలి ఇలా అనుకుంటాడు. క్రిందటి జన్మలో మనమన్నీ మంచి పనులనే చేసి ఉంటే ఆ జన్మలోని పుణ్యఫలం ప్రబలంగా ఉన్నపుడు ఇలాంటివన్నీ సంభవిస్తాయి. ఆయా జన్మలలో చేసే పరమ పురుషార్థమే తర్వాతి జన్మలలో అదృష్టంగా పరిణమిస్తుంది. వచ్చే జన్మ సుఖవంతంగా ఉండాలంటే, ఈ జన్మలో వాటికనుగుణమైన పనులు చేయాలి. భవిష్యత్తు సుఖమయంగా ఉండడానికి సూత్రమిదే.

మామూలు మనిషి తన అదృష్టం మీద ఆధారపడతాడు. కానీ తపస్వికి పురుషార్థం ఒక అస్త్రం. ఇది సత్యం. సామాన్య వ్యక్తి తన జీవితాన్ని నిర్లక్ష్యంగా గడుపుతూ, అదృష్టం చేతిలో కీలుబొమ్మ అవుతాడు. కష్టంవచ్చినపుడు క్రుంగిపోతాడు. తనకు కష్టం కలిగించిన వానిమీద కక్ష తీర్చుకోవాలని ఆలోచిస్తాడు. సుఖం కలిగినపుడు, తానే ఈ ప్రపంచానికంతా మహారాజునని విర్రవీగుతాడు. అన్నీ మర్చిపోయి, సుఖాన్ని మరింతగా అనుభవించాలని తప్పుడు పనులు చేస్తాడు.

## పురుషార్థం ఒక అద్భుత శక్తి

ఏ విత్తులు నాటుతామో ఆ మొక్కలే పెరుగుతాయి. బీజరూపంలో ఉన్న అదృష్టం మొలకెత్తక ముందే దాన్ని తీసేయాలి. మనకు అనుకూలమైన మొక్కను నాటాలి. పెద్ద వృక్షమైనపుడు దాన్ని అనుభవించాల్సిందే తప్ప, మరేమీ చేయలేము. అదే విధంగా - విధి ననుసరించి కొన్ని బంధాలుంటాయి. వాటిని అనుభవించి తీరాల్సి వస్తుంది. పురుషార్థి విధిననుసరించి ఉన్న బంధాల్ని తీసివేస్తాడు; లేదా వాటిని ఓర్చుకొనే సామర్థ్యాన్ని సంపాదిస్తాడు. పురుషార్థి కర్మఫలాలను లోతుగా అధ్యయనం చేసి, తనకు అనుకూలం కానివాటిని తీసివేస్తాడు, లేదా అనుకూలంగా తయారు చేసుకుంటాడు. పురుషార్థం ఒక అద్భుతశక్తి.

నిజమైన పురుషార్థి తన అదృష్టాన్ని మార్చుకోవడమేకాక, ఇతరుల అదృష్టాన్ని కూడ మార్చగలుగుతాడు. అతని వద్ద తపస్సనే గొప్ప శక్తి ఉంటుంది. ఆ అపరిమితమైన శక్తి ద్వారా అతను ఎంతటి దుర్లభమైన దానినయినా ఏ లోకం నుంచైనా తేగలిగిన శక్తి కలిగి ఉంటాడు. భౌతిక జగత్తులో ఆర్థికశక్తి, జనశక్తి కలిగి ఉన్నవాడు ఏ వస్తువునైనా ఎలా కొనగలడో - అదే విధంగా పురుషార్థి తన

'ఓం'ను ఉచ్చరిస్తే స్థూల, సూక్ష్మ, కారణ ప్రపంచాలను స్మరించినట్లే - QÒ_È‡•^¥KŒ~¡º¼•º.

తపోశక్తి చేత విధిని మార్చడమే కాక, లెక్కలేనన్ని ఫలితాలను పొందుతాడు.

తన తపోబలంతోనే విశ్వామిత్రుడు క్రొత్త విశ్వాన్ని సృష్టించాడు.

అగస్త్యుని తపోశక్తికి రావణాసురుడు, అతడి అనుచరులూ గడగడలాడి పోయేవారు.

పురుషోత్తముడైన రాముడు తపోబలంతోనే దుష్ట రాక్షసులను సమూలంగా నాశనం చేసి రామరాజ్యాన్ని స్థాపించాడు.

శ్రీకృష్ణుడు తన తపోబలంతో అఖండ మహాభారత సామ్రాజ్యాన్ని నిలబెట్టాడు.

బుద్ధుడి బుద్ధత్వం ఎందరో జనుల అదృష్టాన్ని మార్చివేసింది.

## ప్రతీకారంవల్ల క్రొత్త కర్మ

పురుషార్థమనేది నిస్సందేహంగా చాలా శ్రేష్ఠమైనది. ఒక సాధారణవ్యక్తి ఏ విధంగా తన అదృష్టాన్ని మార్చుకోగలడు? అలా మార్చగలగడానికి ప్రక్రియ ఏమిటి? కుశలుడైన మార్గదర్శకుని సాన్నిధ్యంలో ఈ ప్రక్రియ సాధ్యమవుతుందని ఋషులు చెప్పారు. వ్యావహారిక జీవనంలో దీనిని అన్వయించుకోవడానికి చాలా ప్రయాసపడాలి. దీనిని గురించిన సూత్రాలు చాలా సులభమైనవిగా కనిపించినా – నిజ జీవితంలో ఆచరించడానికి మనకు ధైర్యం కావాలి.

మొదటి సూత్రం – క్రిందటి జన్మలోని కర్మఫలాలను ధైర్యంగా ఎదుర్కోవాలి. వీటి పరిణామాలయిన సుఖ దుఃఖాలను సమభావంతో సహించాలి. ఇది విధివిలాసం అనుకొని పరిస్థితులకు అనుకూలంగా నడచుకోవాలి. అనుకూల పరిస్థితుల్లో – అందరూ సహకరిస్తారు; సాధనాలు సమకూరుతాయి; కొద్దో, గొప్పో తప్పులు జరిగినా – అవి అడ్డంకులుగా మారవు. ప్రతికూల పరిస్థితుల్లో పరిస్థితి తారుమారవుతుంది. స్వంత మనుషులు కూడ పరాయి వాళ్ళలా వ్యవహరిస్తారు. ఇటువంటి సమయంలో ఎంతో వివేకంతో పనులు చేయాలి. మిక్కిలి ధైర్యంతో కష్టాల్ని సహించాలి.

రెండవ సూత్రము – ప్రతిక్రియ చేయాలన్న భావనను రానీయకూడదు. ఎవరేమన్నా ప్రతీకారం చేయకూడదు. ఎల్లప్పుడూ శాంతంగా తన పనుల్లో లీనమవ్వాలి. ప్రతీకారంవల్ల కొత్తకర్మ తయారవుతుంది. మనం సంపాదించిన శక్తి క్షీణిస్తుంది. మనస్సు విచలితమై, లక్ష్యానికి దూరమౌతాము. లక్ష్యంవైపు వేయాల్సిన అడుగు ప్రతీకారవాంఛతో సర్వనాశనం వైపు దారితీస్తుంది. అందువల్ల పురుషార్థి ప్రతీకారమనే పాముకాటుకు సదా దూరంగా ఉండాలి.

## ధైర్యం, సంయమనం అవసరం

తమ అదృష్టాన్ని అనుకూలంగా మార్చుకునేందుకు గమనించవలసిన విషయం – జీవితంలో భవిష్యత్తులో బంధనానికి కారణమయ్యే ఏ పనీ చేయకపోవడం. ఇది మిక్కిలి కష్టమైన పని ఐనప్పటికీ – ధైర్యంద్వారా, సంయమనం ద్వారా చేయగలుగుతాము. అశాంతిగా, ఉద్విగ్నంగా ఉన్న మనస్సు ఎన్నో తప్పులు చేస్తుంది. సదాగమనించవలసిన విషయమేమిటంటే – మనం చేసే కర్మలు శ్రేష్ఠమైనవిగా ఉండాలి. అవి ఇతరులకు నష్టాన్నీ, హానినీ కలిగించకూడదు. హాని కలిగించినప్పుడు కర్మపతిత మౌతుంది. అభివృద్ధికి బదులు వినాశనం జరుగుతుంది. ఎదుటి వ్యక్తులు మన ఎడల దుర్భావనతో ఉన్నప్పటికీ మనం అందరి ఎడలా సహృదయంతో మెలగాలి.

ఈ సూత్రాలే పురుషార్థానికి పర్యాయపదాలు. జీవితంలో వీటిని నింపుకొని, మనం ఒక క్రొత్త భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. వీటిని ఆచరించడంవల్ల మనం మన జీవితానికి దాసులముకాక యజమానుల మౌతాము, కాము. మన అదృష్టాన్ని మనమే నిర్మించుకుంటాము.

H H H

ఆకాశానికీ, భూమికీ మధ్య గల ప్రదేశమంతా ఓంకారంతో నిండి ఉంది – ã| ,¬ìà‹¬¶ã`Œ•°.

## సాధు సంత్‌ల జీవితాలు

# గాయత్రీ మంత్ర సిద్ధుడు మహాత్మా దేవగిరిస్వామి

ఇది ఈ నాటి విషయం కాదు. ఇప్పటికి 250 సంవత్సరాల క్రిందటి మాట. ఉత్తరభారత దేశంలో ఒక మహాత్ముడుదయించాడు. ఆయన జన్మించిన గ్రామం కాని, జన్మనిచ్చిన తల్లిదండ్రులు కాని ఎవరికీ తెలియదు. ఆయన సంవత్సరంపొడుగునా తిరుగుతూనే ఉండేవారు. వేలాది మందికి గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించేవారు. నిష్కాపరులైన కొద్దిమంది శిష్యులు మాత్రమే ఆయన వెంటనంటి తిరుగుతూ ఉండేవారు. వారిలో "శాంతానంద స్వామీజీ" ఒకరు. వారి ద్వారానే దేవగిరి స్వామీజీని గురించిన వివరాలు వెలుగులోనికి వచ్చాయి. ఆ వివరాలే నేడు మనకాధారభూతమైనాయి.

దేవగిరి స్వామీజీకి పసివయస్సు నుండే యోగాభ్యాసం మీద ఆసక్తి ఎక్కువ. అందరి బాలలకుమల్లే ఆయనకు ఆటపాటల మీదకు మనస్సు పోయేది కాదు. మెల్లగా బాల్యాన్ని దాటి కౌమారంలోకి అడుగుపెట్టారు. వయస్సుతోపాటు వారి జిజ్ఞాస కూడా పెరుగుతూవచ్చింది. దానిని అదుపులో పెట్టుకోలేక పోయారు. ఒక శుభముహూర్తాన ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఇంటినుండి బయట పడ్డారు. గురువును అన్వేషిస్తూ గ్రామాలూ, పల్లెలూ పట్టుకు తిరిగారు. వారూ వారూ చెప్పిన చిన్న చిన్న సాధనలు చేసి చూచారు. కాని ఆధ్యాత్మిక జిజ్ఞాస పరితపించే వారి హృదయం శాంతించలేదు. అచంచల విశ్వాసంతో వారు ముందుకు సాగారు.

సద్గురువులు, సాధుపురుషులు హిమాలయాల్లో తపస్సు చేస్తూ ఉంటారని ఆయన ఆనోటా ఆనోటా విన్నారు. గురువుకృప లేనిదే సద్భావనలు నెరవేరవని భావించారు. అంతే. హిమాలయాల త్రోవపట్టారు. దాదాపు నాలుగు సంవత్సరాలు సాధు - సంతుల చుట్టూ తిరిగారు.

ఒకరు చలికాలంలో కూడ దిగంబరంగా తపస్సు చేస్తూ కనిపిస్తే, మరొకరు మండే ఎండల్లో సూర్యతాపాన్ని భరిస్తూ తపస్సు చేస్తున్నారు. ఒకరు నిద్రనుమాని పగలూ రాత్రి తపస్సు చేస్తూ ఉంటే, మరొకరు నిరాహారులై తపస్సు చేస్తూ కనిపించారు. పూర్తి మౌనముద్రలో ఒకరుంటే, మరొకరు అవిరామంగా భగవన్నామ స్మరణ చేస్తూ కనిపించారు. కాని అదేమి వింతోకాని - ఒక్కరు కూడ దేవగిరి స్వామీజీ మనస్సును ఆకట్టుకోలేక పోయారు. వారి హృదయంలోని ఆరాటం తీరే లక్షణాలు కనిపించలేదు. తీవ్రమైన అసంతృప్తితో కాలుగాలిన పిల్లిలా వారు తిరుగుతూనే ఉన్నారు.

దేనికైనా సమయంరావాలి కదా! భగవదేచ్ఛ! అకస్మాత్తుగా దేవగిరిస్వామి మనస్సులో అద్భుతమైన ప్రేరణ కలిగింది. అంతే వెనుదిరిగి చూడకుండా గంగానదికి ఉత్తరదిశగా పయనం సాగించారు. ఆ ప్రయాణం ఎలా సాగిందంటే - ఏదో మహత్తర శక్తి వారిని లాక్కొని పోతున్నదా! అన్నట్లు సాగింది. అలావారు మంత్రముగ్ధనిలా సాగిపోయి, ఒక గుహముందు ఆగిపోయారు. దట్టమైన పొదలతో కప్పబడిన ఆ గుహకు ముఖద్వారం కనిపించటం లేదు. ఆ పొదలను చీల్చుకుంటూపోతే తప్ప గుహలోనికి చేరటం కష్టం. ఆ విధంగా పోయినట్లైతే శరీరమంతా చీరుకుపోవటంఖాయం. కాని విచిత్రం! దేవగిరి స్వామి అతిసునాయాసంగా గుహలోనికి చొచ్చుకుపోయారు. వారి శరీరానికి కొద్దిపాటి గాయం కూడ కాలేదు.

ఆ విధంగా వారు గుహలోనికి వెళ్లి చూచారు. ఆశ్చర్యం! అక్కడ ఒకానొక తేజస్వి ధ్యానమగ్నుడై కనిపించాడు. ఎక్కడినుండో మధురమైన స్వరంతో

అన్ని దిక్కులనుండి మంచి భావములు మమ్ము చేరుగాక - |°°ÖQÞ^ÎO.

"ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

– అంటూ గాయత్రీ మహామంత్రాన్ని చదువుతూన్నట్లు వినిపిస్తోంది. ఆయన చుట్టూ కలయచూచారు. ఎక్కడా ఎవరూ కనిపించలేదు. ధ్యానమగ్నుడైన మహర్షి తప్ప ఎవరూ లేరక్కడ. భ్రమపడుతున్నానా? కాసేపు ఆలోచించారు. రెండు చెవుల్లో వ్రేళ్లుపెట్టి త్రిప్పుకున్నారు. మళ్ళీ అదే మధుర స్వరం. అదే మహామంత్రం. అది భ్రమకాదని తేలిపోయింది. వెనుదిరిగి పోదామనుకున్నారు. కాని ఎవరో కాళ్లను బంధించి ఉంచినట్లు నిలబడిపోయారు.

ఆ స్థితిలో గంటన్నరకాలం గడిచిపోయింది. ఆయన అలాగే అచేతనంగా చూస్తూ నిలబడి పోయారు. ఇంతలో మెల్లమెల్లగా కళ్లుతెరచిన మహర్షి దేవగిరిస్వామిని దగ్గరకు రమ్మన్నట్లుగా సైగ చేశాడు. బ్రహ్మానందంతో దేవగిరిస్వామి మహర్షి దగ్గరకు వెళ్లారు. వినమ్రంగా నమస్కరించి నిలబడ్డారు. మహర్షి ప్రేమతో బాలుని శిరస్సుపై చేయిఉంచి, ఆప్యాయంగా వెన్నునిమిరారు. "వచ్చావా నాయనా? ప్రయాణం సుఖంగా సాగిందా? ఏమీ కష్టం కలుగలేదు కదా?" – అంటూ కుశల ప్రశ్నలు వేశాడు. "నీ మనో వ్యాకులతను గమనించిన గాయత్రీ మాత. నిన్ను అనుగ్రహించింది. ఆమె ఆజ్ఞానుసారమే నిన్ను ఇక్కడకు పిలిపించాను" – అంటూ యజ్ఞకుండాన్ని జ్వలింపచేశాడు. దానికెదురుగా బాలుని కూర్చుండబెట్టి, గాయత్రీ మహామంత్రాన్ని జపింపచేశాడు.

కొన్నిదినాలు దేవగిరిస్వామి మహర్షి సన్నిధిలో గడిపారు. ఆయన ప్రతిరోజూ గుహనుండి బయటకు వెళ్ళి అక్కడదొరికిన కందమూలాలు తెచ్చి పెట్టేవాడు. కాని ఒక్కరోజు కూడతాను తినలేదు. త్రాగలేదు. మలమూత్ర విసర్జన చేయలేదు. స్నానపానాదులసలేలేవు. మాటల మధ్యలో తెలిసిన విషయమేమంటే – ఆయన వయస్సు నాలుగువందల సంవత్సరాలని, ఆయన నిరంతరం గాయత్రీ మహామంత్రాన్ని జపిస్తూ ఉంటారని, దేవగిరిస్వామి ఆనందానికి, ఆశ్చర్యానికి అంతేలేదు.

ఒక రోజు మహర్షిబాలుని దగ్గరకూర్చుండపెట్టుకుని చెప్పాడు –

"నాయనా! ప్రపంచంలో మనకు లభించని వస్తువంటూ లేదు. కాని మనస్సును స్వచ్ఛంగా ఉంచుకోగలిగి నప్పుడే మనం వాటివల్ల ప్రయోజనాన్ని పొందగలుగుతాం. నీవు నీలో ఉన్న సందేహాలను విడనాడి ధైర్యంగా ఆత్మోన్నతిని సాధించు. అప్పుడు నీ లక్ష్యం సంపూర్ణంగా సిద్ధిస్తుంది. లక్ష్యశుద్ధితో గాయత్రిని ఉపాసించు. సాధ్యమైనంతమందికి గాయత్రి మహామంత్రదీక్ష నివ్వు. నీ ఆత్మబలం ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతుంది. ఈశ్వర సాక్షాత్కారం లభిస్తుంది."

ఆయన మరునాడు బాలుని చేయి పట్టుకుని మంచుకొండల మీదికి నడిపించుకుని పోయాడు. బాలునికి ఆ మంచుయొక్క చల్లదనంకాని, నడకలో ప్రయాసగాని ఎంతమాత్రం బాధించలేదు. త్రోవలో అనేక విశేషాలు చూపించాడు. అనేక మంది మహాత్ములను పరిచయం చేశాడు. సూక్ష్మరూపాన్ని ధరించడం, ఆకాశగమనం మొదలైన సిద్ధులను వారంతా చూపించారు. అదంతా గాయత్రీదేవి అనుగ్రహమేనని మహర్షి వివరించాడు.

చివరగా మహర్షి బాలుని చేరదీసి హెచ్చరిస్తూ ఇలా వీడ్కోలు పలికాడు –

"నాయనా! దేవగిరీ! నీవు ఇంకెప్పుడూ ఇక్కడకు వచ్చేప్రయత్నం చేయకు. నేను తపస్సు చేసే స్థలాన్ని నీవు గుర్తించలేవు. వెదకవద్దు, భక్తితో గాయత్రిని ఉపాసించు. ఇతరులచేత చేయించు. నీజన్మ సఫలమౌతుంది."

గురువుగారి నుండి ఆశీర్వాదం తీసికొని దేవగిరిస్వామి తిరిగి వచ్చారు. వేలాది శిష్యులను తయారు చేశారు.

H H H

**అన్నాన్ని, విద్యను, వైద్యాన్ని అమ్ముకోవడంతో మన సంస్కృతి క్షీణిస్తూవచ్చింది.**

బోధకథ

# అంతా ఆ పైవాడి కృప

జీవితంలో కొన్నిసార్లు ఎటువంటి సంఘటనలు జరుగుతాయంటే – వాటిని చూడగానే "చంపేవాడికన్నా రక్షించేవాడే గొప్ప" అంటాము. మనిషి చనిపోవలసి ఉండి కూడా ప్రతిసారీ అలౌకిక పద్ధతుల ద్వారా రక్షింపబడినపుడు – పరమాత్ముడు తోడుంటేవాళ్ళని ఎవరు చంపగలరు? – అనే నిర్ణయం చేస్తాము.

1950 నాటి సంగతి. కొరియా యుద్ధంలో ప్రతిఘటించటానికి అమెరికా వాయుసేన సహాయాన్ని అర్థించటంతో కొన్ని విమానాలను కొరియా పంపించారు. విమానాలు నడిపేవారిలో 'మేథ్సన్' అనే యువకుడు కూడా ఉన్నాడు. అతను అప్పుడే లెఫ్టినెంట్ పదవిలో ఉన్నాడు. అతనికి ఎటువంటి యుద్ధానుభవమూ లేదు. కానీ ధైర్యానికి మాత్రం కొదువలేదు.

ఇతర విమానాలతో పాటు రోజూ కొరియాపై గస్తీ చేసేవాడు. అలానే ఒకరోజు ఇతర విమానాలతో పైన ఎగరసాగాడు. మేథ్సన్ విమానం మిగతా నలుగురి విమానాలకంటే ముందుకు వెళ్ళసాగింది. అలా వెళుతూనే అతని దృష్టి "ప్యాంగ్‌యోంగ్" విమానాశ్రయం పై పడింది. అక్కడ రెండు యుద్ధవిమానాలు ఎగరటానికి సిద్ధంగా ఉన్నాయి. అవి యుద్ధానికి సిద్ధమవుతున్నాయని అర్థం చేసుకోవటానికి అతనికి ఎక్కువ సమయం పట్టలేదు. వెంటనే అతని మనసులో వాటిని ఎగరటానికి ముందే ఎందుకు నాశనం చేయకూడదు అనే ఆలోచన వచ్చింది. ఈ ఆలోచన రాగానే దానిని కార్యరూపంలో పెట్టటానికి పథకాలు వేయసాగాడు. కాని ఈ మధ్యలోనే ఒక పొరపాటు జరిగింది. అతడు తాను శత్రువుల ప్రాంతంలోకి వచ్చాననే విషయాన్ని, శత్రువులు తమ కోసం కాచుకొని ఉన్నారనే సంగతిని మర్చిపోయాడు. ఈ అజాగ్రత్తే ఆపదలకు దారి తీసింది.

అతను ఏదో ఒకటి చేసేలోపే అతని విమానానికి గట్టిదెబ్బ తగిలింది. మేథ్సన్ వెంటనే తాను శత్రువుల వలలో చిక్కానని. ఈ దెబ్బ శత్రువుల ద్వారా విడువబడిన గుండ్ల మూలంగానే అని అర్థం చేసుకున్నాడు. అతని అనుమానం నిజమైంది. ఈ దెబ్బతో విమానం కంపించసాగింది. కంపించటం ఆగగానే విమానం రెండు ముక్కలవటం అతను చూసాడు. వెనుకభాగం వేగంగా క్రిందపడుతుంటే ముందు భాగంలో అతను ప్రయాణిస్తూనే ఉన్నాడు.

ఆ దృశ్యం చూడగానే ముందు అతను భయపడ్డాడు కాని అంతలోనే తేరుకొని పరిస్థితికి అనుకూలంగా పోసాగాడు. కాక్‌పిట్ నుంచి క్రిందకు పరిశీలించి చూడసాగాడు. శత్రువులు సిద్ధంగా ఉన్నారు. అతను విమానాశ్రయం పైనే చక్కర్లు కొట్టసాగాడు అటువంటి నిస్సహాయ పరిస్థితులలో అతను ఇంకేం చేయగలడు. అతను ఏమి ఆలోచించలేక పోతున్నాడు. అప్పుడే ఒక గుండు అతని క్యాబిన్‌కు తగిలింది. అతడు ఒక ప్రక్కకి ఒరిగిపోయాడు. సర్దుకునేలోపే రెండవ గుండు దూసుకు వచ్చింది. ఈ దెబ్బతో క్యాబిన్ రెండు ముక్కలయింది.

దురదృష్టవశాత్తు అతను క్రింద పడసాగాడు. అతని పారాచూట్ పాడయిపోయింది. అందువలన దానిని ఉపయోగించలేకపోయాడు. క్రిందపడి నేలకి తగిలేటప్పటికి కొంచెం సేపు స్పృహ తప్పిపోయాడు. కానీ తొందరగానే మేలుకున్నాడు. పారిపోవటానికి లేచేటప్పటికి అతని మీద గుండ్లవర్షం పడసాగింది. మేథ్సన్ క్రిందపడి ఉన్న విమానం వెనుకభాగంలో దాక్కున్నాడు. శత్రువులు అతని వైపురాసాగారు.

ప్రేమ తెలియని మనస్సు ప్రేతభూమి – H>C~¡°.

మృత్యువు మళ్ళీ ఒకసారి అతని ముందు నిలబడింది. అతను పూర్తిగా నిశ్చేష్టుడైనాడు. అంతలో విమానంలో మంటలు వచ్చి అది పేలిపోయింది. మంటలు చూసి శత్రువులు వెనక్కి తగ్గారు. అదే సమయంలో మేథ్సన్‌కు పారిపోవటానికి వీలు చిక్కింది.

అతను శక్తి కొలది పరుగెత్తసాగాడు. శత్రువులు అతనిని వెంబడించసాగారు. చివరికి కాపాడుకోవటానికి ఏదారీ లేకపోవటంతో అతడు ఒక అడవిలో పొదలో దూరి మోకాళ్ళ మీద నుంచున్నాడు. మృత్యువు మరొకసారి అతని తల మీద తిరగసాగింది. గుండ్లు అతని మీదుగా వెళ్ళసాగాయి. అవి ఎప్పుడైనా అతనికి ప్రాణహాని కలుగచేయవచ్చు.

అకస్మాత్తుగా అంతా నిశ్శబ్దం అయిపోయింది. మాథ్సన్ మొదట్లో దానిని శత్రువుల పన్నాగంలా భావించాడు. చాలా సేపటివరకు ఎటువంటి శబ్దం రాకపోవటంతో, నిలబడి శత్రువులను అంచనా వేస్తున్నాడు. అంతలో ఒక అమెరికా విమానం అతని తల మీదుగా తిరగటం అతని కంటబడింది. అతను ఆనందంతో గంతులు వేసాడు. వెంటనే పొదల్లోంచి బయటకు వచ్చి చేతులు ఊపుతూ పిలువసాగాడు. హెలికాప్టర్ వెంటనే క్రిందకు వచ్చి మేథ్సన్‌ను కూర్చో బెట్టుకొని మృత్యుముఖం నుంచి అతనిని సురక్షితంగా బయటకు తీసుకువెళ్ళింది.

తరువాత అందరూ “భగవంతుని అనుగ్రహం లేకుంటే మేథ్సన్ బ్రతకటం అసంభవం” – అన్నారు. ఏ వ్యక్తి అయినా అనేకసార్లు మృత్యువుకి ఎదురీది సురక్షితంగా బయటకు వస్తే – అది భగవంతుని కృప కాక మరేమిటి ?

H H H

## అదృష్టబీజాలు పురుషార్థంలోనే

సక్‌డాల్ – పుత్రుడు కుమ్మరి పని చేస్తుండేవాడు. అతని కుండల వ్యాపారం బాగానే సాగుతుండేది. గోశాలకుని అనుచరుడు కావటం చేత అతడు అదృష్టాన్ని నమ్ముకుని ఉండేవాడు. ‘జరిగేది ప్రతిదీ విధివశాత్తు జరుగుతుంది, మానవ ప్రయత్నం అంటూ ఏమీలేదు’ అని అతని విశ్వాసం.

ఒక పర్యాయం భగవాన్ మహావీరుడు ఆ త్రోవలో వెడుతూ అతని ఇంటి వద్ద ఆగాడు. సంభాషణ సాగింది. ఆ సందర్భంగా ఆయన అడిగాడు, ‘సోదరా, ఒక విషయం చెప్పు. నీ వద్ద మట్టి కుండలు తయారవుతున్నాయి కదా. ఇవన్నీ ఎవరు తయారుచేస్తున్నారు?’ సకడాల్ – పుత్రుడు, ‘అంతా విధి నియమానుసారం జరుగుతోంది. పరిస్థితులు అలా ఏర్పడతాయి. అలా జరిగి పోతుంది’ మహావీరుడు మరల అడిగాడు, ‘సరే కాలిన నీ కుండను ఎవరైనా వచ్చి పగుల కొడితే?’ ఆ కుమ్మరి కొంచెం సంకోచించి, ‘అదెలా జరుగుతుంది? నాకు అపకారం చేసే వారెవరుంటారు?’ మహావీర స్వామి మరల అడిగాడు, ‘ఎవడైనా దుష్టుడు వచ్చి నీ భార్యపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తేనో?’ ఇది వింటూనే సకడాల్ – పుత్రుడు కోపంతో ఊగిపోయాడు. ‘ఎవడు వాడు, నేనుండగా ఎవడైనా నా భార్యవంక కన్నెత్తి చూడగలడా? వాడి ప్రాణాలు తీయనా?’ మహాపురుషుడు చెప్పాడు, ‘కాని అతని దోషం ఏముంది? జరిగేది అంతా విధి నియమానుసారం జరుగుతుంది కదా!’ సకడాల్ పుత్రునికి జ్ఞానోదయమయింది. అదృష్టం మీద ఆధారపడే అతని భావాలు మాయమైనాయి. వినమ్రభావంతో అతడన్నాడు, ‘లేదు, భగవాన్, మీరు చెప్పింది నిజం. అదృష్టానికి బీజాలు పురుషార్థంలోనే ఉన్నాయి’

**అన్నింటికీ నేను నేనంటావు. ముందు ఆ నేను ఎవరన్నది తెలుసుకో – ~¡=°} =°,¬ìiÂ.**

ధారావాహిక : గాయత్రీ మహావిజ్ఞానం- 16

# మహాప్రాణముల, లఘుప్రాణముల పాత్రలు - 2

ఉదాన ప్రాణము యొక్క నివాసము కంఠము. ఇది సంపదయొక్క, సమృద్ధియొక్క స్థానము. లక్ష్మీదేవి యొక్క కేంద్రము కంఠకూపమందలి "స్ఫుటా" గ్రంధిగా తెలుపబడింది. లక్ష్మీపూజ ఈ స్ఫుటయొక్క ఉత్తేజముచే నిర్మితమై కంఠమందు స్వర్ణ భూషణములు ధరింపబడుచున్నవి. స్ఫుటపై ధాతువుల యొక్క, రత్నముల యొక్క ప్రభావము పడుతుంది. అందువలన తెలిసినవారు గళమునందు రత్నఖచిత భూషణములు (రత్నములు పొదిగిన నగలు) మాలలు తయారుచేసి ధరిస్తారు. వాని సూక్ష్మ పరిణామము లాభదాయకంగా ఉంటుంది.

ఉదానము యొక్క పరిపూర్తి వలన మనుష్యునికి ఏ యోగ్యతలు, సామర్థ్యము, శక్తులు, విశేషములు, చాతుర్యము ప్రాప్తమగుచున్నవో వానికి కారణము సాంసారిక ఆవశ్యకతగల వస్తువులు ప్రచురమాత్రముగా (గణనీయముగా) లభించుటయే. తృష్ణకు అంతు లేదు. కుబేరునికి కూడా ధనదాహం తీరదు. కాని జీవనోపయోగములైన వస్తువులు ఉదానముయొక్క సామర్థ్యము వలన లభించవు. ఎవనియందు స్ఫుటాగ్రంధి జాగృతమై ఉండునో అతడభావముచే (లేమిచే) బాధింపబడడు. అవసరమైనప్పుడల్లా అవసరమైనంతవరకూ వానికి సర్వమును లభించును.

"దేవదత్త" సూక్ష్మప్రాణము. ఆధ్యాత్మిక సంపదలకు స్వామి. అష్టసిద్ధులు, నవనిధులు దేవదత్తమునకు సంబంధించినవి. శాప, వరదానములు, దూరదృష్టి, దూరశ్రవణము, అణిమ, మహిమ, లఘిమ మొదలగు చమత్కారములకు కేంద్రమిదియే.

ధనికులు, సంపన్నులు, పెద్దమనుషులు, వ్యాపారస్తులు, ధనికులు, లక్ష్మీపతులు కావటానికి ఎటువంటి గృహంలో జన్మించాలి, ఎటువంటి ఆకస్మిక సహాయం లభించాలి. అనేది ఉదాన ప్రాణముతో శక్తివంతమైన వానికి కరతలామలకము. ఈ ప్రాణము నిర్బలమైతే లక్ష్మి అతనివద్ద నిలువదు. కష్టాలపైన కష్టాలు, నష్టాలపైన నష్టాలు వస్తాయి. కొద్దికాలంలోనే నిర్ధనుడు, దీనుడు, హీనుడు కావడం తథ్యము.

స్ఫుట జాగృతమై ఉన్నంతకాలము ఎంత హాని జరిగినా దారిద్ర్యం రాదు. కారణం స్ఫుటయందు ఉదాన ప్రాణము యొక్క సంపర్కముచే అటువంటి ఒక స్ఫురణ ఉత్పన్నమవుతుంది. అది అదృశ్యలోకముల యందు దాచబడియున్న భవిష్యత్తు యొక్క పరిచయాన్ని కలిగిస్తుంది. అది (ప్రకాశం) అజ్ఞాతరూపమున అనాయాసముగా అభ్యాసంకావడం వలన ఈ పనిచేయవద్దు, హాని సంభవిస్తుంది అని తెలుస్తుంది. ఒక అజ్ఞాత శక్తి అతనికి దారిచూపినట్లు అవుతుంది. ప్రమాదములనుండి రక్షిస్తుంది ముందుకుపోవడానికి మార్గాన్ని సుగమంచేస్తుంది. కఠిన పరిస్థితులలో సహాయాన్ని అందిస్తుంది. అందువలన మునిగి పోయే ఓడకూడ ఒడ్డుకు చేరుతుంది. ఉదానము ద్వారా చైతన్యవంతమైన స్ఫుటను శరీరవాసినియైన లక్ష్మిగా పిలుస్తారు.

ఎవని కంఠకూపమందు దేవదత్తము ప్రబుద్ధమగునో అట్టి పురుషుడు చమత్కారియైన పరమసిద్ధ పురుషుడు కాగలడు. అతడు తలచినంతనే ప్రాణబలముచేత అద్భుతమైన శాంతి ఉత్పన్నము చేయగలడు.

వ్యానము యొక్క స్థావరము మస్తిష్కము యొక్క మధ్య భాగము. అది తక్కిన నాలుగు ప్రాణములను నియంత్రించును. రెండు చెవుల మధ్య ఒక గీతను గీసి, ఇంకొక రేఖను భ్రూమధ్యము నుండి శిరస్సు వెనుక భాగమునకు గీస్తే, ఆ రెండు కలిసే చోటు త్రికుటి అని పిలువబడుతుంది. ఇది వ్యానమునకు స్థానము. దీని సహాయకముగా "ధనుంజయము" ఉంటుంది. వ్యానమును కృష్ణునిగా, ధనుంజయుని అర్జునునిగా పిలుస్తాము. ఈ త్రికుటియందు యుద్ధస్థలియందు కృష్ణార్జున

**గుణంలేని కలిమి బలం అస్థిరం.**

సంవాదరూపిణియగు గీతయొక్క ఆవిర్భావము జరుగును. మధ్య మస్తకమందు శత దళకమలము నందు అవస్థిత మగు ఏ అమృత కలశమును గూర్చి యోగశాస్త్రమందు వర్ణింపబడినదో అది వ్యానము యొక్క, ధనుంజయము యొక్క ప్రసాదముగ గ్రహింపనగును.

వ్యానము ప్రబుద్ధమైనంతనే ఋతంభరా ప్రజ్ఞయను ఉన్నత విచారధార జీవుని ఆత్మకళ్యాణము దిశకు గొనిపోవును. సత్కర్మ, శుభసంకల్పము, సత్ప్రవృత్తి మొదలైన దైవీ గుణ కర్మ, స్వభావముల యొక్క ప్రకాశము వ్యానము వలన జరుగును. ఆత్మసాక్షాత్కారము ఈశ్వరదర్శనము, బ్రహ్మప్రాప్తి, దివ్యదృష్టి, సమాధులకు, కేంద్రము వ్యానము. వ్యానమునే గరుడుడని అందురు. భగవానుని వాహనము గరుడుడు. ఎవనియందు వ్యానము జాగృతమగునో అతని మానసమందు పరమాత్మ యొక్క ప్రత్యక్ష వికాసము పరిలక్షితమగును.

మస్తిష్కమందు అనేక శక్తులున్నాయి. వానిద్వారా మనుష్యుడు తన సర్వోన్నత ప్రధానమగు సిద్ధిని పొందగల్గును. విశ్వమందు ఎందరో మహాపురుషులైనారు. వారియొక్క అద్భుత మానసిక ప్రతిభ, ప్రజలను ఆశ్చర్యచకితులను చేసింది. ఆ ధనుంజయ ప్రాణవికాసము యొక్క చమత్కారము. మస్తిష్కము అనేక శక్తులకు అవాసము వ్యవస్థాశక్తి, గ్రహణశక్తి, నిర్ణయశక్తి, రచనాశక్తి, ఆమోదశక్తి, ఉపక్రాంతశక్తి, అనువర్తనశక్తి మొదలయిన అగణితశక్తులు మస్తిష్కమందు నిండి ఉన్నాయి.

అన్ని విధములైన మంచి, చెడు, తుచ్ఛ, మహత్తర శక్తుల యొక్క బాండాగారము మస్తిష్కము. ఈ భాండాగారమందలి సువ్యవస్థ, అవ్యవస్థలకు కారణము ధనుంజయ ప్రాణము. అందు కొంచెం గడబిడ జరిగితే మనుష్యుని యందు అనేక మానసిక వికృతులు ఉత్పన్నమవుతాయి. అట్టివారు మూర్ఖులు, మంద బుద్ధులు, చింతా క్రాంతులు, దుఃఖితులు అయి ఉంటారు. కొందరు వ్యక్తుల యొక్క మస్తిష్కీయ వికాసము జరిగినపుడు వారి వ్యానము చక్కబడి, ధనుంజయము జాగృతమై పని ప్రారంభిస్తుంది.

దశప్రాణములను నిద్రాస్థితి నుండి జాగృత మొనర్చి, వానియందు ఉత్పన్నమయిన దుష్ట ప్రవృత్తులను నివారించుటకు ప్రాణశక్తిపై సంపూర్ణ అధికారమును పొందుటకు ప్రాణశక్తిని గూర్చి తెలిసికొనుట అత్యవసరము. ఈ విద్య తెలిసినవారు ప్రాణసంబంధ న్యూనత, వికృతుల కారణంగా ఉత్పన్నమయ్యే కష్టములను, దుఃఖములను పొందరు.

H H H

## సాహసాన్ని వదలవద్దు

జర్మనీ జరిపిన దురాక్రమణకు వ్యతిరేకంగా చెక్ ప్రజలు పోరాడుతున్నారు. వారు తమ మాతృభూమిని రక్షించే నిమిత్తం ప్రాణాలు వదలటానికి సిద్ధంగా ఉన్నారు. జర్మనీ సైన్యం సంఖ్యలో ఎక్కువగా ఉన్నప్పటికీ విజయం పొందలేక పోతోంది.

చెక్ జనరల్ హాట్‌మన్ యుద్ధంలో బాగా గాయపడ్డాడు. మరణిస్తూ ఆయన తన సహచరులతో చెప్పాడు, 'నా మరణానంతరం నా చర్మాన్ని ఒలవండి. దానిని ఒక డాల్‌కు చుట్టండి. దాంతో చెక్ సైన్యం అంతటిలో ప్రకటన చేయండి. ఎవ్వరూ సాహసాన్ని వదలవద్దు. అంతిమ విజయం చెక్ సైన్యానికే లభిస్తుందని చెప్పండి.'

జనరల్ హాట్‌మన్ యుద్ధంలో వీరగతిని పొందాడు. ఆయన చివరి కోరిక ప్రకారం ఆయన శరీరం మీద చర్మంతో డోలు తయారు చేశారు. దానిని మ్రోగిస్తూ ప్రకటించారు, 'ఎవరూ సాహసం వదలవద్దు. అంతిమ విజయం మనదే.'

ఈ ప్రకటన విని చెక్ సైనికులలో ఉత్సాహం వెల్లివిరిసింది. వారు సాహసంతో ముందుకురికారు. జర్మన్ సైన్యంతో తలపడ్డారు. చెక్ సైన్యానికి విజయం లభించింది. దేశభక్తి, పరాక్రమం ఉన్న చోట అద్భుత కార్యాలు జరుగుతాయి. పరాక్రమం వల్ల అపజయం జయంగా మారుతుంది.

**ఆవేశం శక్తి కాదు. సహనమే శక్తి.**

## ధారావాహిక : నా స్మృతిపథంలో గురుదేవులు-4

# నిజమైన బ్రాహ్మణులపై గురుదేవులు

ఒకరోజు నేను అఖండజ్యోతి సంస్థాన్‌కు వెళ్లాను. గురూజీ అక్కడ నుండి తపోభూమికి నడచి వెళ్లేవారు. వారితో నేను కలసివెళ్లాను. గాయత్రీమాతకు నమస్కరించి, ఆరుబయట ఎండలో కూర్చున్నాము. అది చలికాలం. అదేరోజు పారిశ్రామికవేత్త ఘనశ్యామ్‌దాస్ బిర్లాగారు అక్కడకు వచ్చి గురూజీకి దగ్గరగా కూర్చున్నారు. వారిరువురూ చాలాసేపు మాట్లాడుకున్నారు. బిర్లాగారు గురూజీతో 'తపోభూమిలో యజ్ఞయాగాదులకు చాలా డబ్బు ఖర్చు అవుతున్నట్లుగా ఉంది. మీరు అనుమతిస్తే 'నేను గూడా సహాయపడగలను' - అన్నారు. బిర్లాగారిని గురుదేవులు ఇలా అడిగారు - "మీకు డబ్బు ఎవరు ఇస్తారు" "భగవంతుడే నాకు యిస్తా"డని బిర్లాగారన్నారు. 'ఆ భగవంతుడు నాకూ తెల్సు. ఆయన్నే నేను ఎందుకు అడగకూడదు'- అన్నారు గురూజీ. బిర్లాగారు మాట్లాడలేక పోయారు. భగవంతునిపై గురూజీకిగల ప్రగాఢ విశ్వాసానికి నేను నమోవాకాలు అర్పించాను. ఆ రోజు నుండి నేనుకూడా ఎవరినీ డబ్బు అడగదల్చుకోలేదు. డబ్బు అవసరం అయితే పరివార్ సభ్యుల నుండి అప్పుగా తీసికొనే వాడిని. తర్వాత తిరిగి చెల్లించే వాడిని. గురూజీ తన ప్రవర్తనతో ఇతరులకు బోధించేవారు.

తపోభూమిలో ఒక చిన్నగదిని యజ్ఞశాలగా వాడుతుండే వారు. ఒకరోజు గురూజీతో బాటు అక్కడ నేను కూర్చుని ఉన్నాను. వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వింటున్నాను. ఒకవ్యక్తి కొంత డబ్బుతెచ్చి గురుదేవులకు ఇవ్వజూపాడు. 'ఈ డబ్బు నేను ఏమి చేసుకుంటా' - అని గురుదేవులు ఆ డబ్బుతో అతనిని తన వెంట రమ్మన్నారు. నేను వారితో వెళ్లాను. ఒక షాపుకు తీసికొని వెళ్ళి కొన్ని రగ్గులుకొన్నారు. చలిలో వణికిపోయే బీదవారికి వాటిని పంచారు. వారిని చూస్తే గురుదేవులకు కళ్లలో నీళ్లు తిరిగేవి. తన దగ్గర ఉన్నవాటిని వారికి పంచేవారు. కట్నపిశాచానికి బలైన కన్యకామణుల వార్తను పత్రికలలో చదివితే వారికి కళ్లలో నీళ్ళు తిరిగేవి. ఈ కట్నాలు అడిగేవారిపై వారికి అమితమైన కోపం వచ్చేది. కట్నపిశాచాన్ని సమాజం నుండి తరిమివేయాలని ఉద్బోధించేవారు. ఆయన ఒక మహోత్తమ విప్లవవీరుడు.

ఒక రోజున గురుదేవులు అజ్ఞాతవాసానికి బయలుదేరారు. 30,40 మంది పరిజనులను పిలచారు. గాయత్రీమందిరానికి వెనుక ఒక హాలులో ఈ పరిజనులు ఉండేవారు. ఇప్పుడు దాన్ని చిన్న చిన్న గదులుగా మార్చారు. ఈ హాలులో గురూజీ ప్రవచనం ఇచ్చేవారు. గురూజీ అజ్ఞాతవాస నిర్ణయం నాకు చాలా బాధ కల్గించింది. మాతాజీ, 'వారిని తమ పని చేసికోనివ్వండి. మీ అమ్మను నేను ఇక్కడే ఉన్నాను కదా' - అని మమ్మల్ని ఓదార్చారు.

### అఖండదీపం - గాయత్రీ సంస్థ కార్యక్రమం

దాబ్రాలో అఖండ దీపాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్నాను. నా భార్యతో సంప్రదించాను. ఆమె అంగీకరించింది. దాంతో నేను అఖండదీపాన్ని వెలిగించాను. ఉదయం, సాయం సంధ్యలలో గాయత్రీ మంత్రజపాన్ని ప్రారంభించాను. 108 పూసలుగల మాలలు 24 ఉదయం, 24 మాలలు సాయంత్రం జపం చేసేవాడిని. గాయత్రీ సంస్థ కార్యక్రమం మీద నాకు చాలా శ్రద్ధ కల్గింది. ప్రతి సాయంత్రం, ప్రజల ఇళ్లకు వెళ్లి జన్మదిన సంస్కారాలు, ఇతర సంస్కారాలు చేయించేవాడిని. ప్రతిరోజూ రెండు మూడు సంస్కారాలు చేయించడం నా విధిగా ఉండేది. నా భుజానికి వ్రేలాడే సంచిలో గురుదేవులు, మాతాజీ, గాయత్రీదేవి పటాలు, హవనద్రవ్యం కావలసిన పాత్ర సామాగ్రి, గురుదేవుల సాహిత్యం వుండేవి. పూజానంతరం స్వస్తివాచకంతో ఇంటిలోనివారిని దీవించేవాడిని.

అభ్యాసపూర్వకంగా స్వేచ్ఛగా మనస్సుకు కళ్లెంవేయడం యోగం - † ³ ¶Q®^Î~¡Å#O.

ఒక ఇంటిలో ఈ పూజచేస్తుంటే, ప్రక్క ఇళ్ల వాళ్లు తమ గృహాలలో కూడా ఈ పూజ చేయమని కోరుతుండేవారు. ఈ రకంగా జన్మదిన సంస్కారాలు చేస్తుంటే, నా అభిమానుల సంఖ్య పెరిగింది. బజారుకు వెళ్తే, జనం లేచి నిలబడి నమస్కరించేవారు. ప్రతివారు గౌరవించేవారు. నా తీరిక సమయాన్నంతటినీ ఈ కార్యక్రమాలకు వినియోగించేవాడిని. నాకు వచ్చిన దక్షిణలను తిరిగి ఉపయోగించేవాడిని. జ్ఞానమందిరాలు స్థాపింపబడ్డాయి ఈ డబ్బుతో గురుదేవుల సాహిత్యాన్ని అందరికీ అందుబాటులో ఉంచేవాడిని. నేను వెళ్ళిన ప్రతిఇంటిలో గురుదేవుల సాహిత్యం చదివేవారు. ఈ పూజారి పాత్రను ఆనందంతో నిర్వహించేవాడిని. ప్రతి ఇంటిలో పాలు, పళ్లు అర్పించేవారు. నా ఆరోగ్యం బాగుపడింది.

దాబ్రానుండి గోపాల్‌మిల్‌కు గ్వాలియర్‌కు వచ్చాను. ఈ రెండు ప్రదేశాలలో నా ఉద్యోగం నిర్వహించేవాడిని. ఎక్కువ సమయం గ్వాలియర్‌లో ఉండేవాడిని. ఇక్కడ కూడా ప్రతి ఇంటికీ వెళ్లి పూజాకార్యక్రమాలు నిర్వహించేవాడిని. అప్పట్లో గాయత్రీ పరివార్ శాఖ అక్కడ లేదు. శ్రీ సత్యనారాయణ పండ్యా (డా။ప్రణవ్ పండ్యా గారితండ్రి) అక్కడ జడ్జిగా ఉండేవారు. గురూజీ ఆలోచనలు తెలుసుకుని వారు ముగ్ధులైనారు. వీలైనప్పుడల్లా వారి వద్దకు వెళ్లేవాడిని. అప్పట్లో న్యాయమూర్తులను కలవడంపై నిషేధం ఉండేది. అయినా, వారు గాయత్రీ సంస్థకు చాలా సహాయపడేవారు. డా။ అమల్ కుమార్ దత్తా (శాంతికుంజ్‌లో ఇప్పుడు పరిజనుడు) గ్వాలియర్‌లో అసుపత్రి నిర్వహించేవారు. గాయత్రీ సంస్థ పని కోసం ఆయన నా దగ్గరకు తన మోటారుసైకిల్‌పై వచ్చేవారు. నేను దాబ్రాలో ఉంటే అక్కడకు వచ్చేవారు. ఆ విధంగా సమయదానం చేసేవారు, కార్యక్రమాలలో పాల్గొనేవారు.

## గురుదేవులు గ్వాలియర్ ఆగమనం

ఒకసారి గురుదేవులు గ్వాలియర్ వచ్చారు. వారికి ఘనస్వాగతం లభించింది. నేను పూజలు, సంస్కారాలు చేసే ఇండ్లలోని వారందరికీ గురూజీ గూర్చి తెలుసు. వారే గురూజీకి స్వాగత సత్కారాలు చేసారు. ఆ రోజుల్లో నేను ఒక కుండీ యజ్ఞం చేయించేవాడిని. గురుదేవులు ప్రవచనం ఇచ్చేవారు. అప్పటి నుండీ గురూజీ గ్వాలియర్ వచ్చినప్పుడల్లా నా దగ్గరే వుండేవారు. గోపాల్‌మిల్లులో దట్టమైన చెట్లమధ్య కూర్చుని, మేము మాట్లాడుకుంటూ ఉండేవారము. వారు తమ ఆలోచనలు వివరించేవారు. గోపాల్ మిల్లులో ఛోటేలాల్ గర్గ్ అనే ఒక ఇంజనీరు ఉండేవారు. ఆయనకు గాయత్రీ సంస్థ పనిబాగా నచ్చింది. ఆయన కొంతభూమి కొనుగోలు చేసి, అక్కడ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు. అక్కడ గాయత్రీ సంస్థకు కొంత స్థలం దానం జేశారు. ఇప్పుడు అక్కడ గాయత్రీ శక్తిపీఠం, గాయత్రీ దేవి దేవాలయం ఉన్నాయి. ఆ కాలనీకి గాయత్రీ కాలనీ అని నామకరణం చేసారు. ఒక రోజున గురూజీ 'నాయనా, ఇప్పుడు నీ అవసరం నాకు ఉంది. ఈ భౌతిక వ్యాసంగాలు విడిచిపెట్టు' – అన్నారు. 'కాని గురుదేవా! నాకు ఇంకా బాధ్యతలు ఉన్నాయి. నా పనులు పూర్తి చేసుకుని, నా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి మీ దగ్గరకు తప్పకుండా వస్తాను' – అన్నాను. నా రాజీనామా ఆమోదించబడిన తర్వాత, నేను ఉండే ప్రదేశంలోనే ఒక ఇల్లుకొని అఖండదీపాన్ని అక్కడకు చేర్చాను. మాపెద్ద కుమారుడు 'రామ్' ఇంకా చదువుకుంటున్నాడు. వాడు టీవి, రేడియో రిపేరు చేయడం నేర్చుకున్నాడు. అందుకని చదువుమాన్పించి, ఒక షాపు పెట్టించాను దౌలత్‌గంజిలో. ఇకనేను మథురకు వస్తున్నట్లు గురూజీకి లేఖవ్రాశాను. గురూజీ నుండి జాబువచ్చింది. 'నీవు రావద్దు. నిన్ను తీసికొని రావడానికి నేనే అక్కడకు వస్తున్నాను' – అని. దానికి ఒక ముహూర్తం నిర్ణయించారు. ఈ విషయం తెలిసిన గ్వాలియర్‌లోని పరివార్ సభ్యులు పదకొండు కుండీల యజ్ఞం ఏర్పాటు చేసి, భీండ్, మొరేనా, శివపురి మున్నగు ప్రదేశాలలోని గాయత్రీ సంస్థలకు ఆహ్వానాలు పంపారు. అది ఒక మంచి ఉత్సవం, గురూజీనాతో మూడురోజులు ఉన్నారు. ఎప్పుడూ అఖండదీపం వద్దే కూర్చుని ఉండేవారు. మూడోరోజు,

**వివేకం సన్నగిల్లినప్పుడు ప్రారంభమై పశ్చాత్తాపంతో అంతమవుతుంది ఆగ్రహం.**

దీపంలో నేయి పోయవద్దని చెప్పారు. దాని జ్వాలను మథురలోని అఖండ దీపంలో విలీనం చేసానని చెప్పారు. తర్వాత గ్వాలియర్ పరిజనులు మంచి వీడ్కోలు ఇచ్చారు. నా చిన్నకుమారుడు సతీష్ ఇంకా చదువుకుంటున్నాడు నేను గురూజీతో మథుర వచ్చాను. ఘీయామండీకి వచ్చి కూర్చున్నాను. ఒక పాతమంచంపై గురూజీ నడుం వాల్చారు. నేను అప్పుడు గురూజీతో, 'నేను చదువులేని వాడిని, నాచిన్నతనంలోనే నా తల్లిదండ్రులు పోయారు. నా ప్రయత్నంతోనే కొద్దోగొప్పో చదువుకున్నాను' – అన్నాను. గురూజీ నవ్వి 'కబీరు దాసు చదువుకోలేదు' – అన్నారు. 'అయితే ఇప్పుడు నేను చేయవలసిన పని ఏమిటి? పూజా సంస్కారాలు లాంటివి ఏమైనా చేయాలా' – అని అడిగాను. 'అవేమీ అక్కరలేదు. నీ శరీరం, బుద్ధి, తెలివితేటలను నా ఆలోచనలను ప్రచారం జేయడంలో నియోగించు' – అన్నారు. నా ప్రావిడెంటు ఫండు డబ్బును గురూజీకి అందజేసాను. ఆ డబ్బును గురూజీ మాతాజీకి ఇచ్చారు. దాన్ని తీసుకుని మాతాజీ, 'బిడ్డా! ఇది ఎవరి డబ్బు' – అని అడిగారు. 'అమ్మా, అది మీది' – అన్నాను. 'నేను ఈ డబ్బును నా ఇష్టం వచ్చిన చోట, ఖర్చు చేస్తాను' – అన్నారు. 'అమ్మా దాన్ని మీ ఇష్టం వచ్చినవారికి ఇవ్వవచ్చు – నా కుమారులకు తప్ప' – అన్నాను. గురుదేవులు నవ్వి, 'దాన్ని అలాఉంచు' – అన్నారు. 'ఈ డబ్బు సంగతి ఎవరికీ చెప్పవ'ద్దని గురూజీని కోరాను. అయినా ఆ విషయాన్ని గురూజీ 'యుగనిర్మాణ యోజన' పత్రికలో ప్రకటిస్తూ, నేను ఈవిషయాన్ని ఎవ్వరికీ చెప్పవద్దన్న విషయం కూడా వ్రాశారు.

తర్వాత నా నివాసం తపోభూమికి మారింది. అక్కడ నేను చాలా జబ్బు పడ్డాను. నీళ్లవిరోచనాలు, వాంతులు, జ్వరంతో బాధపడ్డాను. మాతాజీ వచ్చి నాబట్టలు ఉతికి, టీ కాచి ఇచ్చేవారు. కొన్నిరోజులు ప్రతిరోజూ నన్నుచూడటానికి రెండుసార్లు వచ్చేవారు. నాకు చాలా బాధ కల్గేది. వారికి సేవజేయడానికి నేను వస్తే, మాతాజీ చేత నేను సేవచేయించు కుంటున్నాను. నేను బాగాలావుగా ఉండేవాడిని. ఒక్కోసారి పెద్దవాంతి అవుతుండేది. నేను సగం చనిపోయాను. ఒక్క అడుగు కూడా వేయలేని పరిస్థితి. గురూజీవచ్చి, నన్ను శుభ్రపరిచేవారు. ఆ ప్రదేశాన్ని శుభ్రం చేసేవారు. నేను గురూజీతో 'నన్ను నాకుమారుని వద్దకు పంపండి. నాకు నయం అయిన తర్వాత తిరిగి వస్తాను' – అన్నాను. ఒకరోజు మహేశ్ సక్సేనా (మాయావర్మగారి భర్త) గ్వాలియర్ నుండి వచ్చారు. వారితో నేను గ్వాలియర్ వెళ్లాను. ఆ సమయంలో 'రామ్'షాపు బాగా నడవడం లేదు. నేను వెళ్లినందున నా మందులకూ వాటికీ వాడి ఖర్చు పెరిగింది. అందుచే రామ్ ఒక పత్రికా ప్రకటన ఇచ్చాడు – ఇండ్లవద్దే టివి, రేడియోల రిపేర్లు చేస్తానని. ఈవిధంగా ఖర్చులు నెట్టుకువస్తున్నాడు. 'ఖుర్జా'లో నాఅల్లుడు డాక్టరు. నా ఆరోగ్యం బాగాలేని సంగతి అతనికి వ్రాసి, వెంటనే గ్వాలియర్ రమ్మని పిలిచాడు రామ్. అతను గ్వాలియర్ వచ్చి, నాపరిస్థితి చూసి, చాలా అసంతృప్తి చెందాడు. 'ఈయన్ని బాగుచేయడం కష్టం. అన్ని సౌకర్యాలు ఉన్న మిల్లువదిలి, ఏ సౌకర్యమూలేని గాయత్రీ తపోభూమికి వెళ్లవలసిన అవసరం ఏముంది' – అన్నాడు. నాకు మందులు, ఇంజక్షనులు ఇస్తూ 'వైద్యం' ప్రారంభించాడు. పక్షం రోజులు ఉన్నాడు. నా ఆరోగ్యం కుదుటపడింది. భోజనం చేయడం ప్రారంభించాను. ఆ సమయంలో రామ్‌కు గురూజీ నుండి లేఖ అందింది. తండ్రి విషయంలో రామ్ తీసుకున్న జాగ్రత్తలకు గురూజీ సంతోషించారు. త్వరలో నయం అవుతుందని ఆశ్వాసించారు. మెల్లిమెల్లిగా నా ఆరోగ్యం కుదుటపడింది. బాగా నయం అయిన తర్వాత మథురకు జేరాను. గురూజీ అన్నారు – 'బట్టలకు రంగువేయాలంటే వాటిని బాగా ఉతకాలి. అప్పుడే వాటికి రంగు అంటుకుంటుంది. ఇప్పుడు నీ శరీరాన్ని గాయత్రీ మాత శుభ్రపరిచింది. నీ శరీరం తేలిక అయింది'. 'అవును గురూజీ ఇదివరకుకన్నా నా శరీరం ఇప్పుడు తేలికగా ఉంది' – అన్నాను. అప్పటి నుండీ గురూజీ ప్రకృతి వైద్యంతో నన్ను, నా ఆరోగ్యాన్ని బాగుపరచారు.

H H H

**ఆత్మబోధను మించిన అభ్యుదయం లేదు – q" ÍH>KÇ¶_"=°}÷.**

## ధారావాహిక : మిత్రమా! తెలుసుకో ఆత్మను-5

# ఆత్మాన్వేషణలో ఇహమూ, పరమూ

ఆత్మను ఎందుకు వెతుక్కోవాలి? దానిని గురించే ఎల్లప్పుడూ ఎందుకు ఆలోచించాలి? ఈ ప్రశ్నలకు జవాబొక్కటే! ఈ జగత్తు యొక్క నిజమైన తత్త్వం ఆత్మయే. కనుక, అది ముసలితనం, చావులేనిది, శోకమెరుగనిది, నిత్యమైనది, నశించనిది. దానికి చెందిన జ్ఞానం కలుగగానే మనిషి దానివలెనే భయం, శోకం, చింత, మరణ ధర్మాలనుంచి విముక్తి పొందుతాడు, అజరుడై, అమరుడై ప్రాపంచిక వ్యక్తులను, ప్రపంచంలో కలిగే అనుభవాలకు అతీతుడై స్థిరంగావుండే, నశించని పదవిని పొందుతాడు. ఈ మరణించే మనిషికి అంతకన్న కావలసినది ఏముంటుంది?

మనిషి అన్నవాడు మూడుకాలాలలోనూ ఉండేది, ఏవిధమైన మార్పును పొందని, నశించని ఆనందాన్ని పొందాలని కోరుకుంటాడు. ఈలోకానికిచెంది, ఒక్క క్షణం మాత్రమే ఉండి మాయమయ్యే సుఖాలు దొరికినంతమాత్రంతో అతని దాహం తీరదు. పైగా ఈ సుఖాలు కలగడంవలన అతని దాహం ఇంకా ఎక్కువౌతుంది. చివరికి అతడు అశాంతినీ, దుఃఖాన్నీ అనుభవంచివలసి వస్తుంది. ఈ విధంగా నశించే, స్థిరంకాని భోగాలలో ఆనందాన్ని వెతుక్కుంటూ, వెతుక్కుంటూ ఉండగానే మనిషి ముసలివాడైపోతాడు. తరువాత చావుకు గురి అవుతాడు. ఎంతో విలువైన జీవితం ఈ విధంగా వ్యర్థమైపోతుంది. దానికి బదులు అదే సమయంలో తానుకోరుకునే ఆనందానికి నిధిరూపమైన ఆత్మను వెతుకుకొనగలిగితే అప్పుడు ముసలితనమన్న భయంకాని, చావన్న భయంగానీ ఉండనే ఉండవు. మనిషిగా బ్రతుకుతూనే శాశ్వతమైన ఆనందాన్ని పొందుతూ చివరకు పరమానంద స్వరూపంగా మారిపోతాడు.

మనమందరమూ జీవితంలో అనేకరకాల సంపదలను, పదార్థాలను, సాధనసంపత్తిని, భోగభాగ్యాలను ప్రోగు చేసుకుంటాము. ఈ ప్రోగు చేసుకోవడం, సంస్కారాన్నిబట్టి లేక అభ్యాసాన్నిబట్టి చేస్తున్నాం. దానివెనుక ఒక ఉద్దేశ్యం, ఒక ఆశయం ఉంది. ఆ ఉద్దేశ్యం ఆనందాన్ని వెతుక్కోవడము, ఏదోవిధంగా వైభవశాలులమైతే, మనదగ్గర పుష్కలంగా ధనసంపదలు ప్రోగైతే తప్పకుండా సుఖపడతామని, మనకు ఆనందంలో ఏవిధమైనలోటూ కలుగదని, మనం భ్రమపడతాము. కానీ మన యీ ఉద్దేశ్యం పూర్తిఔతుందా? పూర్తి కానేకాదు.

ధనసంపదలవలన, వైభవాలవలననే ఆనందం కలగడమన్నది నిజమే ఐతే - యీవిశాల ప్రపంచంలో ఎంతమంది కుబేరులు లేరు? అపరిమితంగా డబ్బుదస్కాలున్న వారెందరులేరు? ప్రతిరోజూ కోట్లకొద్ది ఆదాయమున్నవారెందరు లేరు? దేశవిదేశాలలో ఆర్థిక సామ్రాజ్యాన్ని విస్తరించినవారు ఎందరు లేరు? అటువంటి వాళ్లందరూ సుఖసంతృప్తులు కలిగి ఉండాలి. కానీ వాళ్లుకూడా ఇతరసాధారణ జనంలాగానే ఆనందంకోసం వెతుక్కుంటూనే ఉండడం మనం చూస్తాము. అంతటి వైభవంలో కూడా వాళ్లు దుఃఖిస్తూ, బాధపడుతూ ఉండడం మనం చూస్తాము.

ఐనా ఈ ధనసంపదల నిరర్థకతను అనుభవంలోకి తెచ్చుకుని కూడా మనిషి వాటివైపుకే పరుగులు తీస్తాడు. ఇంచుమించు తనజీవితాన్నంతటినీ వాటి సంపాదనకే వినియోగిస్తాడు. ఇందుకు రెండు కారణాలున్నాయి. వాటిలో ఒకటి - రాత్రింబగళ్లు వాటినే లక్ష్యంగా పెట్టుకుని, వాటితోనే ముడిపెట్టుకుని కూర్చోడంవలన, వాటిమధ్యలోనే ఉండడం వలన, వాటిని గురించే ఆలోచిస్తూ ఉండడంవలన మనిషికి వాటియందు కోరిక, ప్రేమలు ఏర్పడతాయి. నెమ్మది నెమ్మదిగా అవి అతని జీవితంలో విడదీయరాని అంగాలుగా మారిపోతాయి.

మనిషి ఈ సాధనసామగ్రులనే సర్వస్వంగా భావిస్తూ కూర్చుండి పోతాడు. యుగయుగాలుగాను, జన్మజన్మాంతరాల నుంచీ వచ్చిన అలవాటు పోవడమన్నది అంత తేలిక కాదు.

**అసలైన అర్హత అనుభవంతో వచ్చే జ్ఞానమే - ^Î...ÿá...ì=¶.**

అది స్వభావంగా మారిపోతుంది. అప్పుడు మనిషి వాటి నిస్సారత, వాటి వలన కలిగే హానులను తెలుసుకుని కూడా వాటికోసం వెంపర్లాడతాడు.

రెండవదేమంటే వీటన్నింటికీ అతీతమై నశించని, చిదానందమయమైన ఆత్మతత్వంతో అతనికి పరిచయమే కలుగదు. అదేమిటో తెలియనే తెలియనప్పుడు దాని చేత ఆకర్షింప బడడమన్న ప్రశ్నే పుట్టదు. తెలిసిన దానిమీద గుర్తించినదానిమీద ఆకర్షణ కలుగుతుందిగానీ తెలియనిదానిమీద కలుగదుగదా! సాంసారిక భోగాలు వైభవాలకు అతీతంగా ఒక సత్యతత్వం – ఏది ఆనందానికి నిజమైన నివాసమో దాని – యొక్క అసలు చిరునామా తెలిస్తే, మనిషి ఆనందప్రాప్తికి దానివైపుకు ఆకర్షితుడౌతాడు. మనముందు రెండు వస్తువులుంటే మనము ఏదో ఒక దానిని వదలి రెండవదానిని ఎన్నుకోవచ్చు, లేదా ఒకదానితో రెండవదానిని కూడా జోడించి రెండిటినీ తీసుకుంటే ఎక్కువ ఉపయోగముంటుందని భావిస్తే రెంటినీ తీసుకోవచ్చు. లేదా మొదటి దాని కన్న రెండవదే ప్రయోజనకారి అనుకుంటే, దానినే తీసుకోవచ్చు.

కేవలము సాంసారిక వైభవాలే ముందుండటంవలన, అదే కండ్లకు కనబడడంవలన మనిషి పరుగు పరుగున వెళ్లివాటినే పట్టుకుంటాడు, వాటిలోనే ఆనందంకోసం వెతకడం ప్రారంభిస్తాడు. ఐతే చివరకు సఫలత పొందలేకపోతాడు. ఐనావాటినే పట్టుకు వేలాడతాడు. ఆత్మకు సంబంధించిన జ్ఞానం లేకపోవడం వలన ఈ పనిలో చివరకు అలసిపోతాడు. కానీ ఈ ప్రయత్నమే ఆత్మవిషయంలో చేసియుంటే తప్పకుండా అతని స్వభావంలో మార్పువచ్చి అతని ఉద్దేశ్యం నెరవేరుతుందనడంలో సందేహంలేదు.

నాశనం చెందడమన్నది ఈ లోకం నియమం. లోకానికి చెందిన ఏ ఒక్క వస్తువూ స్థిరంగాను, నశించకుండా ఉండదు. ఈ నియమాన్ని బట్టి సంపాదించిన వైభవం కూడా సంధ్యాకాలపు నీడలో అంతరించిపోతుంది. నేడున్నది రేపుండదు. ఎవరైనా తెలివితేటలతో నిలపెట్టుకోజూచినా ఇంకాస్త ఎక్కువకాలం ముంచుకోవచ్చునేమోగాని నిరంతరమూ అదిపోతుందేమోనన్న భయంతో దుఃఖపడుతూనే ఉండడం తప్పదు. భోగవిలాసాలలో మునిగి మనిషి ఎంతో ఆనందపడతాడు కానీ అవి మనిషిని నశింపజేసి, తాముకూడా నశిస్తాయి.

యౌవ్వనము పోయి ముసలితనం రాగానే సంసారభోగాలు బలహీనపడిపోతాయి. వాటివలన కలిగే మిధ్యా ఆనందాన్ని కూడా అనుభవించలేని స్థితికి చేరతాడు మనిషి. అప్పుడతని ధ్యానము వాటిమీది నుంచి తప్పుకుంటుంది. మనిషి మొదట్లోనే వాటిని సారంలేని వాటిగా భావించి వాటిమీద వ్యసనం పెంచుకొనకుండా ఉన్నా, వాటిమీద ఆసక్తి లేకుండా ఉన్నా చాలామటుకు ఈ మానసిక దుఃఖంనుంచి తప్పించు కొనేవాడు. కానీ అజ్ఞానం వలన ఆ విధంగా చేయలేకపోతున్నాడు.

మనిషి ఆనందం కోసము ప్రాపంచిక సంపదలను ఆధారంగా తీసుకుంటాడు. కానీ ఆనందమేమి పొందుతాడు? దానికి బదులు అవిపోయినప్పుడు, స్థిరంగా ఉండకపోవడంవలన, ఎల్లప్పుడూ మార్పు చెందుతూ చివరకు నశించిపోవడం వలన ఆవేదన చెంది దుఃఖిస్తాడు. జీవితమంతా ఆ నశించే వాటిని పట్టుకుని ఆపు చేసే ప్రయత్నంలోనే గడిచిపోతుంది. చివరకు ఒకరోజున శరీరాన్నే వదిలి తెలియనిచోటకు వెళ్లిపోతాడు. పదార్థాలను సత్యమైనవని తలచి పట్టుకు కూర్చున్న అమాయకపు మనిషికి, ఏదో ఒకరోజున అవి కలలవలె అసత్యాలౌతాయి. ప్రాపంచిక భోగాలలో కనిపించే ఆనందం కృత్రిమమైన వెలుగు వంటిది. చివరకు జీవితంలో దుఃఖమనే కారుచీకటి అలుముకుంటుంది, అందులో తడుముకుంటూ, ఎదురుదెబ్బలు తింటూ గడపడం మినహా ఇంకేమీ మిగలదు.

ఇందువలననే బుద్ధిమంతులు సాంసారిక సిద్ధులకు అతీతంగా నశించని, మార్పు చెందని ఆనందానికి నిధియైన ఆత్మను వెతుక్కోవడంలో దానిని పొందడంలో ఎక్కువ ప్రయోజనముందని భావిస్తారు. ఆత్మ సత్యం, నిత్యం, జ్యోతి స్వరూపం, ఆనందమయం దానిని పొందిన తరువాత ఇంక పొందవలసినదేమీ ఉండదు. దానిని తెలుసుకున్న మీదట తెలుసుకోవలసినదంటూ ఏమీ ఉండదు. మనిషి పురుషార్థానికి

**దుఃఖానికి కారణాలు అవిద్య, రాగద్వేషాలు, భ్రాంతి, వ్యామోహం – † ³ ¶Q® ^Î~¡Å#O.**

సార్థక్యం ప్రాపంచిక సుఖోపకరణాలను ప్రోగు చేసుకోవడంలో లేదు; ఆత్మప్రాప్తికోసం చేసే ప్రయత్నంలోనే ఉన్నది.

జడ, చేతనాలతో కూడిన కండ్లకు కనబడే యీ జగత్తుకు తనదంటూ ఉనికి ఏమీలేదు. ఆత్మమీద ఆధారపడే దాని ఉనికి ఉంటుంది. ఆత్మయే మానవ జీవనానికి అంతిమ సత్యం. ఆత్మ ప్రకాశంలోనే బాహ్య జగత్తు, మానవ జీవనపు ఉనికి ప్రకాశమానమౌతుంది. ఆత్మ అన్న ఆ తెరమీదనే ఈ జగత్తు యొక్క, కండ్లకు కనబడే జీవనము యొక్క బొమ్మలాట కొనసాగుతుంది. జగత్తంటే మరేదోకాదు, కేవలం ఆత్మయొక్క స్వరూపమే, దాని విస్తరణయే! ఆత్మ ఒక నిరంతర సత్యం. దీనికి వేరుగా ఉన్నవన్నీ అసత్యాలే, భ్రమతో నిండినవే, మనకు పనికిరానివే! ఉపనిషత్తులు "అసతోమా సద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మాఽమృతంగమయ" అని ఉద్ఘోషించాయి. వాటి భావం జగత్తుకు సంబంధించిన విషయాలనుంచి పైకివెళ్లి ఆత్మవైపుకు నడవమని, కారణమేమంటే – ఆత్మయే జ్యోతిరూపం, శివరూపం, అదే అమృతరూపం. కావున మనిషి అటువంటి కళ్యాణ ప్రదమైన ఆత్మను పొందేటందుకే ప్రయత్నించాలి.

ఆత్మజిజ్ఞాసలేని జీవితం బరువుగా ఉంటుంది. ఆత్మజిజ్ఞాస లేనిమనిషిని భయం కలిగించే భావాలు, పాపపు ఆలోచనలు, ఎప్పుడూ స్థిమితంగా ఉండనియ్యవు. సుఖ శాంతులతోను, తృప్తితోను బ్రతకాలన్న కోరిక ఉంటే జీవితంలో ఆత్మజిజ్ఞాసకు తగిన స్థానం ఇవ్వవలసే ఉంటుంది. దానిని అన్వేషించవలసియే వస్తుంది. మనిషి ఎంతకాలం అహంకారాన్ని పోషించుకోవడానికి వినియోగిస్తాడో, ఎంతకాలం లౌకికమైన ప్రయోజనాలను పొందాలన్న ఆశతో వినియోగిస్తాడో దానిలో కొంతకాలాన్నయినా ఆత్మాన్వేషణకు వినియోగించగలిగితే – అతను మంగళప్రదమైన మార్గంలో చాలాముందుకు పోగలుగుతాడు.

అహంకారానికి లోబడి శరీర సుఖసంతోషాల వరకే పరిమితమై జీవించినవ్యక్తి తన తప్పును చివరిదశలో, శరీరం వాడిన ఆకులారాలిపోతున్న సమయంలో, తెలుసుకుంటాడు. తెర వాలే సమయంలో మనిషికి సంసారంలోని సారహీనత, అసత్యతలు, ఆత్మకుగల శాశ్వతత్వం, నశించని లక్షణం అర్థమౌతాయి. అప్పటికే సమయందాటిపోతుంది. ఆ చివరిక్షణంలో ఏమీ చేయలేడు. ఆ సమయంలో పశ్చాత్తాపంతో లోకాన్ని వదిలి వేయవలసి వస్తుంది. ఏ సత్యాన్ని వెతుక్కోవడం కోసం దేవతలకు కూడా దుర్లభమైన మానవజన్మ లభించిందో, దానిని పట్టించుకోకుండా – అయ్యో! మనం పనికిరానివాటిని పట్టుకు వేళ్లాడామే! – అని పశ్చాత్తాప పడవలసి వస్తుంది. అతడు చేయకూడనివన్నీ చేశాడు. కానీ తన కర్తవ్యమేదో దానిని చేయనేలేదు. ఆ క్షణంలో ఆత్మను గురించి పట్టించుకోకుండా బ్రతికినవాడి గతి ఎట్లా ఉంటుంది? అతని హృదయంలో ఎంత పశ్చాత్తాపమనే నిప్పురగులుకొని మండుతుందో చెప్పగలవాడు ఆ స్థితిని అనుభవించినవాడు మాత్రమే, లేదా అది అనుభవించబోయే వాడు చెప్పగలడు.

మనిషి అవసరానికి సరిపోయినట్లు సంసారానికి సంబంధించిన బాధ్యతలను నెరవేరుస్తూ మిగిలిన సమయాన్ని అధ్యాత్మమార్గంలో ఆత్మాన్వేషణకు వాడుతూపోతే – అతనికి లౌకిక, పారలౌకికములు రెండు లభిస్తాయి. ఇదెంత మంచి పద్ధతి! ఈ రెండు రకాలసాధనలలో కొద్దిపాటి బాధా ఉండదు. ఆత్మజిజ్ఞాసకల వ్యక్తి సాంసారిక విషయాలలో ఆనందిస్తూ కూడా చీకటిత్రోవల్లో వెంపరలాడడు. ఈ జిజ్ఞాస అతనిలో ఉండి వెలుతురులా పనిచేస్తుంది. సాంసారిక కర్తవ్యాలను నిర్వహించినమీదట అతనిని అదే వెలుతురు బాటలోనికి తిరిగితీసుకు వస్తుంది. ఆ బాటలో నడవడం క్రింది వేదవాక్యాలను సార్థకం చేస్తుంది.

**"అసతోమా సద్గమయ"**
**"తమసోమా జ్యోతిర్గమయ"**
**"మృత్యోర్మాఽమృతంగమయ"**

(బృహదారణ్యకము 1-3-28)

అప్పుడు మనిషి యొక్క ప్రస్తుత జీవనమేకాక జరిగిపోయిన, జరుగబోయే జీవనాలు కూడా ధన్యమౌతాయి. దుఃఖాలన్నీ దూరమైపోతాయి, ఏవిధమైనలోటూ లేకుండా పోతుంది.

H H H

**సదాచారాన్ని మించిన భక్తి లేదు.**

## ధారావాహిక : సమాజానికి వెన్నెముక వానప్రస్థం-7

# వానప్రస్థులకు సమగ్ర శిక్షణ

గృహస్థ ఆశ్రమంలో ప్రవేశించేముందు కౌమార దశలో విద్యాధ్యయనం, ఆరోగ్య అభివృద్ధి, సంపాదన సామర్థ్యములను వ్యక్తి వికసింప జేసుకోవలసి ఉంటుంది.

### శిక్షణ ఆవశ్యకత

వానప్రస్థంకూడ అనుభవంలేని జీవన విధానం. పుస్తకాలు చదవడం ఆయా విషయాలు మనన చింతనలు మహత్తర కార్యాల నిర్వహణకు చాలవు. వ్యావహారిక అనుభవం కోసం ఆచరణాత్మకమైన శిక్షణ తప్పనిసరి. శాంతికుంజ్‌లో అలాంటి శిక్షణ వ్యవస్థ ఉంది. అక్కడ బ్రహ్మవిద్యలో, తప సాధనలో తగు శిక్షణ ఇస్తారు. వ్యక్తి, సమాజం ఎదుర్కొంటూన్న సమస్యల గురించి, వాటి పరిష్కారాలను గురించి అవగాహన కలిగిస్తారు. ఆ అవగాహన ఆధారంగా శిక్షార్థులు సమర్థవంతంగా సమాజసేవ చేయగలుగుతారు.

మలు వ్యవస్థద్వారా జన శిక్షణ అనే లక్ష్యం కోసం పనిచేసే వ్యక్తి నిర్మాణాత్మక ప్రవృత్తుల అనుభవం, అభ్యాసం కలిగి ఉండాలి. ఆ లక్ష్య సాధనలో ఎదురయే సాధక బాధకాలు, వాటిని అధిగమించే ఉపాయాలు అతడికి బాగా తెలిసి ఉండాలి. రకరకాల వ్యక్తులు పేర్కొనే సందేహాలకు అతడు సమాధానాలు చెప్పగలిగి ఉండాలి.

### వ్యక్తృత్వంలో శిక్షణ

వానప్రస్థునికి ప్రవచనాలు ఇచ్చే కళలో ప్రావీణ్యం ఉండాలి. గోష్ఠులలో, సమ్మేళనాలలో ప్రజలకు మార్గదర్శనం చేయవలసి ఉంటుంది. పండుగలలో, సంస్కార కార్యక్రమాలలో ప్రసంగించవలసి ఉంటుంది. ఇతర సంస్థలు ఆహ్వానించినప్పుడు ఆయావేదికలపై మాట్లాడవలసి ఉంటుంది. మిషన్ సిద్ధాంతాన్నీ, ఆయా సంస్థల సిద్ధాంతాలనూ సమన్వయపరచి ఉపన్యసించవలసి ఉంటుంది. నిరక్షరాస్యులు అధికసంఖ్యలో ఉన్న మన దేశంలో వాణి ద్వారా భావవిప్లవాన్ని సాధించడం అవసరం అవుతోంది. ఉపన్యాస శైలిని, అభ్యసిస్తే చాలదు. ఆలోచనల ప్రవాహాన్ని క్రమబద్ధంగా మెదడులో ముందుగానే ఏర్పరచుకుని ఉండాలి.

బ్రహ్మవిద్య పాఠ్య ప్రణాళికలో వేదశాస్త్రాలు, ఉపనిషత్తులు, దర్శనాలు, భగవద్గీత, రామాయణ మహాభారతాలు, మహర్షుల అవతార పురుషుల ఉపదేశాలు మున్నగువాటిని బోధిస్తారు. ఆధ్యాత్మిక రంగంలో ఏర్పడ్డ భ్రమలను, వికృతులను, వాటిని తొలగించే పద్ధతులను వివరిస్తారు. శాస్త్ర విషయాలలో కూలంకుషంగా బోధించడం 45 రోజుల వ్యవధిలో సాధ్యపడదు. అయినా వాటి సారాన్ని అందిస్తారు.

### పంచ యోగాలలో శిక్షణ

అలాగే – గాయత్రీ ఉపాసనలో శిక్షణ ఇస్తారు. జప అనుష్ఠానాలు పరిజనులకు తెలిసినవే. భావ భూమిక యొక్క, శక్తి భూమిక యొక్క ఉత్తమోత్తమ సాధనావిధానాలను అభ్యసింపజేస్తారు.

గాయత్రి యొక్క పంచముఖములు, పంచచరణములు ప్రసిద్ధి పొందినవే. ఇవి అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములు. మూలాధార చక్రంలోని కుండలినీ కేంద్రాన్ని మినహాయించి, పంచకోశముల పంచ చక్రముల సాధన చేయవలసి ఉంది. ఆ పంచ యోగములు – లయ, ప్రాణ, బిందు, ఋజు, నాగ యోగములు. ఈ అయిదు యోగముల ఆధ్యాత్మిక ప్రతిక్రియలకు అయిదు దేవసత్తాల పేర్లు ఇవ్వబడ్డాయి – భవాని, గణేశుడు, బ్రహ్మ, విష్ణుమూర్తి, శివుడు. పంచకోశములు, పంచ చక్రములు, పంచ యోగముల తీక్షణతయే పంచదైవీ సత్తాలు. ఈ అభ్యాసం అంతా తపశ్చర్య.

**గురువును మించిన రక్షకుడు లేడు.**

## పుటంపెట్టిన బంగారంలా....

ఆహార విహారాల, యోగ నియమ నిబంధనలతో ముడిపడిన ఋషి జీవన ప్రక్రియ సాధకుల మల ఆవరణ విక్షేపాలను తొలగిస్తుంది. ఇందులో శారీరికంగా కొంత కష్టం ఉంటుంది. అయితే, మానసిక సంతృప్తి, ఆత్మిక ఉల్లాసం ఆ కష్టాన్ని మరపింపజేస్తాయి. తన సాధన ద్వారా నిగ్గుతేలిన వ్యక్తిత్వం దేవ భూమిక యొక్క అనుభూతిని కలిగిస్తుంది. పుటం పెట్టిన బంగారంవంటి తేజస్సు కలిగిన అలాంటి వ్యక్తి జన సంపర్కానికి ముందుకువస్తే – అతడికి తన ప్రతిభ, తన సామర్థ్యం, తన ప్రభావం అనుభవంలోకి వస్తాయి.

## సేవా సాధనయే యోగ సాధన

ప్రతి వానప్రస్థుడూ ధర్మ క్షేత్రంలోనికి, కురుక్షేత్రంలోనికి దూకవలసిందే, గాండీవాన్ని సంధించవలసిందే. నిజానికి ఈ సేవా సాధన విశుద్ధమైన యోగ సాధనయే. సదాలోచనలలో, సత్ ప్రవృత్తులలో నిమగ్నం కావడం ఉన్నత స్థాయి తపం కన్న తక్కువదేమీ కాదు. ఇతరుల ఆంతరిక స్థాయిని పెంచడం అన్నది వారి జీవనక్రమంలో సుఖ శాంతులను నింపేందుకు ఇవ్వబడిన శ్రేష్ఠమైన దానమే. ఇది అత్యుత్తమమైన పరోపకారం, పుణ్యం. దేశ, ధర్మ, సంస్కృతుల పరిపోషణకై స్వేద బిందువులు చిందించడం పరబ్రహ్మను అమృత జలంతో స్నానం చేయించడమే. భగవానుని ప్రత్యక్ష స్వరూపం వాస్తవానికి ఈ విశాల విశ్వమే కదా.

## పునరావృతం కావాలి రామ దండు

వెనుకబడినతనంతో పోరాడడం త్రేతాయుగంలో వానరసేన ప్రదర్శించిన శౌర్యాన్ని పరిచయంచేయడమే. జీవితానికీ, ఆదర్శాలకూ మధ్య ఏర్పడిన సముద్రం వంటి అంతరాన్ని పూరించడం రామదండు రాళ్లతో వారధిని నిర్మించడాన్ని పునరావృతం చేయడమే. హనుమంతుడు, అంగదుడు, జాంబవంతుడు, నలుడు, నీలుడు, అర్జునుడు, భీముడు, బుద్ధుడు, గాంధీ, రామదాసు, గోవిందసింగ్, వివేకానందుల పుణ్య ప్రక్రియను స్వీకరించి మనం యుగ సాధనలోనే నిమగ్నులం అవుతున్నాం. ఇది భజనకన్న, తపస్సుకన్న తక్కువది కాదు. కనుక – వానప్రస్థ సాధకులు సేవా సాధనలో నిమగ్నులు కావడం తప్పనిసరి. జ్ఞాన యజ్ఞాన్ని జ్యోతిర్మయం చేయడానికై, భావవిప్లవ జ్వాలలను దావానలంగా ప్రజ్వలింపజేయడానికై ఉద్యమించడం వానప్రస్థుల విద్యుక్త ధర్మం.

## యుగ నిర్మాతలుగా వానప్రస్థులు

ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని వానప్రస్థుల శిక్షణ విధానం అమలుజరుగుతోంది. వారు శాంతికుంజ్‌లో ఈ శిక్షణ పొంది, యుగ నిర్మాతలుగా లోకకళ్యాణ ఉద్యమంలో అగ్రగాములు కావాలి. యుగనిర్మాణ పరివార్‌లోని 4000 శాఖలను క్రియాశీలంగా చేయడానికై 4000 మంది వానప్రస్థులు అవసరం అవుతారు. ఇతర దేశాలు భారతీయ సంస్కృతి మిషనరీల కోసం ఆతురతతో ఆహ్వానాలు పంపుతున్నాయి. ప్రజాసేవకుల సంఖ్య పెరిగితే, శతసూత్రాల యుగనిర్మాణ యోజనను రేపే శిఖరాగ్రానికి చేర్చగలుగుతాము.

## కావాలి లక్షమంది వానప్రస్థులు

నేటి దేశ పరిస్థితిని బట్టి – కనీసం లక్షమంది ప్రజాసేవకులు అవసరం అవుతారు. ప్రపంచం మొత్తం యొక్క అవసరాలన్నిబట్టి చూస్తే – కోటిమంది కావలసివస్తారు. వానప్రస్థ స్థాయి కార్యకర్తలే ఈ అవసరాన్ని తీర్చగలుగుతారు. కుటుంబ బాధ్యతల నుండి విరమణ చేసిన వ్యక్తులు కనుక, వారు జీతాలు తీసుకోకుండా పనిచేయగలుగుతారు. ప్రజలు వారి అన్న వస్త్రాల ఖర్చును కృతజ్ఞతతో, సంతోషంగా భరిస్తారు.

పరిపక్వమైన వయస్సు ఇచ్చే శిష్టాచారం, సుదీర్ఘమైన ఆచరణాత్మక అనుభవం, వానప్రస్థ మహాపీఠంలో ఉండి జ్ఞాన

**రుద్రాక్షను మించిన భూషణం లేదు.**

సాధన, తపశ్చర్యలు ఆధారంగా, వికసించిన ప్రతిభ, నవనిర్మాణానికి ఉపకరించే సేవాసాధనలో పొందిన ఉన్నతస్థాయి శిక్షణ – ఈ మహత్తర గుణగణాలతో వెలుగొందే వానప్రస్థులు యుగనిర్మాణానికి సర్వసమర్థులు కాగలుగుతారు.

## జీవచ్ఛవాల వెల్లువ

దేశంలో – సన్యాసులమని చెప్పుకుంటూ శవాలవలె కుళ్లిపోతూన్న వ్యక్తులు మనకు చాలామంది కనబడతారు. ఇంటిలోని పోరుతో విసిగివేసారి, అడుగడుగునా అవమానాలకు గురవుతూ, బద్ధకంవల్ల పొరపాట్లవల్లా తమ అలవాట్లను పాపపంకిలం చేసుకుంటూ, విశ్రాంతికోసం శాంతి కోసం ఉచిత భోజనం కోసం ఏదో ఒక ఆశ్రమంలో బ్రతుకులు బరువుగా వెళ్లదీసే నిర్భాగ్యులు మనకు తటస్థపడతారు. అడ్డదిడ్డంగా జపమాల త్రిప్పుతూ, కనబడిన దేవతా విగ్రహాలకు మ్రొక్కుతూ, సత్సంగాలని పిలువబడే గుంపులలో చేరుతూ వ్యక్తులువేల సంఖ్యలో మనకు ఎక్కడ పడితే అక్కడ తారసపడుతూ ఉంటారు. వారిలో కొందరు కాషాయ బట్టలు కట్టుకుంటారు. భూమికి భారమైన ఇలాంటి జీవచ్ఛవాల సంఖ్య పెంచడం మన ఉద్దేశ్యం ఎంతమాత్రం కాదు.

## కర్మవీరులు కావాలి వానప్రస్థులు

తేజస్వులూ, మనస్వులూ, కర్మవీరులూ, ఆత్మకళ్యాణ విశ్వ కళ్యాణములకోసం ప్రచండమైన కార్యశూరతను ప్రదర్శించే పరమార్థ పరాయణ వ్యక్తిత్వాలు కావాలి మనకు. వానప్రస్థ ఆశ్రమంలో ప్రవేశించవలసిందిగా వారినే మనం సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

H H H

## కర్తవ్య నిర్వహణ

భక్త రవిదాస్ చెప్పులు కుట్టేవాడు. తన పనిని ఆధ్యాత్మిక దృష్టితో పూజా భావంతో చేస్తుండేవాడాయన. ఒక అమావాస్య నాడు రవిదాస్ ఒక సాధుపుంగవునితో కలిసి గంగాస్నానం చేయాలని ఏర్పాటు చేసుకున్నాడు. ఆ సాధువు సదా జపధ్యానాదులలో లీనమై ఉండేవాడు. అమావాస్యవాడు స్నానం నిమిత్తం ఆ సాధువు రవిదాస్ వద్దకు వచ్చాడు. 'మనం గంగాస్నానానికి వెడదామనుకున్నాము కదా,' అని గుర్తు చేశాడు.

రవిదాస్ చెప్పులు కుట్టే పనిలో నిమగ్నమై ఉన్నాడు. సాధువును క్షమించమని కోరుతూ, తన అసమర్థతను వెల్లడించాడు, 'నాదొక విన్నపం. దయుంచి ఈ పైసా తీసికొని వెళ్ళండి. గంగామాతకు నా పేరిట అర్పించండి' మిక్కిలి భక్తి భావంతో రవిదాస్ మరల తన పనిలో తను మునిగిపోయాడు. సాధువుకు ఆశ్చర్యం వేసింది. ఆయన ఒక్కడే ఆ పర్వదినాన స్నానానికి వెళ్ళాడు. స్నానంచేసి, మనస్సులోనే గంగాదేవికి విన్నవించాడు 'మాతా, ఈ పైసా రవిదాసు పంపాడు. దీన్ని స్వీకరించు!' ఇలా అనగానే గంగానదీ జలాలనుండి రెండు చేతులు పైకి వచ్చి ఆ పైసాను అందుకొన్నాయి. సాధువు ఈ దృశ్యాన్ని చూసి ఆశ్చర్య చకితుడై ఆలోచించసాగాడు. 'నేనింత సాధన చేశాను. జపతపాదులు కావించాను. ఈ గంగాజలాలలో మునిగి స్నానం చేశాను. గంగామాత నాపై ఇటువంటి అనుగ్రహాన్ని చూపలేదు. రవిదాసు ఇంట్లో కూర్చుని చెప్పులు కుడుతున్నాడు. అతనిపై ఇంతటి అనుగ్రహం చూపింది'

ఇలా ఆలోచనలలో మునిగిన ఆ సాధువు రవిదాస్ వద్దకు తిరిగి వచ్చాడు. జరిగిన సంగతి చెప్పాడు. రవిదాస్ అన్నాడు, 'సాధూ మహారాజ్, ఇదంతా కర్తవ్య నిర్వహణ వల్ల ఫలితం. తన అభిరుచిని బట్టి తాను తన కర్మాన్ని స్వధర్మంగా భావించి చేయటమే నిజమైన పూజ. దీనివల్లనే ఆ ఈశ్వరుడు ప్రసన్నమౌతాడు.


**సూర్యుడు పద్మాన్ని వికసింపజేస్తాడు. మహాత్ములు మనసులను వికసింపజేస్తారు.**

# ధారావాహిక : దివ్యజీవన దర్శనం-34

## స్వాతంత్ర్య యజ్ఞంలో ఆహుతి-6

పండిత మోతీలాల్ నెహ్రూ ఇచ్చిన పిలుపు ప్రజలకు అందింది. విదేశీ వస్త్రాలను కుప్పలు పోసి తగులబెట్టాలనీ, మద్యపానం చేసేవారిని నిరుత్సాహపరచాలనీ ఆయన పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ దమన విధానాన్ని వ్యతిరేకించేందుకై-ఆయా అధికారులను ఘొరావ్ చేయాలనీ, వారితో సంబంధాలు పెట్టుకోకూడదనీ కూడ ఆయన పిలుపు ఇచ్చారు. "సైనిక్" గోడ పత్రిక ఈ కార్యక్రమాలను ప్రచురించింది.

గ్రామాలలో ప్రచార కార్యం జరుగుతుంది. అక్కడ స్వరాజ్య పంచాయితీలను కూలద్రోసి, వాటి స్థానంలో ఉద్యమ కార్యకర్తలతో క్రొత్త పంచాయితీలు ఏర్పాటు చేసిన వార్తలు కూడ "సైనిక్" పత్రికలో వచ్చాయి. జిల్లా యంత్రాంగానికి సమానాంతర ప్రత్యామ్నాయాన్ని స్థాపించడానికి కూడ పత్రిక ప్రాముఖ్యం ఇచ్చింది. "సైనిక్" గోడ పత్రిక ఐదు, ఏడు రోజులకొకసారి వస్తోంది. ఈ పత్రిక ఎక్కడ తయారవుతుందో ఆరా తీయలేక పోలీసు శాఖా, గూఢచారి విభాగమూ విసుగు చెంది చతికిలబడ్డాయి. దాన్ని ఎవరు తయారు చేస్తున్నారో, దానికి వార్తలు ఎక్కడనుండి వస్తున్నాయో ఆ శాఖలు కనుగొనలేక పోయాయి. "సైనిక్" ఉద్యోగులపై వారికి అనుమానం కలిగేది. అనుమానితుల పేర్లలో శ్రీరామ్ పేరు మొదట ఉంది. కానీ, పోలీసులకు ఆయన ఆచూకీ అంతుపట్టలేదు.



### పోలీసుల కళ్లలో దుమ్ము

ఆగ్రా మండలంలో కిరావలీ అనే గ్రామం ఉంది. అది ఉద్యమకారులకు కంచుకోట అయింది. స్వరాజ్య సమర సేనానులు అక్కడికి వస్తూపోతూ ఉండేవారు. వారు సమావేశాలు నిర్వహించేవారు. పరిసర స్థలాలలో ప్రచారానికి పథకాలు వేసేవారు. పోలీసులకు ఈ సంగతి తెలిసింది. వారు వల పన్నారు. సమావేశం జరుగుతూ ఉండగా అందరినీ పట్టుకోవాలని పథకం వేశారు. శ్రీరామ్ ఈ పథకాన్ని పసికట్టారు. ఆ పథకాన్ని విఫలం చేయాలని ఆయన నిర్ణయించారు. సుమారు 60 మంది స్వరాజ్య సమరయోధుల అక్కడ సమావేశం కావలసి ఉంది. వారిని పట్టుకోవడానికై రెండు పోలీసు వాహనాలు ఆగ్రా నుండి బయలుదేరాయి.

కిరావలీ గ్రామానికి సుమారు అయిదు కిలోమీటర్ల ముందు వారికి యువకుల మాటలు వినిపించాయి. ఏదో విషయంపై చర్చ జరుగుతూన్నట్లు అనిపించింది. వాహనాల రొదలో ఆ మాటలు స్పష్టంగా వినిపించడం లేదు. పోలీసు దళం నాయకుడు జనన్ సింగ్ వాహనాలను ఆపించాడు. ఆ మాటలు వినడానికి ప్రయత్నించాడు. జిల్లా ఆఫీసు, పోలీసు స్టేషన్, న్యాయస్థానముల టెలిఫోన్ తీగలు కత్తిరించి, ఆ కార్యాలయాలపై దాడి చేయాలన్నది ఆ చర్చలోని విషయమని అతడికి అర్థమయింది.

జనన్‌సింగ్ వెంటనే ఆ స్థలాన్ని చుట్టుముట్టాడు. పోలీసు బలగం క్రమంగా దాన్ని మూసుకువస్తోంది. పోలీసులు దగ్గరకు వెళ్లి చూచారు. ఒక యువకుని చేతిలో ఏదో కాగితాలు ఉన్నాయి. అతడు ఆ కాగితాలలో వ్రాసి ఉన్న సంభాషణను చదువుతున్నాడు. మరో యువకుడు దాన్ని వల్లిస్తున్నాడు. అది ఏదో నాటకానికి రిహార్సల్‌లా కనిపించింది. మీరు వేస్తూన్న నాటకం ఏమిటి? ప్రభుత్వంపై కుట్ర పన్నుతున్నారా?- అని జనన్ సింగ్. వారిని గద్దించాడు. కాగితాలు చేతిలో పుచ్చుకున్న యువకుడు ఇలా జవాబిచ్చాడు-

**అంతఃకరణ అందంగా ఉంటే, ఆచరణ అర్థవంతం అవుతుంది.**

"అదేం కాదండి. నాటకం చివరి భాగం మీరు చూడనే లేదు. చివరలో స్వరాజ్యవాదులు నిర్దాక్షిణ్యంగా చంపబడతారు. వాళ్ల కుటుంబ సభ్యులు అడుక్కు తింటూ ఉంటారు. ప్రజలను ప్రభుత్వం వైపు త్రిప్పడానికే ఈ నాటకం వేయడానికి తయారవుతున్నాం."

## పోలీసులతో ఆడిన నాటకం

ఈ చుట్టుముట్టడం, ఈ సంభాషణ 20-25 నిమిషాల పాటు జరిగాయి. ఆ తర్వాత పోలీసులు తమ వాహనాల వద్దకు తిరిగి వచ్చారు. వాహనాల టైర్లు పంచర్ అయి ఉన్నాయి. ఎవరో టైర్లలో మేకులు గ్రుచ్చారు. జనన్ సింగ్ నుదురు పట్టుకున్నాడు ఓడిపోయి. అతడికి విషయం అర్థమయింది. నాటకం పేరుతో యువకులు మరో నాటకం ఆడారు. అతడు ఆ యువకులను పట్టుకోవడానికి పోలీసులను తరిమాడు. అయితే, యువకులు ఎప్పుడో మాయమైనారు.

ఇలా పోలీసులకు టోకరా ఇచ్చి స్వరాజ్య సమర సేనానులను రక్షించే పథకాన్ని శ్రీరామ్, రూపొందించారు. ఆయన స్వయంగా పోలీసు వాహనాల టైర్లకు పంచర్లు వేశారు. ఒక మోటార్ మెకానిక్ హెల్పర్ సహాయంతో ఆయన ఆ పని నేర్చుకున్నారు.

పోలీసులు ఆయనను వెదికి వెదికి, విసిగి వేసారిపోయారు. చివరి ప్రయత్నంగా ఆవల్‌ఖేడాలో వల పన్నాలని నిర్ణయించుకున్నారు. శ్రీరామ్ వారానికొకసారి తన తల్లిగారిని చూడడానికి ఆవల్‌ఖేడా వస్తారని ఒక గూఢచారి ద్వారా వారికి తెలిసింది. సాధారణంగా ఆదివారం నాడు వస్తారని కూడా తెలిసింది. పోలీసులు గురువారం నుండే భవంతిపై నిఘా వేశారు. పోలీసులు మామూలు దుస్తులలో వంతులవారీగా నిఘా జరుపుతున్నారు. భవంతిలో ప్రత్యేకమైన హడావుడి వారికి కనిపించలేదు. శ్రీరామ్ ఆరోజు వస్తారో, ఆదివారం వస్తారో ప్రశ్నించినా వారికి స్పష్టంగా తెలియలేదు. మరోప్రక్క ఆవల్‌ఖేడాలో పోలీసులు నిఘా వేసి ఉన్నారనీ, శ్రీరామ్ కోసం ఎదురుచూస్తున్నారనీ భవంతి నుండి సమాచారం అందింది.

## శ్రీరామ్‌కు ఆరునెలల జైలుశిక్ష

ఆ ఆదివారం ఇంటికి రావాలనే ఆలోచనను శ్రీరామ్ విరమించుకున్నారు. వచ్చే వారం బుధవారం నాడు వస్తానని ఆయన ఆ సమాచారం తెచ్చిన వ్యక్తి ద్వారా తాఊజీకి కబురు పంపారు. ఆవల్‌ఖేడాలో పోలీసులు అలా ఎదురు చూస్తూ ఉండిపోయారు.

అక్కడ ఆగ్రా కాంటోన్‌మెంట్ గోడలమీద "భారత్ మాతాకీ జయ్", మహాత్మా గాంధీ అమర్ రహే", స్వరాజ్యం మా జన్మహక్కు; దాన్ని మేము సాధించి తీరుతాం"-అనే నినాదాలు కానవచ్చాయి. వానిలో కొన్నిటి దస్తూరీ "సైనిక్" గోడ పత్రిక దస్తూరీని పోలి ఉంది.

1932 ఏప్రిల్ 5న శ్రీరామ్ అకస్మాత్తుగా పట్టుబడ్డారు. అప్పుడు ఆయన తన గదిలో ఉదయపు ఉపాసన పూర్తి చేసి లేచి నిలబడ్డారు. బయట ఎవరో తలుపు తట్టారు. తలుపు తీసి చూడగా బయట నలుగురైదుగురు పోలీసులు నిలబడి ఉన్నారు. శ్రీరామ్‌ను గుర్తుపట్టిన ఒక పాతసహచరుడు గంగాదీన్ కూడా ఉన్నాడు. అతడే శ్రీరామ్ ఆచూకీ పోలీసులకు తెలిపాడు. బహుమతి లభిస్తుందనే ప్రలోభంతో అతడు శ్రీరామ్ అప్పుడు అక్కడ ఉన్నట్లు పోలీసులకు చెప్పాడు. శ్రీరామ్‌ను అరెస్టు చేయడం పోలీసులకు మహత్తర సాఫల్యం.

గది తలుపు వద్ద నిలబడి ఉన్న పోలీసు అధికారి శ్రీరామ్‌ను ఇలా అడిగాడు-

"ఎంతో చాకచక్యం చూపావు. ఎంతో సహనం చూపావు. ఇప్పుడు ఏమంటావు?"

శ్రీరామ్ ప్రశాంతంగా ఇలా జవాబిచ్చారు-

"ఇది దైవలీల. నాకు కొద్దిరోజులు విశ్రాంతి ఇవ్వాలని ప్రభువు అనుకున్నారు."

శ్రీరామ్‌ను 1 1/2 నెలలపాటు రిమాండ్‌లో ఉంచారు. ఆ తర్వాత న్యాయస్థానం ఆయనకు ఆరునెలల ఖైదు శిక్ష, 25 రూపాయల జరిమానా విధించింది.

H H H

**అబద్ధం ఆడడంకన్న మూగతనం మిన్న.**

ఆస్తికత

# మానవ జీవనం - ఈశ్వర విశ్వాసం

మహాభారత యుద్ధానికి ఇంకా కొద్దిరోజుల సమయం ఉంది. కౌరవులు, పాండవులు ఎవరి ఏర్పాట్లలో వారున్నారు. యుద్ధంలో తమవైపు రమ్మని రాజులను ఆహ్వానిస్తున్నారు. కృష్ణభగవానుని ఆహ్వానించడానికి అర్జునుడు, దుర్యోధనుడు ఒకేసారి వచ్చారు. ఒకవైపు శస్త్రరహితుడినైన నేను, మరోవైపు అస్త్రశస్త్రాలతో కూడిన నా సమస్త సైన్యం. ఎవరు కావాలో తేల్చుకోమని వారికే వదలివేశాడు. సమస్త సైన్యం ముందు నిరాయుధుడైన శ్రీకృష్ణుని దుర్యోధనుడు స్వీకరించలేదు. కాని నిరాయుధుడైన భగవంతుడు శ్రీకృష్ణుడు తమవైపు ఉండడం చూసి అర్జునుడు లోలోపలే సంతోషించాడు. అర్జునుడు భగవంతుని తన సారథిగా ఎన్నుకున్నాడు. భీషణ సంగ్రామం జరిగింది. చివరికి పాండవులు గెలిచారు. కౌరవులు ఓడిపోయారు. యుద్ధం చేయకుండా కేవలం సారథిగా మాత్రమే ఉండి కృష్ణభగవానుడు పాండవులను గెలిపించారు. శక్తివంతమైన సైన్యాన్ని పొంది కూడా కౌరవులు ఓడిపోవలసి వచ్చిందనడానికి చరిత్రయే సాక్షి. భగవంతుని ముందు సైన్యబలమే గొప్పదిగా భావించి భగవంతుని వదిలివేయడం దుర్యోధనుడు చేసిన తప్పు.

కాని ఈనాడు మనమందరం కూడా దుర్యోధనులలాగే తయారై నిరంతరం అదే తప్పు చేస్తూ ఉన్నాం. భగవంతుడ్ని ప్రక్కన పెట్టి సాంసారిక శక్తులు, భౌతిక సంపదల బలంతోనే జీవన సంగ్రామంలో విజయం సాధించాలని అనుకుంటున్నాం. మనంకూడా భగవంతుడు మరియు ఆయన భౌతిక స్థూలశక్తుల రెండింటిలోను దుర్యోధనునిలాగే ఆయనను ఉపేక్షించి సాంసారిక శక్తులకే ప్రాధాన్యతనిస్తూ వస్తున్నాము. కాని దీనివలన కౌరవులలాగే అపజయంపాలు కాక తప్పదు.

నిజానికి భౌతిక శక్తులవరకే పరిమితం కాకుండా పరమాత్మను తమ జీవన రథసారథిగా చేసుకున్నవారినే విజయం వరిస్తుంది. ఆయననే జీవన భృతిగాచేసుకొని మనిషి జీవన ససంగ్రామంలో విజయం సాధిస్తాడు. ఈశ్వరుని మరచిపోయి సంసార పడుగు పేకలను నేస్తూ, మనసులో గాలిమేడలు కట్టుకుంటూ కాల్పనిక జగత్తులో ప్రపంచ సరిహద్దులను కొలిచే ప్రణాళికలు వేస్తూ ఉంటాము. కాని అడుగడుగునా ఎదురుదెబ్బలు తినవలసి వస్తూ ఉంటుంది. గాలిమేడలు ఒకే దెబ్బతో కూలిపోతుంటాయి. కల్పనల పరదా తొలగిపోతుంది. అంతా దిగజారిపోతుంది. చివరికి పశ్చాత్తాపపడవలసి వస్తుంది. దుర్యోధనుడు, రావణుడు, హిరణ్యకశిపుడు, సికిందర్ మొదలైన పెద్దపెద్ద వారంతా పశ్చాత్తాపపడుతూనే వెళ్లిపోయారు. భగవంతుని సంసారంలో ఉంటూ ఆయననే మరచిపోయి, శక్తులకు ప్రాధాన్యతనివ్వడం వలన ఏం లభిస్తుంది? సంసార రణరంగంలో దూకి మనం ఎంతగా అంధులుగా తయారవుతామంటే ఈ సమస్త సృష్టికి స్వామి అయిన భగవంతుని ఆశీర్వాదం తీసుకునే మాట అటుంచితే కనీసం ఆయనను స్మరించుకోనుకూడా స్మరించుకోము. భౌతిక స్థూలశక్తులకే ప్రాధాన్యత యిచ్చి పోరాడుతూ ఉంటాము. అలాంటి అహంకారులు ఎన్ని విజయాలు పొందినా వారి అంతిమ విజయం సందిగ్ధంగానే ఉంటుంది.

ఈనాడు మానవజీవన దయనీయస్థితికి, లభిస్తున్న సంతాపం, దుఃఖం, అపజయాలకు మూలకారణం ఈశ్వర విశ్వాసం లేకపోవడం, మరియు భౌతిక సంసారిక శక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం.

ఈశ్వర విశ్వాసానికి శ్రద్ధ అనివార్యం. భౌతిక జీవనం

**అశాంతికి మూలకారణం అధ్యాత్మ లోపించడమే.**

మరియు శారీరక క్షేత్రంలో ప్రేమకు పరిమితి ఉంటుంది. ఈ ప్రేమ ఆంతరిక లేదా ఆత్మిక క్షేత్రంలో పని చేయడం మొదలు పెడితే దానినే శ్రద్ధ అంటారు. ఈ శ్రద్ధే ఈశ్వర విశ్వాసానికి మూలాధారము. శ్రద్ధ ద్వారానే ఆ విరాట్ అనుభూతిని పొందగలం. శ్రద్ధ జీవననౌకను భగవంతుని చేతిలో పెడుతుంది. జీవితం భగవంతుని చేతిలో పడ్డాక వారికిక భయమెందుకు? భయం అనేది బలహీనమైన తమ కాళ్లు చేతులు మరియు సాంసారిక శక్తులను నమ్ముకున్న వారికే కలుగుతూ ఉంటుంది. భగవంతుని కొంగు పట్టుకొని నడిచేవారికి భయం ఉండదు. వాళ్ల జీవితమంతా భగవంతుని వెలుగుతో నిండిపోతుంది. జీవన వ్యాపారంలో ప్రతిమెట్టుకు ప్రభువు ప్రేరణ లభిస్తుంది. వారి చరిత్ర దివ్యగుణాలతో సంపన్నమవుతుంది. స్వయంగా పరమపితకు యువరాజుగా తయారవుతారు. వారికి సంసారం అంతా చప్పచప్పగా, నిస్తేజంగా, బలహీనంగా, క్షుద్రంగా కనిపిస్తుంది. కాని ఇదంతా శ్రద్ధతోనే సంభవం.

పరమాత్మ శక్తి, కృపల మీద అచంచలమైన విశ్వాసం ఉండటమే శ్రద్ధ. ఏ విధంగా ఈ విశ్వాసం కలుగుతుందో అదే విధంగా ప్రభువు యొక్క విరాట్ స్వరూపం సర్వత్రా ప్రకాశిస్తూ ఉంటుంది.

స్థూల జగత్తులోని సమస్త కార్యాలూ ఈశ్వరేచ్ఛ మరియు విధానానికి అనుగుణంగానే జరుగుతూ ఉంటాయి. వైజ్ఞానికులు, దార్శనికులందరూ కూడా ఈ సత్యాన్ని ముక్త కంఠంతో అంగీకరిస్తూ ఉంటారు. చెప్పే పద్ధతులు వేరువేరుగా ఉండవచ్చు. కాని ఈ సమస్త వ్యాపారమంతా ఏదో ఒక అదృశ్యశక్తి ద్వారా జరుగుతుందనేది సత్యం. మన జీవితం కూడ ఈశ్వరేచ్ఛారూపవమే. కాబట్టి జీవితంలో ఈశ్వరవిశ్వాసంతోపాటు సమస్త కార్యాలలో ఆయన ఇష్టానికే ప్రాధాన్యత నివ్వాలి.

మానవుని శక్తి అత్యల్పం. అది అహంకారశక్తి. పెద్దపెద్ద కౌరవులు, బాణాసురుడు, హిరణ్యకశిపుడు అనేకమంది అసురులు తమ సాంసారిక బలానికి, అహంకారానికి తల ఒగ్గి ఈశ్వరుని శక్తిని ఉపేక్షించారు. అందుకు చివరికి పశ్చాత్తాపపడుతూ నిష్క్రమించారు. మనం చైతన్యవంతులమై జీవనరథాన్ని భగవంతుని చేతులలో పెట్టాలి. పరమపిత సంరక్షణలో విజయయాత్రకు సిద్ధం కావాలి. ప్రతిశ్వాస, ప్రతి గుండెచప్పుడులోనూ ఈశ్వరుని అమరసంగీతం వినిపించాలి.

H H H

**అక్టోబర్, నవంబర్ నెలలలో పర్వదినాలు**

**అక్టోబరు :**

2. గాంధీ జయంతి
   విజయదశమి
   మధ్వాచార్య జయంతి
21. దీపావళి
   స్వామి రామతీర్థ జయంతి
28. సోదరి నివేదిత జయంతి

**నవంబర్ :**

1. ఆంధ్రప్రదేశ్ అవతరణ
5. గురునానక్ జయంతి
   కార్తీక పౌర్ణమి
10. ధన్వంతరీ జయంతి
16. ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి
30. జగదీశ్చంద్రబోస్ జయంతి

## అనువాదకులకు ఆహ్వానం

పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యగారు రచించిన హిందీ గ్రంథములను తెలుగు చేయడానికి అనువాదకులను ఆహ్వానిస్తున్నాం. అనువాదం సరళ వ్యావహారిక భాషలో ఉండాలి. అనువాదకులు తమ అర్హతలను, అనుభవాన్నీ తెలుపుతూ దిగువ చిరునామాకు లేఖలు వ్రాయగలరు.

**శ్రీ అశ్విని సుబ్బారావు**
గాయత్రీ చేతనా మరియు ధ్యాన కేంద్రం,
అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్డు, మూసాపేట,
హైదరాబాదు – 500018, ఫోన్ : 9848043256

**ఆధ్యాత్మిక సాధనకు తొలిమెట్టు సహనం.**

## వార్తలు

# హైదరాబాదు సంజీవనీ విద్యా సాధనా శిబిరంలో సాధకుల అనుభూతులు

గాయత్రీ చేతనా కేంద్రం, హైదరాబాద్‌లో 21.8.2006 నుండి 29.8.2006 వరకు సంజీవినీ విద్యా శిక్షణా శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కార్యక్రమం పట్ల ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ శిబిరాలలో శ్రీయుతులు అశ్వినీ సుబ్బారావు, ఉమేష శర్మ, హనుమంతరెడ్డి, విఠల్ మొదలైన వారంతా వివిధ అంశాలపై ఇచ్చిన ప్రసంగాలు అందరినీ చైతన్యవంతం చేశాయి.

ఆధ్యాత్మికత, ఆరోగ్య వృద్ధికి సూచనలు, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత, పరిసరాల శుభ్రత గురించి సాధారణ వ్యక్తి అయిన నాలాంటి వారికి కూడా అర్థమయ్యేలా తెలియజేశారు. ఇంకా ఆసనాలు–వాటి ఆవశ్యకత, ప్రాణాయామం వలన కలిగే లాభాలు వివరంగా, ప్రయోగాత్మకంగా చేయించి చూపించారు. ఆదరాభిమానాల విషయంలో సొంతకుటుంబ సభ్యులకు ఏమాత్రం తీసిపోలేదు. ఈ శిక్షణా శిబిరాలను అందరూ వినియోగించుకొని ఆధ్యాత్మిక జీవనంతో పాటు శరీర ఆరోగ్యాన్ని కూడా అభివృద్ధి పరచుకోవలసిందిగా నా మనవి.

–డి. ఈశ్వరరెడ్డి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్.

ఈ శిక్షణా కాలంలో క్రమశిక్షణ, జపం, తపం, ప్రజ్ఞాయోగ వ్యాయామం, కీర్తనలు మరియు బోధకులు ఇచ్చిన ఆధ్యాత్మిక విజ్ఞానంతో పులకించిపోయాను. కర్తవ్యదీక్షతో కార్యకర్తగా పని చేస్తానని సంకల్పిస్తున్నాను.

–తమ్మిన పరశురామయ్య, విజయవాడ

ప్రశాంత వాతావరణంలో నిత్య యజ్ఞంలో పాల్గొంటూ వివిధ బోధకుల అనేక విషయాలలో అందించిన వైజ్ఞానిక ఆధ్యాత్మిక జ్ఞానామృతాన్ని ఆస్వాదించి ఆనందడోలికలలో ఓలలాడాను. ఇలాంటి సెంటర్లు కనీసం జిల్లాకు ఒకటి ఉన్నా భారతదేశం స్వర్గధామం అవుతుంది. వసతి విషయంలో సొంత ఇంటిలో కూడా ఇలాంటి ఆదరణ, ఆప్యాయత లభించవేమో? దీనికి విస్తృత ప్రచారం కల్పించి ముఖ్యంగా యువత ఎక్కువగా పాల్గొనే విధంగా చేస్తే బాగుంటుంది.

–సి. హెచ్. ఇందుమతి, నాగార్జునసాగర్

చీరాలలో నూతన ఒరవడిలో గురుపూజా మహోత్సవం: గురుపూర్ణిమ సందర్భంగా స్థానిక యన్. వి. యస్ అండ్ యస్. జె. ఆర్ కళ్యాణ మండపం నందు వరిష్ఠ విద్యావేత్త. వి. ఆర్. ఎస్ అండ్ వై. ఆర్. ఎన్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ పి. జగదీశ్వరరావుగార్కి గురుపూజ జరిగింది. గాయత్రీ పరివార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మాజీ విద్యార్థులు, డాక్టర్లు వందల సంఖ్యలో పాల్గొన్నారు. పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆలోచనా విధానం, మిషన్ కార్యక్రమాలు, బహుదేవ వాదం గురించి సభకు అధ్యక్షత వహించిన శ్రీ డి. వి. ఆర్. మూర్తి చేసిన ప్రసంగం ఆహూతులను సరిక్రొత్త ఆధ్యాత్మిక తరంగాలలో ముంచెత్తింది. స్థానిక వాసవి విశ్వవిద్యా పీఠాధిపతులు శ్రీ కొల్లిపార పాండురంగరాయస్వామీజీ గురుపూర్ణిమ వైశిష్ట్యంపై ప్రసంగించారు. ట్రస్ట్ మెంబర్ శ్రీ పి. శ్రీమన్నారాయణగారు సన్మాన పత్రాన్ని సమర్పించారు. ఎస్. ఎస్. ప్రసాద్, వి. వి. నాగేశ్వరరావు, ఎ. చిన్నబ్బిశెట్టి, కె. జనార్ధన్‌రావు, సిహెచ్. చలపతిరావు, పి. భాస్కర్, వి. ఎస్. గుప్త ప్రభృతులు విశేష సహకారాన్ని అందించారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో సత్ప్రవృత్తులను పోషిస్తాయని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

H H H

### నవంబరు 25న భారతీయ సంస్కృతి జ్ఞాన పరీక్ష

భారతీయ సంస్కృతీ జ్ఞాన పరీక్ష, 2006 నవంబరు 25న జరుగుతుంది. కార్యకర్తలందరూ తమ కృషిని వేగవంతం చేసి వీలైనంత ఎక్కువమంది విద్యార్థులను పాల్గొనేలా చేయగలరు. కావలసిన పుస్తకములు ఆర్డరు సాధ్యమైనంత త్వరగా పంపగలరు.

–కన్వీనర్


**మోసంతో బ్రతకడంకన్నా బిచ్చమెత్తి బ్రతకడం మిన్న.**

# సద్గురు లీలామృతం

## సేవ చేయించుకోవడం నేరం

మధ్యాహ్నం మూడుగంటలయి ఉంటుంది. గురుదేవులు తమ గదిలో కూర్చుని గడ్డం గీసుకుంటున్నారు. దానితో పాటు–ఇంటినుంచి తిరిగి వచ్చిన ఒక కార్యకర్తతో మాట్లాడుతున్నారు. పని పూర్తయి వారా వస్తువులు క్రింద ఉంచగానే కార్యకర్త వాటిని కడగడానికి ముందుకు వచ్చాడు. గురుదేవులు అతడిని ఆపారు. వెంటనే ఇలా అన్నారు–"అరే! ఏం చేస్తున్నావు?" "నేను కడుగుతాను"–అన్నాడు కార్యకర్త. "అవునవును. నా బదులు నా ముఖం కూడ కడిగివేస్తావు"–అని చెపుతూ వారు స్వయంగా ఆ వస్తువులు పుచ్చుకుని, వాటిని కడగడానికి ప్రక్కనే ఉన్న బాత్‌రూమ్‌లోకి వెళ్లిపోయారు. తిరిగి వచ్చి ముఖం తుడుచుకుంటూ ఇలా అన్నారు–"జబ్బు పడినపుడూ, నిస్సహాయ స్థితిలో ఉన్నపుడూ తప్ప ఇతరులచేత సేవ చేయించుకోవడం నేరం వంటిదే."

సేవ చేయించుకోకపోవడం అనే ప్రవృత్తి యొక్క ఈ తీవ్ర స్వరూపాన్ని చూచి కార్యకర్త స్తబ్దుడు అయిపోయాడు.



## శౌర్య, పరాక్రమాల సంగమం

క్లిష్ట సమయంలో త్రాచుపాము వానపాములా ముడుచుకుని పడిఉండదు. సాహసం, శౌర్యం, పోరాటపటిమ ఏమాత్రం కలిగిన వ్యక్తి అయినా విషమ పరిస్థితులలో వాటిని ప్రకటించకుండా ఉండలేడు. ఇక–ఆ గుణగణాలతో పొంగిపొరలే వ్యక్తి గురించి వేరే చెప్పాలా?

పూజ్యగురుదేవుల విషయంలో ఇదే జరిగింది. గాంధీజీ పిలుపు మేరకు దేశమంతటిలో ఉప్పు సత్యాగ్రహం ప్రారంభమయింది. ఆగ్రా జిల్లాలోని ఒక స్థలంలో 17-18 సంవత్సరాల యువకుడు శ్రీరామ్ కూడ తమ సహచరులతో ఉప్పు తయారుచేయడంలో నిమగ్నులు అయినారు. ప్రభుత్వ బలగం వారిపై విరుచుకుపడింది. పోలీసులు లాఠీలను వర్షించారు. అంతటా గందరగోళం వ్యాపించింది. ఆ కోలాహలంలో శ్రీరామ్ ఉప్పునీళ్ల గోతిలో పడ్డారు. ఉప్పునీళ్లలో చాలాసేపు ఉండిపోతే ఆరోగ్యం పాడవుతుంది. ఆయన అలాగే గంటల తరబడి ఆ నీళ్లలో పడిఉన్నారు. తుఫాన్ శాంతించింది. ఆయన నవ్వుతూ ఆ గోతినుండి బయటికి వచ్చారు. జనం విస్తుపోయారు. ఆయనకు ఏదో రోగం వస్తుందని పలువురు వ్యాఖ్యానించారు. కానీ, ఆయన స్నానం చేసి పూర్వంవలె నవ్వుతున్నారు. శౌర్య, పరాక్రమాల యొక్క ఈ అద్భుత సంగమాన్ని చూచి, జనం ముక్కుమీద వేలు వేసుకున్నారు.

## ఖైదీలకు జ్ఞానబోధ

శ్రీరామ్ టూండలా జైలులో రాజకీయ ఖైదీగా ఉన్నారు. ఆయన వయస్సు తక్కువగా ఉండడంవల్ల జైలర్ ఆయనను ఇంచుమించి ఆయన వయస్సులో ఉన్న యువకులతోపాటు ఉంచాడు. వీరు దాదాపు అందరూ నేరస్థులు. శ్రీరామ్ వారిపట్ల ఎంతో ప్రేమాభిమానాలతో వ్యవహరించారు. వారి మనస్సులను చూరగొన్నారు. చెడుపట్ల విముఖత, మంచిపట్ల ఆకర్షణను వారిలో మేలుకొలపడానికి నిర్విరామంగా కృషి చేశారు. క్రూరత్వానికీ, గాలి తిరుగుడూ అలవాటుపడిన ఆ యువకులు శ్రీరామ్ చూపిన ఆత్మీయతకు లొంగిపోయారు. ఆయన మాట వారికి వేదవాక్యం అయింది.

ఒక రోజున శ్రీరామ్ ఆ యువకులకు ఏదో విషయం బోధిస్తున్నారు. ఈలోగా జైలర్ తన మిత్రునితోపాటు అక్కడికి వచ్చాడు. ఆ మిత్రుడు ఆశ్చర్యంతో జైలర్‌ను ఇలా అడిగాడు – "ఈయన ఎవరో సోక్రటీసులా ఉన్నాడే. జైలులో కూడ జ్ఞాన బోధ చేస్తున్నాడు." "ఆయన ఇవాళ సోక్రటీసు కాకపోయినా ముందుముందు అవుతారు" – అని జైలరు జవాబిచ్చాడు. ఆరోజున ఆయన ఎంతగా ప్రభావితుడు అయినాడంటే – ఆయన శ్రీరామ్‌ను వారికి ఉపాధ్యాయుడుగా నియమించాడు.

ఇదీ గురుదేవుల జన శిక్షణకు పునాది. ఈ పునాదిమీద ఆ తర్వాత జన శిక్షణకు ఒక విస్తృత వ్యవస్థ నిర్మాణం అయింది.

H H H

**నిత్యజీవితానికి పనికిరాని బోధ మెదడుకు బరువు.**